కల్వాసూర్యనారాయణగుప్తభాగ్యనగర్
జూనియర్ కాలేజ్ ఫర్ వుమన్
102-శాంతినగర్, పాలిటెక్నిక్ వెనుక,
మాసబ్‌ట్యాంక్ దగ్గర, హైదరాబాద్.
ఇంటర్మీడియట్ బి.ఎ.బి.ఎ.బి.ఎ.బి.ఎ & హెచ్.ఇ.సి. ఇంగ్లీషు మరియు తెలుగుమీడియంలలో సీట్లుంటాయి. ప్రభుత్వంచే గుర్తింపబడి, ప్రభుత్వ సహాయం పొందుచున్నది. ప్రభుత్వంచే అమోదించిన ఫీజులు వసూలు చేయబడును. 3 యేండ్లు నూరు శాతం ఫలితాలు సాధించింది. 1975 సం.లో స్థాపించబడింది. 12 యేండ్లు విద్యాసేవలో వుంది.
ప్రిన్సిపాల్

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ గురువారం 13-8-87 సంపుటం : 74 సంచిక : 134 పుటలు : 8 వెల : 90 పైసలు



కరువు పరిస్థితిపై 23న ఢిల్లీకి అఖిలపక్ష బృందం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

రాష్ట్రంలో నెలకొన్న తీవ్రదుర్భిక్ష పరిస్థితిని శ్రీ రాజీవ్‌గాంధీకి వివరించేందుకు, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి తగినన్ని నిధులు మంజూరుచేయవలసిందిగా కోరేందుకు అఖిలపక్ష బృందాన్ని ఈనెల 23న ఢిల్లీకితీసుకు వెళ్ళతామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు అసెంబ్లీలో ప్రకటించాడు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితినిగూర్చి బుధవారం సాయంత్రం జరుగుతున్న చర్చలో ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని కరువు పరిస్థితిపై సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనతో తాను ఏకీభవిస్తున్నానని అంటూ పైవిషయాన్ని తెలిపాడు.

రాష్ట్రంలో కరువు పరిస్థితిపై చర్చించేందుకు ఈనెల 21వ తేదీన అఖిలపక్షపార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశామని, వివిధ జిల్లాలలో నెలకొన్న అనావృష్టి పరిస్థితికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదికను ఈ సమావేశంలో పత్రులకు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి గుజరాత్‌లో కరువుకు గురైన ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఈ ప్రాంతాలలో కరువు తీవ్రంగా ఉన్నదని రేపు మంత్రివర్గ సమావేశంలో చర్చించి నూటికి నూరు పాళ్ళు నిధులు ఇస్తామని ప్రకటించారని వార్తను ఒక ఆంగ్ల దినపత్రికనుంచి ముఖ్యమంత్రి సభలో చదివి వినిపించాడు.

ప్రధాని శ్రీరాజీవ్‌గాంధిరాష్ట్రపర్యటన సందర్భంలో రాష్ట్రంలో కరవు నివారణ సహాయ నిధులుగా 50 కోట్ల రూపాయలను ఇవ్వమని కోరాను. కరవు తీవ్రంగా ఉన్నప్పటికి ప్రధాని నేను అడిగిన దానికి నోడ మెదపలేదు. గుజరాత్‌లో కరవు తీవ్రంగా ఉన్నదని అన్న ప్రధాని ఇక్కడ కూడా అమాట అంటే బాగుండేది అని ముఖ్యమంత్రి అన్నాడు.

అన్ని రాష్ట్రాలలోపాటు కరవుకు పలంబించి మన రాష్ట్రాన్ని కూడా ప్రధాని సమానంగా చూడాలని ఆయన అన్నాడు.

మనం అంతా కలసి ఢిల్లీ వెళ్ళి కరువు పరిస్థితిని ప్రధానికి చెప్పద్దాం ఇక్కడ తె.దే పార్టీ ఉన్నదనే భావన వర్ధనికి ప్రజలు దాడులు పడుతున్నారని ఒక తీర్మానం పద్ధతిలో గాని లేక మరొక పద్ధతిలో గాని ప్రధానికి వివరిద్దామని ముఖ్యమంత్రి అన్నాడు.

న్యాయపరమైన హక్కును గుర్తుకు ఇవ్వాలని అడుగుదాం. చర్చలలో కాలయాపన చేయడంమంచిదికాదు. ఇది ఒక పార్టీవిధానం కాదు. అని ముఖ్యమంత్రి అన్నాడు.

శ్రీ సి.హెచ్.నాగేశ్వరరావు (సిపిఐ) రాష్ట్రంలో కరవు సహాయ నిధులను ప్రణాళిక నుండి డుణంగా కేటాయించే పద్ధతి కాకుండా, ఉదారంగా ఇలాగున ప్రధానిని కోరాలని, అఖిలపక్ష పార్టీ ఢిల్లీ వెళ్ళి ప్రధానికి వినతి పత్రం ఇద్దామని అన్నారు.

కరవు పరిస్థితులను ఎదుర్కొనడం రాష్ట్ర ప్రభుత్వంవల్ల సాధ్యమయే పని కాదని ఆయన అన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (సిపిఎం) గత నాలుగు సంవత్సరాలలో కరవు పరిస్థితిని నష్టాన్ని అంచనామేరకు ఈ అఖిల పక్ష సమావేశములో చర్చించి ఆ తర్వాత ప్రధానికి వినతి పత్రం సమర్పిద్దాం అన్నాడు.

రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కరువు పరిస్థితిపై ఇచ్చిన సమాచారం బాలినంతగా లేదని, సమగ్రంగా సమాచారాన్ని సేకరించి ప్రతిపక్షాల సమావేశం ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చుచేస్తుంది, కేంద్ర ప్రభుత్వమును ఎంతమేరకు నిధులు అడగాలి అనే దానిపై చర్చలు జరిపితే బాగుంటుందని అన్నారు.

నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో కరువు నెలకొని ఉంది. పూర్తిగా కరువుసహాయక నిధులు మీరే ఇవ్వాలని అడుగుదాం. చర్చలలో కాలయాపన చేయడంమంచిదికాదు. ఇది ఒక పార్టీవిధానం కాదు. అని ముఖ్యమంత్రి అన్నాడు.

శ్రీ సి.హెచ్.నాగేశ్వరరావు (సిపిఐ) రాష్ట్రంలో కరవు సహాయ నిధులను ప్రణాళిక నుండి డుణంగా కేటాయించే పద్ధతి కాకుండా, ఉదారంగా ఇలాగున ప్రధానిని కోరాలని, అఖిలపక్ష పార్టీ ఢిల్లీ వెళ్ళి ప్రధానికి వినతి పత్రం ఇద్దామని అన్నారు.

కరవు పరిస్థితులను ఎదుర్కొనడం రాష్ట్ర ప్రభుత్వంవల్ల సాధ్యమయే పని కాదని ఆయన అన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (సిపిఎం) గత నాలుగు సంవత్సరాలలో కరవు పరిస్థితిని నష్టాన్ని అంచనామేరకు ఈ అఖిల పక్ష సమావేశములో చర్చించి ఆ తర్వాత ప్రధానికి వినతి పత్రం సమర్పిద్దాం అన్నాడు.

జలగం పై సభాసంఘం
దర్యాప్తుపై హైకోర్టు 'స్టే'

(సొంత కరస్పాండెంట్)
హైదరాబాద్, ఆగస్టు 12:

కేంద్రమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాగస్వామ్య యజమానిగా ఎర్పడిన ఒక సంస్థ 1979లో పట్టణ మాపరిమితి మినహాయింపు పొందినట్టు వచ్చిన ఆరోపణలపై శాసనసభ్యులలో నిర్వహించిన సభాసంఘం దర్యాప్తు తరువాత రాష్ట్ర హైకోర్టు 'స్టే' ఇచ్చింది.

శ్రీ వెంకటేశ్వర కమర్షియల్ కార్పొరేషన్ దాఖలు చేసిఉన్న ఒక రిట్ దరఖాస్తును విచారణకు స్వీకరిస్తూ, తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకూ దర్యాప్తు జరపరాదని కోర్టు ఆదేశించింది.

హైకోర్టు దర్శనం ఈ రిట్‌పై పిటిషనందు 9వ తేదీన తుది విచారణ జరుపుతుందని న్యాయమూర్తి శ్రీ టి. రామచంద్రరావు తెలిపాడు.

శ్రీ వెంకటేశ్వర కమర్షియల్‌కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, శ్రీ వి.ఎన్. గోపాలరావు యీ రిట్టును దాఖలు చేశారు.

రాష్ట్రముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి యీ వ్యవహారంలో దురుద్దేశంతో వ్యవహరించారని, శాసనసభ్యులకు నిజమైన స్థితిని తెలుపకుండా దాచారని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. నిజమైన వివరాలు సభలో తెలిపి వుంటే సభ్యులు సభాసంఘ నియామక తీర్మానాన్ని ఆమోదించి వుండేవారు కారని దరఖాస్తుదారులు అన్నారు.

అంతేకాక శ్రీ ఎం. బాగారెడ్డిక మంజూరుచేసిన మినహాయింపు పట్టాదారుపై దాఖలైన అప్పీలు హైకోర్టులో వుందని, క్రింది కోర్టు ఆ మినహాయింపు పట్టాదారుపైన దేవని తీర్పు యిచ్చిందని దరఖాస్తుదారులు తెలిపారు.

ఈ వ్యవహారానికి అంతటికీ కారణం యీనెల 8వతేదీన నిర్వహించిన ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన సంఘటనేనని పిటిషనర్లు పేర్కొన్నారు. బహిరంగ ప్రధానికి తమ గోడుమనవంపుటన నివారణను సవివరంగా తెలియచేయడం ముఖ్యమంత్రికి కోపకారణమైందని దరఖాస్తుదారులు అన్నారు.

దీనికితోడు ప్రధాని పర్యటన వివరాలు అన్ని పత్రికలలో ప్రచురితమైనాయని, దాంతో తనకు తనప్రభుత్వానికి ప్రతిష్ఠ దెబ్బతినదని ముఖ్యమంత్రి దానిని, సభా సంఘ నియామక తీర్మాన రూపంలో కక్ష సాధింపుచర్యకు పాల్పడ్డారని దరఖాస్తుదారులు ఆరోపించారు.

అంతేకాక యీ మినహాయింపుల వ్యవహారం హైకోర్టు విచారణలో పెండింగ్‌లో వుండగా సభాసంఘ నియామకం హైకోర్టు అధికారులను దెబ్బతీయటమే కాగలదని, యీచర్య దురుద్దేశ్యంతో కూడినదని దరఖాస్తుదారులు ఆరోపించారు.

శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి, రెవెన్యూమంత్రులను కూడా రెస్పాండెంట్లుగా చేర్చారు.

నీటిపారుదల దీర్ఘకాల నిర్మాణానికి విరాళాలు : మంత్రి వర్గ ఉప సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

సుదీర్ఘ తరహా-చిన్న తరహా నీటి పారుదల పథకాల నిర్మాణంలో విరాళాలు సేకరించటం ద్వారా ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పించే విషయాన్ని పరిశీలించేందుకు రాష్ట్రమంత్రి మండలి బుధవారం నాడు సమావేశమై అయిదుగురు మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటిని నియమించింది.

జిల్లాలను ప్రాతిపదికగా తీసుకొని విరాళాలు సేకరించాలా లేక మండలాలను ప్రాతిపదికగా తీసుకొని విరాళాలు సేకరించాలా అనే విషయాలను, ఒక్కో ప్రాంతం నుంచి ఎంత శాతం విరాళాన్ని సేకరించాలి అనే విషయాలను కేబినెట్ సబ్ కమిటి పరిశీలిస్తుంది. ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెలాఖరులోగా నివేదికనుసమర్పించవలసిందని మంత్రి మండలి సమావేశం కేబినెట్ సబ్ కమిటిని ఆదేశించింది.

రెవెన్యూ మంత్రి శ్రీనల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, భారీనీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. యి. కృష్ణమూర్తి, సహకార శాఖమంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు, చిన్న తరహా నీటిపారుదల శాఖమంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావులను కేబినెట్ సబ్ కమిటిలో సభ్యులుగా నియమించారు.

వెనుకబడిన ప్రాంతాల్లో చిన్న తరహా నీటి వనరుల పథకాలను రాష్ట్రవ్యాప్తంగా గాంధీ జయంతి నాటినుండి జారీ ఎత్తివ చేపట్టాలని మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం గరిష్ఠ వయోపరిమితిని 34 సంవత్సరాలనే కొనసాగించాలని కూడ మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది.

పంచాయితీ సమితుల్లో ఇదివరకు మేనేజర్లుగా వున్న వారిని మండల అభివృద్ధి అధికార్లుగా కొనసాగించే యటానికి, వారి సమస్యలను పరిష్కరించటానికి మంత్రి మండలి సమావేశం నిర్ణయించినట్లు తెలిసింది.

ఇదిలావుండగా వయోజన్ యూనిట్లు ఏర్పాటుకై గ్రామపంచాయితీల చట్టములో సవరణలు తెస్తూ శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టాలనీ, ఒక పేజీ ఆ అవకాశంలుగకపోతే అర్జినెన్సును జారీ చేయాలని మంత్రిమండలి సమావేశం నిర్ణయించుకొంది.

గంగాధరరావు కమీషన్ నివేదిక - 'ఓ.కే'

గత ఏడాది సచివాలయంలో జరిగిన భౌర్జన్యకర సంఘటనలపై జస్టిస్‌గంగాధరరావు కమీషన్ సమర్పించిన నివేదికను మంత్రి మండలి ఆమోదించింది.

కొందరు వ్యక్తులపై సి.బి.సి.ఐ.డి చేత దర్యాప్తు జరిపించాలనీ, కొందరిపై శాఖా పరమైన చర్యలు తీసికోవాలనీ, మరి కొందరిని సస్పెండ్ చేయాలనీ కమీషన్ ప్రభుత్వానికి చేసిన సిఫారసులను మంత్రి మండలి ఆమోదించింది.

నీటివనరులకు రు 500 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12 :

రాష్ట్రంలో నీటి వనరులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 500 కోట్ల రూపాయలు సమకూర్చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రెవెన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి బుధవారం రాత్రి అసెంబ్లీలో తెలిపాడు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితిపై దాదాపు నాలుగున్నర గంటలపాటు జరిగిన చర్చకు మంత్రి సమాధానం చెపుతూ శాశ్వతప్రాతిపదికగా ప్రాజెక్టులు నిర్మాణం తాత్కాలిక కరువు నివారణ క్రింద చేపట్టే కార్యక్రమాలకు ఈ నిధులను అర్పు చేస్తామని మంత్రి తెలిపాడు.

వెనుకబడిన ప్రాంతాలలో చిన్న నీటివనరుల పథకాలను గ్రామస్థుల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా జారీ ఎత్తున చేపట్టాలని ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని ఇందుకోసమై మంత్రి మండలి ఉప సంఘాన్ని నియమించినట్లు ఆయన తెలిపాడు.

అక్టోబర్ 2వతేదీనుంచి ఈ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పాడు.

రాష్ట్రప్రభుత్వం కరువు నివారణకు చేయగలిగింది చేస్తూనేఉన్నదని ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో మంచినీటి పథకాలకు 30కోట్ల రూపాయలు కేటాయించామని దీనితో మూడుకోట్ల ఒకలక్షరూపాయలు గొట్టపుబావుల త్రవ్వకానికి 8 కోట్ల 50లక్షల రూపాయలు రక్షితనీటి పథకాలకు నిధులను విడుదలచేయడం జరిగిందని ఆయన తెలిపాడు.

గత మూడు సంవత్సరాలలో 31 వేల గొట్టపు బావులు త్రవ్వడం జరిగిందని, వీటికి 28 కోట్ల రూపాయలు కేటాయించామని ఆయన తెలిపాడు.

రక్షిత మంచినీటి పథకాలకు 90 కోట్ల 60 లక్షల రూపాయలు విడుదల చేయాలని ఇటీవల జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుల సమావేశం ప్రభుత్వాన్ని కోరిందని తాత్కాలికంగా ఐదుకోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపాడు.

కరువు ప్రాంతాలలో సహకార సంఘాలు ఇచ్చిన రుణాలపై 70 కోట్ల వడ్డీని మాఫీ చేయడం జరిగిందని భవిష్యత్‌లో మరో 20 కోట్లు మాఫీ చేయడం జరిగిందనిజూన్30వతేదీ అమలుకిఅసలు చెల్లించిన వారికి వడ్డీని మాఫీ చేసినట్లు మంత్రి తెలిపాడు.

రాష్ట్రంలో కరవు పరిస్థితి నివేదికను ముఖ్యమంత్రి ప్రధానికి ఇచ్చి, 50 కోట్లు సహాయం అభ్యర్థించారని మంత్రి తెలిపాడు.

కరవు ప్రాంతాలలో రుణాలను, భూమిశిస్తు వసూలు చేయవద్దని ఎవ్వరైనా స్వచ్ఛందంగా చెల్లిస్తూంటేనుకోమని ప్రభుత్వం అధికారులకులోబడి ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపాడు.

శాశ్వత ప్రాతిపదికపై ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాలనేది రాష్ట్ర ప్రభుత్వం విధానమని, 17 ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రజల కమీషన్ గురించి ఇంకా క్లియరెన్సు రాలేదని, క్లియరెన్సు అడిగితే ఎదో సమాధానం అనే పేజీలో శాస్యం చేస్తున్నారని మంత్రి అన్నాడు.

తెలుగుగంగ విషయంలో అంత రాష్ట్రవివాదం అంటూ ఏదీలేదని శ్రీపి. రామచంద్రారెడ్డి (కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెప్పాడు.

బచావత్ అవార్డు ప్రకారం మిగులు నీటిని 2000వరకు మనం వినియోగించే హక్కు ఉన్నదని నీటిని మనం దొంగతనం చేయటం లేదని మంత్రి తెలుపుతూ ఈ విషయం కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డేతో చర్చిస్తే మానీళ్ళు తీసుకోకుండా తెలుగుగంగను చేపడితే మాకు అభ్యంతరం లేదని చెప్పారని ఆయన అన్నాడు.

సముద్రానికి వృధాగా పోయే నీళ్ళు వాడుకుంటున్నాం దీనికి కేంద్ర జల కమీషన్ క్లియరెన్సు ఇవ్వమని అడిగాం అని ఆయన అన్నాడు.

తెలుగుగంగ ప్రాజెక్టుకు తమిళనాడు ప్రభుత్వం ఇవ్వవలసిన వాటా ధనం చెల్లింపులో ప్రతిబంధకాలు ఏర్పడ్డాయని ఆయన అన్నాడు.

శ్రీశైలం ఎడమ కాలువ పని అగే ప్రసక్తిలేదని పెరెక్యూలేషన్ చెరువులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నదని మంత్రి తెలిపాడు.

శ్రీయుతులు పి. రామచంద్రారెడ్డి (కాం) శ్రీరాములు (బిజెపి) ఎర్రం నాయుడు, ఎన్. జనార్దనరెడ్డి (తెదే) శ్రీమతి ఈలి వరలక్ష్మి (కాం), కె. ఆదెన్న (తె.దే) ఎం. ఉంకా. (ఎం. సి. పి. ఐ) ప్రభృతులతో సహా మొత్తం 23 సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు.

కమీషన్ విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 :

ఫెయిర్‌పాక్స్‌పై దర్యాప్తుకు నియమించిన జస్టిస్ ఠక్కర్ నటరాజన్ కమిషన్ యీ నెల 14 నుండి సుప్రీంకోర్టులో బహిరంగ విచారణ ప్రారంభిస్తుంది.

బోఫోర్స్ కమిటీ ఏర్పాటుకు పార్లమెంటు ఆమోదం: వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 12

బోఫోర్స్ వ్యవహారంలో లంచాలు పుచ్చుకున్నట్లు వచ్చిన ఆరోపణల గురించి దర్యాప్తు జరపేందుకు కమిటీ పార్లమెంటరీ సంఘాన్ని నిరుమించేందుకు పుర్దేశించిన అధికార తీర్మానమును బుధవారం రాజ్యసభ ఆమోదించింది. అఖిల భారత అన్నా డి.ఎం.కె. నేషనల్ కాన్ఫరెన్స సభ్యులు మినహా ప్రతిపక్షం వారంతా సభనుండి వాకౌట్ జరిపారు.

ఈ తీర్మానమును రాజ్యసభ ఆమోదించటంతో పార్లమెంటు ఆమోదించినట్లయింది.

లోక్‌సభ గత వారమే తీర్మానమును ఆమోదించింది.

కమిటి నియామకం విషయమై ప్రతిపక్షం తెచ్చిన 15 సవరణలను నోటి మాట వోటులో సభ తిరస్కరించింది.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్‌కు నాయకత్వం వహిస్తూ, కమిటీ ఎలా వుండాలి, దాని పరిశీలనాంశాలు నిర్ణయించే విషయమై ప్రతిపక్షం డిమాండ్లను చేసిన ప్రభుత్వం అంగీకరించలేదని, అందుచేత వాకౌట్‌చేయక తప్పలేదని శ్రీ టి.నాగిరెడ్డి అన్నారు.

లంచాలు ఇవ్వలేదని, కంట్రాక్టును దక్కించుకునేందుకు మధ్య దళారీలను ఎవ్వరినీ నియోగించుకోలేదని పునరుద్ఘాటిస్తూ బోఫోర్స్‌కంపెనీ తాజాగా లేఖపంపిన సమాచారాన్ని రక్షణమంత్రి శ్రీ కె. సి. పంత్ సభకు తెలిపారు. పార్లమెంటరీ కమిటీలో సహకరిస్తామని కూడ బోఫోర్స్ కంపెనీ తెలిపిందన్నారు. గనుక కమిటీలో చేరవలసిందిగా శ్రీపంత్ చివరి క్షణంలో కూడ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు పార్లమెంటరీ కమిటీని బహిష్కరించేందుకే నిర్ణయించుకున్నాయి.

155 ఎం.ఎం, ఫీల్డ్ గన్స్‌ను రు 1700 కోట్లకు బోఫోర్స్ కంపెనీ భారత్‌కు విక్రయించింది.

ఈ వ్యవహారంలో లంచాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి.

ఈ సమస్యపై 3 రోజులుజరిగిన చర్చకు సమాధానమిస్తూ శత్రుఘ్నులను అంతర్జాతీయ మార్కెట్ పోటీ రేట్లకు విక్రయించినట్లు బోఫోర్స్ కంపెనీ తెలిపిందన్నారు.

అంతకుముందు రక్షణ ఉత్పత్తుల శాఖ సహాయ మంత్రి శ్రీశివరాజ్ పాటిల్ దేశభద్రతకు ప్రమాదనివారణకు బోఫోర్స్ కంపెనీతో చేసుకొన కాంట్రాక్టును రద్దుచేయాలన్న ప్రతిపక్షం డిమాండ్‌ను తిరస్కరించాడు.

పార్లమెంటరీ సమితి సంఘంలో 30 మంది సభ్యులు వుంటారు. వీరిలో 20 మంది లోక్‌సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు.

పంజాబ్‌లో 5 గురి హతం

చండీఘర్, ఆగస్టు 12 :

పంజాబ్‌లో ముగ్గురు తీవ్రవాదులతో సహా అయిదుగురు వ్యక్తులు హతులు కాగా అరుగురు తీవ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ చొరబాట్లను అరికట్టటానికి భారత-పాకిస్తాన్ సరిహద్దుల వెంబడి గస్తీని తీవ్రతరం చేశారు.

రనియా గ్రామంలో చిన్న ఆయుధాల కర్మాగారాన్ని కనుగొని, రుపా అరెస్టుచేశారు.

అసెంబ్లీ ఎదుట రివర్లిక్ పోర్ట్ కార్మికులు.. పోలీసు లాఠీ వార్త

ఈరోజు 'దేశం' వంతు ఎం. పి. భూమిపై సభా సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి మధ్య బుధవారం ఉదయం శాసనసభలో దూషణలు, ప్రతిదూషణంతో ప్రశ్నోత్తరాల సమయంలో సభలో కొంతసేపు దుమారం చెలరేగింది.

మంత్రి, సభ్యుడుచేసుకున్న దూషణలను, అధ్యక్షస్థానంలో వున్న ఉపసభాపతి శ్రీఎ.వి. సూర్యనారాయణరాజు రికార్డులనుండి తొలగిస్తూ, ఆదేశించారు. అయితే తిరిగి రెవిన్యూ మంత్రి తమ వాదాన్ని సమర్థించుకుంటూ సభ్యునిపై వ్యాఖ్యచేయగా, శ్రీ సమరసింహారెడ్డి కూడా అదే రీతిలో రెవిన్యూమంత్రిని దూషించాడు.

మంత్రులు, సభ్యులు కూడా ఉద్రేకాల్లో పడుపడైన భాష ఉపయోగించడం వల్ల, సభా గౌరవ ప్రమాణాలు దెబ్బ తింటున్నాయని, పలువురు సభ్యులు ఆందోళన వ్యక్త పరిచారు.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు (కమ) మరో ఏడుగురు సి. పి. ఐ. సభ్యులు గోవెళ్ళ తాలూకా జాగీరీ భూములు అన్యాక్రాంతం జరిగిన సంఘటన గురించి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు రెవిన్యూ మంత్రి సమాధానం ముగించిన వెంటనే సభలో గందర గోళానికి అంతరాయం జరిగింది. ఈ వ్యవహారం గురించి ఏటువంటి విచారణకైనా నిర్ద్వంద్వేనని శ్రీ శ్రీనివాసులు రెడ్డి చెప్పగా, పలువురు సభ్యులు సభా సంఘాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.

సి.పి.ఎం. నాయకుడు శ్రీ సర్రా రాఘవరెడ్డి ఈ వ్యవహారం గురించి సభాసంఘంచే దర్యాప్తు చేయించాలని తొలుత సూచించాడు.

ఈవ్యవహారం గురించి ప్రయివేట్ వ్యక్తుల మధ్యకోర్టులో దావానడుస్తున్నదని, కావున న్యాయపరమైన యిబ్బంది వుంటుందని రెవిన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

ఈ సందర్భంలో ప్రస్తావనకు వచ్చిన శ్రీ తులసీరామ్, తె.దే. పార్టి ఎం.పి తులసీరామ్ ఒకతేనా అని శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (బి.జె.పి.) అడిగాడు.

శ్రీ తులసీరాం కాంగ్రెస్ ఎం.పిగా ఉన్నప్పుడే ఈ భూమి కబ్జాచేశారని, దానిపై సభాసంఘంచే దర్యాప్తు చేయించాలని శ్రీ రాఘవరెడ్డి (సి.పి.ఎం.) అన్నాడు.

ఆ భూమిపై హక్కు గురించి ఇప్పుడు ప్రయివేటు వ్యక్తులు కోర్టులో దావా వేసినందున, సభా సంఘాన్ని నియమించడం తప్పవుతుందని రెవిన్యూ మంత్రి అన్నాడు. ప్రతి విషయానికి సభా సంఘాన్ని నియమిస్తే అది పరస్పర నలుపోరుదేమోనని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నాడు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి ప్రతి విషయానికి సభా సంఘాలను నియమిస్తూనే వున్నారనీ, నిన్న శ్రీ వెంగళరావు విషయం వచ్చేసరికి సభా సంఘాన్ని నియమించిన ప్రభుత్వం రుంబోజు ఎందుకు వెనుకంజ వేస్తున్నదని అడిగాడు.

నిన్న భూమికి సంబంధించిన హక్కు వ్యవహారం కాదనీ మినహాయింపుకోసం శ్రీ వెంగళరావు దొంగ సర్టిఫికెట్లు దానాలు చేశారని, శ్రీ శ్రీనివాసులురెడ్డి అంటూ, ఇటువంటివి అడగడానికి అంటూ సభ్యునిపై వ్యాఖ్య చేయడంతో గందరగోళం ప్రారంభమయింది.

సభ్యునిపై మంత్రి చేసిన వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్-ఐ సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. రెవిన్యూ మంత్రి అందరు క్షమాపణ చెప్పాలని శ్రీ రామచంద్రారెడ్డి కోరాడు. ఆ వ్యాఖ్యను రికార్డు నుండి తొలగించినట్లు ఉప సభాపతి శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు ప్రకటించారు.

మంత్రి సభా సంప్రదాయాలను తెల్సుకొని మాట్లాడాలని, శ్రీ సమరసింహా రెడ్డి అంటూ, మంత్రిపై పదప్రయోగం వాడాడు. ఆ పదాన్ని కూడా రికార్డు నుండి తొలగించినట్లు ఉప సభాపతి శ్రీ రాజు ప్రకటించారు.

బి.జె.పి. సభ్యుడు శ్రీ ఎ. నరేంద్ర మాట్లాడుతూ నిన్న ప్రశ్నను కాంగ్రెస్

(మిగతా 8 వ పేజీలో)

టీచర్ల వేతనాల సవరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 :

ఉపాధ్యాయుల వేతనాలను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి శ్రీఎ.వి. నరసింహారావు లోక్‌సభలో సమర్పించాడు.

అయితే యీ వేతనాలు చండీఘర్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్, కేంద్ర టిబెటన్ పాఠశాలల ఎడ్మిస్ట్రేషన్‌లో సహా కేంద్రప్రభుత్వ విద్యా సంస్థలు మినహా మిగిలిన అన్ని కేంద్ర పాలితప్రాంతాలలో అమలు అవుతాయి.

ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.పి. చట్టోపాధ్యాయ అధ్యక్షతన ఉపాధ్యాయ సమస్యల పరిశీలనకు నెలకొల్పిన జాతీయ కమీషన్ సిఫార్సుల మేరకు యీ వేతనాలను నిర్ధారించాడు.

ఈ కొత్త వేతన ప్రణాళికను అనుసరించి సెంట్రల్ స్కేల్‌లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రు 1640-2900 శ్రేణిలోనికి వస్తారు. 12 ఏళ్ల సర్వీసు వున్న వారికి సెలక్షన్ స్కేలు వర్తిస్తుంది. అంతేకాక వారు టి. డి. టి.ం సమానఅర్హతనుపొందారు. ప్రాథమిక పాఠశాలలోని శిక్షితులైన పట్టభద్ర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రు 1400-2600 సీనియర్ స్కేలులో రు 1640-2900, సెలక్షన్ స్కేలులో రు 2000-3500 శ్రేణులు వర్తిస్తాయి.

పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు, మిడిల్‌స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులకు రు.1600-2400, సీనియర్‌స్కేలులో రు. 2000-3500,సెలక్షన్‌స్కేలులో రు. 2200-4000 వర్తిస్తాయి.

సీనియర్‌స్కేలులోని ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపాల్స్ ప్రధానోపాధ్యాయులకు రు. 1400-2600, 2200-4000 వర్తిస్తాయి,

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, శిక్షితులైన పట్టభద్ర ఉపాధ్యాయులు, మిడిల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు నెలకు రు.100 టీచింగ్‌అలవెన్స్ లభిస్తుంది.

ప్రజా సమస్యలు తీర్చటానికి పోరాట సదస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

రాష్ట్రవ్యాప్తంగ

నగర ధ్వని

హెడ్మాస్టర్ల అకౌంటు టెస్టు

హైదరాబాద్, ఆగస్టు 12: మునిసిపాలిటీ, ప్రభుత్వ ఎయిడెడ్ ప్రయివేటు సెకండరీ, ట్రైయినింగ్ స్కూళ్ళ హెడ్‌మాస్టర్లు, హెడ్‌మిస్ట్రెస్ అకౌంట్ టెస్టు వచ్చే అక్టోబర్ 10, 11 తేదీలలో జరుగుతుంది. ఈ నెల 21నాటికి పరీక్షఫీజు కట్టవచ్చు. 31 దాకా గడువు ఉంది. దాని ఒక రూపాయి అదనంగా కట్టాలి. దరఖాస్తులు డి.ఇ.ఓ. నుంచి ప్రభుత్వ పరీక్షల కమిషనర్‌కు అందవలసిన చివరి తేదీ సెప్టెంబరు 3. దరఖాస్తుపారాలు అడిషనల్ డాయింటు సెక్రటరీ పేరు రాస్తూ స్వంత చిరునామాతో, తగినన్ని తపాలా బిళ్ళలు అతికించి పంపాలి.

గ్రామోదయ ఇంటర్వ్యూలు

ధర్మవరం, ఆగస్టు 12: ఈనెల 13 నుంచి ధర్మవరం డివిజన్‌లో గ్రామోదయ పథకం ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారులు తెలిపారు. 13వ తారీఖు ఉదయం 10.30 గంటలకు ధర్మవరం పట్టణానికి చెందిన అభ్యర్థులకు స్థానిక ఆర్.డి.ఓ కార్యాలయం చాంబర్స్‌లో ఇంటర్వ్యూలు జరుగుతాయి. మధ్యాహ్నం మండలంలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయి. 14వ తారీఖున బత్తలపల్లి, తాడిపత్రి అభ్యర్థులకు అదేరోజు మధ్యాహ్నం చెన్నేకొత్తపల్లి యం.డి.వో. కార్యాలయంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.

18వ తేదీన కళ్యాణదుర్గం, బెళుగుప్ప, బ్రహ్మసముద్రం అభ్యర్థులకు కళ్యాణదుర్గం యం.డి.వో. కార్యాలయంలో జరుగుతాయి. అదేరోజు మధ్యాహ్నం కంబదూరు, కుందుర్పి, సెట్టూరులకు చెందిన అభ్యర్థులకు కళ్యాణదుర్గం యం.ఆర్.వో కార్యాలయంలోను, 19వ తేదీన రాయదుర్గం, చుట్టు ప్రక్కల గ్రామాల అభ్యర్థులకు రాయదుర్గం యం.డి.వో కార్యాలయంలోను, అదేరోజు మధ్యాహ్నంకణేకల్, బొమ్మనహాళ్ బ్రహ్మసముద్రం అభ్యర్థులకు కణేకల్ యం.డి.వో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. రు 35 వేల వరకు ఋణాల మంజూరు చేస్తారని, దానితో 25 శాతం సబ్సిడీ యిస్తారని, వాయిదా పద్ధతులలో తీర్చాల్సి వుంటుందని అధికారులు తెలిపారు.

ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 12: సైదాబాద్ పాఠశాల విద్యా డైరెక్టరు అవరణలో పని చేస్తున్న ఉన్నత విద్యా డైరెక్టరు కార్యాలయం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజి అవరణలో కట్టిన నూతన భవనాలకు తరలింది.

లేబర్ కమీషనరుగా బి.వి. రామారావు

హైదరాబాద్, ఆగస్టు 12: విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ బి.వి. రామారావును ప్రభుత్వం బదిలీ చేసి లేబర్ కమీషనర్‌గా నియమించింది.

ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ శంకరన్ విద్యా శాఖ కార్యదర్శిగా నియమింపబడ్డారు.

యువతి ఆత్మహత్య

ధర్మవరం, ఆగస్టు 12: ధర్మవరానికి సమీపంలోగల కుంటిమద్ది గ్రామంలో పద్మావతి అనే 22 సంవత్సరముల యువతి ఇటీవల కడుపు నొప్పి బాధ భరించలేక ఆత్మహత్య చేసుకొన్నదని, శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపి కేసును చెన్నేకొత్తపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారని చెన్నేకొత్తపల్లి పోలీసులు తెలిపారు.

కొత్తడిజైన్లపై ఆప్కో శిక్షణ

అనంతపురం, ఆగస్టు 12: రాష్ట్రంలోని 800చేనేత సొసైటీలలో కొత్త డిజైన్లలో వస్త్రాల నేతకై ఈ ఏడాది శిక్షణ ఇవ్వడానికి ఆప్కో సంస్థ ఏర్పాటు చేసింది. దక్షిణఆంధ్ర జిల్లాలోని 70మంది నేతపని వారు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

గత సంవత్సరం ఆప్కో సంస్థ రు.67కోట్ల విలువైన వస్త్రాలను విక్రయించిందని, ఈ సంవత్సరం అమ్మకాల లక్ష్యాన్ని రు80కోట్లుగా నిర్ణయించామని చీఫ్ రీసేల్స్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతపురంలోని ఆప్కో స్కేల్స్‌మెన్ల శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

సైకిల్ ఢీ: మహిళ మృతి

శింగనమల, ఆగస్టు 12: శింగనమల పోలీసు స్టేషను పరిధిలోని మాయినపల్లి గ్రామంలో రోడ్డుపై వెళుతున్న హరిజన మహిళ, 65 సంవత్సరాల వృద్ధురాలు నాగమ్మ సైకిల్ ఢీకొని గాయపడింది. ఆమెను అనంతపురం ఆస్పత్రిలో చేర్చగా, అక్కడ మరణించింది.

పెరవలి గ్రామానికి చెందిన శ్రీ గంగన్న, శ్రీ సూర్యనారాయణ, శ్రీ ప్రసాద్‌లు సైకిలుపై తాడిపత్రి నుండి వస్తూ అదుపు తప్పి నాగమ్మను ఢీకొట్టారు. అనంతపురం రూరల్ సి.ఐ శ్రీ చంద్రబాబు ఆధ్వర్యంలో, శింగనమల ఎస్.ఐ. శ్రీ డి. గోవిందప్ప దర్యాప్తు చేస్తున్నారు. (కం)



ప్రాచ్య లిఖిత గ్రంథాలయం సంచాలకులు డా॥ వి.వి.ఎల్. నరసింహారావుగారు, రాష్ట్రమంత్రి శ్రీ అల్లాడి వి. రాజకుమార్, సభాధ్యక్షులు జస్టిస్ శ్రీ చల్లా కొండయ్య

ప్రాచ్య లిఖిత గ్రంథాలయానికి భవనం

హైదరాబాద్, ఆగస్టు 12: ఇటీవల రాష్ట్ర ప్రాచ్య లిఖిత గ్రంథాలయంవారు నూతన గ్రంథాలయ అవిష్కరణ, ఉపన్యాస కార్యక్రమాల ప్రారంభం కోసం ఏర్పాటు చేసిన సభలో పర్యాటక శాఖ మంత్రి డా॥ అల్లాడి వి. రాజకుమార్‌కు సన్మాన పత్రం సమర్పించి అభినందించటం జరిగింది. ప్రాచ్యలిఖిత గ్రంథాలయం వారు అమూల్యమైన అనేక ప్రాచీన గ్రంథాలను అతి జాగ్రత్తగా కాపాడుతున్నారనీ, ఈ సంస్థ ప్రచురించిన గ్రంథాలు ఉన్నతమైన విలువలతో మన సంస్కృతిని పరిరక్షించగలవనీ ఇటువంటి పరిశోధక సంస్థలకు ప్రత్యేకమైన సొంత భవనం ఉండటం అవసరమనీ సభాధ్యక్షులు జస్టిస్ చల్లా కొండయ్య సూచించారు.

మంత్రి శ్రీ రాజకుమార్ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ కొండయ్యగారి సూచనలు అనుసరించగలమనీ, ఈ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ సంస్థకు సొంత భవనం ఏర్పాటు విషయంలో తప్పక కృషి చెయగలనని, హామీ ఇచ్చారు.

సంస్థ నూతనంగా ప్రచురించిన తెలుగు డిస్క్రిప్టివ్ కేటలాగు సంపుటాలు రెంటినీ మంత్రి సభాధ్యక్షులు చెరొకటీ అవిష్కరించిన తరవాత ఆచార్య వి. రామరాజు 'వ్రాత ప్రతుల అన్వేషణ-పరిరక్షణ' అనే అంశంగూర్చి వివులంగా ప్రసంగించారు. ఇప్పటికే తెలంగాణ, రాయలసీమ మొదలైన ప్రాంతాలలో ఎక్కడెక్కడ తాళపత్ర గ్రంథాలు కలవో పేర్కొని వాటిని ఒక క్రమ పద్ధతిలో సేకరించి, పరిరక్షించి అవసరమైన వాటిని ముద్రిస్తే మన భాషా సంస్కృతులు కొత్త తేజాన్ని పుంజుకోగలవనీ, ఇటువంటి కృషికి-ఈ సంస్థ సంచాలకులు తప్పక పూనుకోగలరనీ తమ ఆకాంక్ష వెలిబుచ్చారు.

సంచాలకుడు డా॥ వి.వి.ఎల్. నరసింహారావు ఇప్పటికి తాము సేకరించిన వ్రాత ప్రతుల వివరాలు తెలియజేస్తూ ప్రస్తుతం ప్రచురించిన డిస్క్రిప్టివ్ కేటలాగుల రచనలో తాము అవలంబించిన శాస్త్రీయ సూత్రాలను విశదీకరించారు.

సభారంభంలో అతిథులను తెలుగు పండితుడు శ్రీ కె. సత్యనారాయణ ఆహ్వానించగా, సంస్కృత పండితుడు శ్రీ కె. రామశాస్త్రి ప్రార్థన శ్లోకాలు చదివారు. సంస్థ నిబ్బంది పక్షాన శ్రీ వి. వి. చారి వందన సమర్పణ చేశారు.

బి.సి. విద్యార్థి నుండి పూర్తి ఫీజు వసూలు

హైదరాబాద్, ఆగస్టు 12: నారాయణగూడా లోని భవాన్స్ న్యూ వైస్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సి. ఎస్. చారి అడ్మిషన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఇంకో వ్యక్తి కలిసి అక్రమంగా కాలేజీ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్స్ ఇప్పించడమే కాకుండా విద్యార్థుల నుంచి చాటుగా లంచాలు తింటూ సాధికారికంగా గూడా ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజాస్వామ్య విద్యార్థి పరిషత్ నగర శాఖ కన్వీనర్ శ్రీ వి. వి. నరేష్ ఆరోపించారు. ఉదాహరణకి ఎస్. వెంకటేశ్వర్లు అనే విద్యార్థికి బి.సి కోటాలో సీటు ఇచ్చారు.

మామూలుగా విద్యార్థికి పూర్తి ఫీజు రు. 407/-లు, కాని వెంకటేశ్వర్లుకి బి.సి కోటాలో సీటు వచ్చింది కాబట్టి సంవత్సర ఫీజుగా రు. 110/-లు మాత్రమే తీసుకొని సీటు ఇవ్వాలి రు. 407/-లు కట్టకపోతే సీటు ఇవ్వమని వెంకటేశ్వర్లు తెచ్చిన సర్టిఫికేటు నకిలీదని పూర్తి ఫీజు కట్టందే అడ్మిషను ఇవ్వమని చెప్పి ఆ విద్యార్థి చేత పూర్తి ఫీజు కట్టించుకొన్నారు. ఈ విషయం విద్యాశాఖ మంత్రికి పిర్యాదు చేస్తామని ప్రజాస్వామ్య విద్యార్థి పరిషత్ నగరశాఖ కన్వీనర్ శ్రీ వి. వి. నరేష్ అన్నారు. ఇలాగే ఎంతోమందిని మోసం చేస్తున్న కాలేజి ప్రిన్సిపాల్ అడ్మిషన్ ఇన్‌చార్జిలకు వ్యతిరేకంగా కాలేజి అవరణలో ధర్నాలు జరుపుతామని వీరిపై ప్రభుత్వం చర్య తీసుకొనే వరకు తమ ఆందోళన ఆగదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర వి. వి. సంఘం ఇందుకు అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్యతమ సమ్మతిని తెలియజేశారు.

నల్లాలకు బదులు బిల్లుల సరఫరా

హైదరాబాద్, ఆగస్టు 12: గడ్డి అన్నారం గ్రామ పంచాయతిని హైదరాబాద్ జిల్లా నుండి వేరుచేసి రంగారెడ్డిజిల్లా పరూర్‌నగర్ మండలంలో కలుపడంవల్ల గడ్డిఅన్నారం కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ వి.ఎస్. ఎస్. శ్రీనివాసరావు సంతోషించారు. గత పది సంవత్సరాలుగా ఈగ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయితీగా ఉంచినా ఆదాయం సంవత్సరానికి రు 60 లక్షలు వస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యమని ఈ గ్రామంలో క్రాంతి పథకంద్వారా వేసిన మోరీలు ధ్రాంతి గొలిపేలా వున్నాయని కొన్ని ప్రాంతాలలో వాటిని సగం నిర్మాణ చేయడంవల్ల రోడ్డంతా మోరీలోకి కూలిపోదుందని కాంట్రాక్టర్ డబ్బులు తీసుకున్నాడని దీనిని నిర్మించే వారెవరని ఆయన ప్రశ్నించారు. ఈ గ్రామంలోని 24 కాలనీలలోనూ గుడుపుల రోడ్లెవని ఎక్కడ చూసినా ఉప్పొంగుతున్న డ్రైనేజీలేనని ఆయన ఆరోపించారు.

గ్రామంలో ఇప్పుడు కొద్ది సౌకర్యాలు కూడా గత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించినవేనని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులుకూడా పాతడు చేయడంలేదని తెలుగుదేశం కార్యకర్తల పనులే చేస్తారని శ్రీ శ్రీనివాసరావు విమర్శించారు. వర్షం వచ్చిందంటే రోడ్లు నిండి పారుతాయని దీని వల్ల మోరీలు కూడా కనబడవని దీని వల్ల ఎంతోమంది ప్రజలు మోరీలలో పడి ప్రమాదాలకు గురౌతున్నారని ఆయన తెలిపారు. ఇంట్లో ట్యాప్‌లు వాటర్ టాక్సులు వేయడమే తప్ప సౌకర్యాలు కల్పించారు. కొన్ని కాలనీలలో నల్లాలు సుమారు 6 నెలల నుండి అసలు రావడంలేదని అయినా బిల్లు మాత్రం వసూలు చేస్తారని ఆయన ఆరోపించారు. అంతేగాక గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 50 వేల జనాభా వున్నారాని ఒక్క ప్రభుత్వ ఆస్పత్రి కూడా లేదని ఉన్న ప్రభుత్వ స్థలాలను రోజురోజుకు భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని గ్రామ పంచాయతీ వారికి ఇందులో పాత్ర వుందని సాక్ష్యాలతో పట్టిచ్చినా ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొనేలా లేదని ఆయన విమర్శించారు.

సమాజ్‌లో హిందూ ముస్లిం సమైక్యత

సైదాబాద్ ముంతాజ్ కాలనీలోని మజీద్-జహంగీర్‌లో సుమారు 1500 మంది ముస్లిం ప్రజలు ప్రార్థనలు జరిపారు. ఇమారత్ హాజీ మహ్మద్ అబ్దుల్ కరీమ్ నమాజ్ చదివారు. ఈ ప్రార్థనలో హిందువులు కూడా పాల్గొనడం చెప్పుకోదగ్గ విషయం. ఈ ప్రార్థన తర్వాత హిందూ ముస్లింలు ఆలింగనం చేసుకొని తమ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ ప్రార్థనలో కాలనీ అధ్యక్షుడు శ్రీ మామిడిసైదయ్య పాల్గొని ముస్లిం ప్రజలకు తమ శుభాకాంక్షలు తెలిపారు. (కం)

ఫోర్జ్ లాకౌట్ ఎత్తివేతపై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12: గత నెల 15న రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని యాజమాన్యం అక్రమంగా లాకౌట్ ప్రకటించి తిరిగి సమస్యలను ఏ మాత్రం పరిష్కరించకుండానే మంగళవారంనాడు లాకౌట్‌ను ఎత్తివేయటం పట్ల రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ మజ్దూర్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తీవ్రంగా విమర్శించారు.

క్రికెట్ కంట్రోలు బోర్డు కొత్త సెలక్షన్ కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 12: భారత క్రికెట్ కంట్రోలు బోర్డు కొత్త సెలక్షన్ కమిటీకి చైర్మన్‌గా మాజీ టెస్టు క్రికెట్ ఆల్‌రౌండర్ శ్రీ బాపూనాదకర్ణి (టెస్టుకోన్)ని నియమించాడు

కమిటీ సభ్యులుగా శ్రీ వి. ఎస్. చంద్రశేఖర్ (సౌత్), శ్రీ చేతన్ చౌహాన్ (నార్త్), శ్రీ రమేశ్‌సక్సేనా (ఈస్టు), శ్రీ రాజ్‌సింగ్ దుంగర్‌పూర్ (సెంట్రల్)లను నియమించారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12: తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ చేర్మన్లతో పోటీ చేసి దోడిపోయిన అభ్యర్థులలో, తె.దే. పార్టీ ప్లోర్ లీడర్లతో ఈ నెల 12 గండిపేటలో సమీక్ష సమావేశం ఇటుగుతుందని పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలిపింది.

రాంనగర్‌లో రోడ్డు మీద పడిన విద్యుత్‌తీగను తాకి గేదె చనిపోయిన దృశ్యం, దర్శకమిటీ మెంబర్లు శ్రీ సత్య నారాయణ, ప్రభాకర్ చిత్రంలో ఉన్నారు. తెగిన తీగను కూడా చిత్రంలో చూడొచ్చు.

విద్యుదాఘాతానికి గురైన గేదె

హైదరాబాదు, ఆగస్టు 12: గత మంగళవారం రాత్రి నగరంలో పడిన కుండపోత వర్షం వల్ల రాంనగర్ కమ్యూనిటీహాలు సమీపంలో బుధవారం ఉదయం 5-30కి పాలు వితకడానికి తీసుకెడుతున్న గేదె రోడ్డు మీదపడి ఉన్న విద్యుత్ తీగను తాకి విద్యుదాఘాతానికి అక్కడికక్కడే మరణించింది. దాని ఖరీదు రు 6 వేలు. రోజూ 8 శేర్లు పాలిస్తుంది.

రాంనగర్ బస్తీ కమిటీ సభ్యులు శ్రీ సత్యనారాయణ రోడ్‌పైపడి ఉన్న తీగను, మరణించిన గేదెను చూశారు.

విద్యుత్ నిబ్బంది వెనువెంటనే ఇటువంటి అపాయకరమైన తీగలను తీసివేసి ఉండవలసిందని, వారి అజాగ్రతవల్ల నగరంలో ఇటువంటి సంఘటనలు ఎన్ని జరిగాయో తెలియదని, ఈగేదె యజమాని శ్రీ ఎస్. అంజయ్య జీవనోపాధికి నష్ట పరిహారం ఇవ్వవలసిందిగా అయన సూచించారు.

కేంద్రమంత్రికి తె.దే మంత్రుల "మరోరకం" హెచ్చరిక

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. ఆర్‌ను "ఫూల్" అన్న కేంద్రమంత్రి శ్రీ శివశంకర్‌ను ఇప్పటికే ప్రజలు రాష్ట్రం నుండి తరిమివేశారనీ, ఇది గమనించి ఆయన సక్రమంగా మసులుకోకపోతే ప్రజలు మరోరకంగా బుద్ధిచెబుతారని ఇద్దరు మంత్రులు, ఒక తెలుగుదేశం శాసన సభ్యుడు హెచ్చరించారు.

పర్యాటక శాఖ మంత్రి శ్రీ అల్లాడి రాజకుమార్, 20 సూత్రాల కార్యక్రమ శాఖామంత్రి శ్రీ రామచంద్రయ్య శాసన సభ్యుడు శ్రీ వి. వెంకటేశ్వరరావు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో కేంద్రమంత్రి శ్రీ శివశంకర్ నీరుకొండలో ముఖ్యమంత్రిని దుర్భాషలాడడం పట్ల తీవ్ర అభిక్షేపణ తెలిపారు.

రాజకీయమంటే అడుగులకు మడుగులు వొత్తడమనుకునే శ్రీ శివశంకర్ లాంటి వ్యక్తులు తమ నాయకుని మెప్పు పొందడానికి ముఖ్యమంత్రిని "ఫూల్" అనడం రాజకీయవాదులు పదవుల కోసం ఎంతకైనా దిగజారిపోతారనడానికి కార్యాణమని సైనాయకులు విమర్శించారు.

తమ స్వంత నియోజకవర్గంలో ఓటర్లు చీత్కరించుకొంటే స్వరాష్ట్రం, వదలిపెట్టిగ్గు,మానం,అభిమానం వదిలిపెట్టి నాయకుల కాళ్ళపేళ్ళాపడి దొడ్డిదారిన రాజకీయాల్లో ప్రవేశించి, తమ నాయకుని వెంటపన్చి ఆయన ప్రాపకం సంపాదించుకోడానికి ఇంతగా దిగజారిన శ్రీ శివశంకర్ లాంటి నాయకులవల్లనే రాష్ట్రానికి, దేశానికి ఈ గతి పట్టిందన్నారు.

రాష్ట్రానికి కేటాయించబడిన ఒక్కొక్క పరిశ్రమ ఇతర రాష్ట్రాలకు తరలిపోనుందే చీమకుట్టినట్లయినా లేని ఇటువంటి నాయకులు ముఖ్యమంత్రిని అవమాన పరిస్తే ఆంధ్రులు సహించరని వాడు హెచ్చరించాడు.

హీరో కృష్ణ స్టూడియోలో అనధికార కట్టడాలు అనుమతించిన అధికారులపై చర్యకు సిఫార్సు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12: నగరంలో పద్మాలయా స్టూడియోస్ ప్రాథమిక దశలో అనధికారికంగా నిర్మించిన కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ సరైన సమయంలో ఎందుకు తొలగించకుండా అనుమతించిందో అందుకు బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్య తీసుకోవలసిందిగా శాసన సభా సంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ 1982 జూలై 17వ తేదిన జారీ చేసిన జి.వో. 1015, ఆ తరువాత ఆగస్టు 9న రాసినలేఖ నగరంలో షేక్‌పేటలోపద్మాలయాస్టూడియో సముదాయం నేడుగా నిర్మాణానికి చేపట్టడానికి దాదాపత్తం చేసిన హక్కుమాత్రం కాదని శాసన సభా సంఘం తన నివేదికలో పేర్కొన్నది.

ఈ స్టూడియో సముదాయం అనధికారికంగా నిర్మాణం జరిందనే అంశంపై శ్రీ ఎం. రాజయ్య అధ్యక్షతన 8 మంది సభ్యులతో ఏర్పాటైన సభా సంఘం తన నివేదికను బుధవారంనాడు శాసనసభకు సమర్పించింది.

జి.వో1015 నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 50ఏకరాల భూమిని చలనచిత్ర అభివృద్ధి సంస్థకు కేటాయించడం మాత్రమే జరిగిందని పద్మాలయా స్టూడియో ప్రస్తావన ఎక్కడ ఈ జి.వోలో లేదని శాసన సభా సంఘం తన నివేదికలో పేర్కొంది.

పద్మాలయా స్టూడియోస్ భవన నిర్మాణం అనుమతికి మున్సిపల్ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసేటప్పుడు కేటాయించిన భూమికి లేఅవుట్ లేదని పట్టణ భూ పరిమితి చట్టంక్రింద మినహాయింపు లేదని, ఈ భూమి స్వాధీనం పరచుకున్నట్లుగాని లీజు తీసుకున్నట్లు లేక ఆ భూమిపై సర్వాధికారం పొందిన వ్యక్తి అనే టైటిల్ కూడా లేదనే విషయం పద్మాలయా స్టూడియోవారికి తెలుసునని ఈ కమిటీ తన నివేదికలో పేర్కొంది.

భవన నిర్మాణానికి మంజూరుకు ఈ వైన పేర్కొన్నవి అవసరమని, కొన్ని కారణాంవల్ల కార్పొరేషన్ అనుమతి నిరాకరించిందని లోటుపాట్లను సరిదిద్ది ప్లానును తిరిగి సమర్పించవలసిందిగా మునిసిపల్ కార్పొరేషన్ కోరిందని ఈ నివేదికలో సభా సంఘం పేర్కొంది.

తొలి దశలో అనధికారంగా నిర్మాణం చేసిన వాటిని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తొలగించడంలో ఎందుకు విఫలమైనారో కారణాలు ఈ కమిటీ అర్థం చేసుకోలేకున్నదని ఈనివేదికలో సభా సంఘం పేర్కొంది.

అనధికారికంగా నిర్మించిన కట్టడాలకు మినహాయింపులు ఇవ్వకూడదని చట్ట వ్యతిరేకంగా నిర్మించిన వాటిని తొలగించాలని ఈ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

మున్సిపల్ కార్పొరేషన్‌లోని పట్టణ ప్రణాళికా విభాగం, పోలీసు డిపార్టుమెంటు అధికారులలో ఒక సంచార నిఘాన్ని ఏర్పాటుచేసి అనధికార కట్టడాలను గుర్తించి తొలగించాలని ఈ కమిటి నివేదికలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

అభిప్రాయ సేకరణ తర్వాతే కర్షక పరిషత్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12: కర్షక పరిషత్ ఎన్నికల పిర్యవహణగూర్చి పెద్దల, ప్రజల అభిప్రాయాలను సేకరించి, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంటుందని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు తెలియజేశారు.

వ్యవసాయ శాఖ పద్దుపై శాసన సభలో జరిగిన చర్చకు బుధవారం శ్రీ నాగేశ్వరరావు సమాధానం చెప్పినప్పుడు కర్షక పరిషత్‌కు ఎన్నికలు నిర్వహిస్తారా? నామినేషన్ పద్ధతి అమలు చేస్తారా? అని సీ.పి.ఎం నాయకుడు శ్రీ నర్రా రాఘవరెడ్డి అడిగినప్పుడు ఆ విషయమై మీలాంటి పెద్దల, ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొంటామని మంత్రి చెప్పాడు.

రైతులను మధ్యదళారీల బారినుండి రక్షించడానికి, వారికి కావలసిన వ్యవసాయ అవసరాలను సమకూర్చుకొని, ఉత్పత్తులకుదరలువారేనిర్ణయించకోడానికి ఉద్దేశించిన కర్షక పరిషత్ అతి త్వరలోనే అమలులోకి వస్తుందని శ్రీనాగేశ్వరరావు పేర్కొన్నాడు.

1987-88లో మార్కెట్ యార్డుల నిర్మాణానికి రు. 36కోట్లు కేటాయించినట్లు అయన చెప్పాడు. 230మార్కెట్ సంతలుకై స్థల సేకరణకు కృషి జరుగుతోందన్నాడు.

రైతులు తమ పంటలను మార్కెట్ కమిటీ గోదాములలో నిల్వఉంచుకుని, వాటిపై రు. 10వేలకు మించకుండా ఋణం తీసుకొనే నిమత్తం ఈ ఏడాది రు. 4కోట్లు కేటాయించామని అయన తెలిపాడు.

క్రిమి సంహారక మందులను కల్తీ చేస్తూ రైతుల నోట్లో దుమ్ము కొట్టే వారిపై ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కఠిన చర్యలు తీసుకోగలదని మంత్రి హెచ్చరించాడు. ఈ సందర్భంగా 3కర్మాగారాలకు సంబంధించి నోటీసులు గూడా జారీచేసినట్లు అయన చెప్పాడు.

గోదావరి వరదల వల్ల ఇసుక మేట వేసిన భూములలో పూడికను తొలగించేందుకు 7జిల్లాలకై రు. 24కోట్లు అడ్డు చేయగా, అందులో రు. 2కోట్లు కేంద్రం ఇచ్చిందన్నాడు.

తాత్కాలిక పంటల పథకం సిద్ధం:

రాష్ట్రంలోని 19 జిల్లాలలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నందున వ్యవసాయ శాఖ తాత్కాలిక పంటల పథకాన్ని సిద్ధం చేసిందని శ్రీ నాగేశ్వరరావు చెప్పాడు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తగినంత మొత్తంలో నిల్వ ఉన్నట్లు అయన హామీ ఇచ్చాడు.

మిసీకిట్ కార్యక్రమం అమలులో జరుగుతున్న అవకతవకలను వివారణ చేయిస్తానన్నాడు. సకాలంలో రైతులకు విత్తనాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకొంటామన్నాడు.

విత్తనాలలో గూడా కల్తీజరుగుతున్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించాడు.

వ్యవసాయ ధరల నిర్ధాయక సంఘంలో దక్షిణాది రాష్ట్రాల నుండి ఒకరైతు ప్రతినిధిని తీసుకొంటామని కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నాడు.

రాష్ట్రంలోని 246 మండలాలలో వంటల ఋణ బీమా పథకం అమలులో ఉన్నదనీ, దానిని గ్రామ స్థాయికి అమలు జరపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అయన తెల్పాడు.

ఉద్యానవనాల శాఖ ద్వారా హైదరాబాదులో కూరగాయలను 51 వినియోగ కేంద్రాలలో విక్రయించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నాడు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం గవర్నింగ్ బాడీని త్వరలో పునర్నిర్మిస్తామన్నాడు.

వారంరోజుల్లో కొత్త రేషన్‌కార్డు ఇవ్వకపోతే చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు12: కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసిన వారికి 7 రోజుల్లోగా తగు చర్యలు తీసుకోని అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకొంటుందని పౌర సరఫరాల మంత్రి శ్రీ ఎం. గోపాలకృష్ణ హెచ్చరించాడు.

అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు జారీ చేయడంలేదని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని మంత్రి బుధవారం శాసనసభలో చెప్పాడు.

కొత్తరేషన్ కార్డులకు దరఖాస్తు దాఖలుచేసి అధికారుల నుండి తిరుగు రశీదు పొందాలనీ, ఆ దరఖాస్తుపై 7 రోజుల్లో సంబంధిత అధికారులు చర్య తీసుకోని పక్షంలో ఆ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపితే అటువంటి అధికారులపై చర్య తీసుకొంటామని మంత్రి హామీ ఇచ్చాడు.

ఫోటోలతో గూడిన రేషన్ కార్డులు జారీ చేయడంవల్ల 15 లక్షల బోగస్ కార్డులు తొలగింపబడ్డాయనీ, బోగస్ కార్డులను ఇంకా ఏరివేసేందుకు చర్యలు తీసుకొంటున్నామని అయన తెలిపాడు.

పౌరసరఫరాలశాఖ పద్దుపై శాసన సభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రానికి 15వేలటన్నుల పామోలిన్ నూనె అవసరంకాగా కేంద్రం 4వేల టన్నులే కేటాయిస్తోందన్నాడు.

అయితే ఈనెలనుండి 15వేల టన్నుల నూనె సరఫరా చేసేందుకు కేంద్రం అంగీకరించినందున ప్రతికార్డుకు ఇక ముందునెలకు ఒక కిలోనూనె సరఫరా చేసే అవకాశం ఉన్నదన్నాడు.

నిమాపిదాగం కట్టుదిట్టంగా పనిచేస్తోందంటూ, గత రెండున్నర సంవత్సరాలలో రు.56కోట్లు విలువ చేసే అస్తులను స్వాధీనం చేసుకొన్నట్లు శ్రీగోపాలకృష్ణ చెప్పాడు.

నిత్యావసర వస్తువుల రవాణాను కాంట్రాక్టర్ల నుండి తప్పించి అందరికీ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు ఇస్తామన్నాడు.

ప్రతి మండలానికి దళం వారీగా బియ్యం, నూనెస్టాల్ పాయింట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నాడు.

సారా కళ్ళుకది సహజమే అయినా సంయమనం అవసరం

హైదరాబాద్, ఆగస్టు 12: జర్నలిస్టులు అమ్ముడుపోయే పరకు వంటివారని కాంగ్రెసు(ఐ) పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బాలాగౌడ్ చేసిన వ్యాఖ్యానాన్ని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి ఖండించాడు.

సారాయి డబ్బులు కలుషిత రాజకీయాలకు కారకులైన రాజకీయ పేత్తలు జర్నలిస్టులపై విడుచ

ఆళ్ళగడ్డ ప్రాంతంలో అతిసార వ్యాధి

ఆళ్ళగడ్డ, ఆగస్టు 12 :

ఆళ్ళగడ్డ మండలంలోని మత్రివల్లి గ్రామంలో ఒక ఇంట్లోని నలుగురికి అతిసార వ్యాధి సోకగా నాలుగు సంవత్సరాల ఆంజనేయులు మరణించాడు. మిగిలిన ముగ్గురు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొంది కోలుకొంటున్నారు.

శిరివెళ్ళ మండలంలోని బోయిలకుంట్ల గ్రామంలో 34 మందికి అతిసార వ్యాధి సోకగా, వారిని కర్నూలు, నంద్యాల లోని ప్రభుత్వ ఆస్పత్రులలో చేర్చారు. కర్నూలుజిల్లాకలెక్టరు, వివిధ గ్రామాలలో ఉచితంగా వైద్య ఆరోగ్య రాజాధికారుల ఆదేశాల మేరకు కడపలోని ప్రభుత్వ హోమియో వైద్యకళాశాల సిబ్బంది సహకారంతో తక్షణాలో ఈ వ్యాధి ప్రబలిన ప్రాంతాలలో హోమియో చికిత్సలు నిర్వహిస్తున్నారు.

కడప ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. మునిరెడ్డి ఆధ్వర్యంలో, డాక్టర్లు క్రిష్ణకుమార్, ఎం.వి. రమణారావు, రమేష్ బాబు, టి. నరసింహారావు, జి. శేషారెడ్డి బృందం ఆళ్లగడ్డ మండలంలోని వివిధ గ్రామాలలో ఉచితంగా హోమియోమందులు పంపిణీ చేశారు. ఇంతవరకు 40 వేలమందికి మందులు పంపిణీ చేశామని, మరో 40 వేల మందికి పంపిణీ చేస్తామని శ్రీ మునిరెడ్డి తెలిపారు.

ఎవరికైనా అతిసార వ్యాధి సోకిన లక్షణాలు కనబడితే, వెంటనే తమ కళాశాలకు తెలియపరచాలని, మేరదు వాపు వ్యాధి లక్షణాలు కలవారుకూడా చికిత్స పొందవచ్చునని శ్రీ మునిరెడ్డి తెలిపారు.

(కం)

కోదాడ హత్యపై విచారణ వాయిదా

నాగార్జునసాగర్, ఆగస్టు 12 :

కోదాడలో మార్చి 24వ తేదీన జరిగిన ఉదంతం మీద ఇప్పుడు స్థానిక నాగార్జునసాగర్ విజయవిహార్ గెస్టు హౌస్‌లో శ్రీజస్టిస్ శ్రీరాములు నేడు విచారణ చేస్తూ ఇద్దరు వ్యక్తులు కలియబడి కొట్లాడుకున్న కేవలం మొఖం మీదనే 11గాయాలు తగిలే అవకాశం వున్నదాయని శ్రీ పద్మనాభం మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌చేసిన హుజూరు నగర్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ యన్. రామన్నను ప్రశ్నించగా అ అవకాశం ఎట్టిపరిస్థితులలో లేదని అన్నాడు.

ఆరోజు ఉదయం కిరాణా వ్యాపారి శ్రీ పద్మనాభం, రిజిస్ట్రారు ఆఫీసు ముందు మర్షణవడడం జరిగింది. ఆ ఘర్షణలో కలిగినగాయం వలననే శ్రీపద్మనాభం మృతి చెందివుండవచ్చనే విషయాన్ని పరీక్షించడానికి పోలీసు తరపున న్యాయవాది ప్రాసిక్యూటర్ శ్రీరామకృష్ణారావు ప్రయత్నించడం జ్ఞగింది. తలకు దెబ్బ తగిలిన తర్వాత 48 గంటలలో ఎప్పుడైనా మరణం సంభవించవచ్చని, మెడికల్ జర్నల్‌లో వ్రాసిన వ్యాసాలను జస్టిస్ శ్రీరాములుకు శ్రీరామకృష్ణారావు చూపించారు. ఆ ఇద్దరి ఘర్షణవలనే ముఖం మీదనే 11 గాయాలు తగిలే అవకాశం ఉన్నదా అని జస్టిస్ శ్రీరాములు డాక్టరును పైవిధంగా ప్రశ్నించారు. నుదుటి మీద తగిలిన బలమైనగాయం వలననే మెదడు వెనక భాగాన నాలుగు బొప్పుల రక్తం గడ్డ కట్టిందని పోస్టుమార్టం రిపోర్టులో పేర్కొన్నారు. పద్మనాభం మృతి చేతనున్న పద్మనాభం చేసిన హుజూరునగర్. మండలాధికారి శ్రీ మురళీధరరావును ప్రశ్నించగా పద్మనాభం మొఖంమీదగాయాలను తాను చూసినాను అని అన్నాడు. మార్చి 25న కోదాడలో పైసంఘటన జరిగిన రోజున కాల్పులలో మరణించిన శ్రీముత్తయ్యను పోస్టుమార్టం చేసిన డాక్టర్ శ్రీ రాజగోపాలరెడ్డిని విచారించగా శ్రీ ముత్తయ్య పోట్టమీద బుల్లెట్‌గాయం వలననే మరణించాడని నిర్ధారణ చేశాడు.

మరణించిన ఘర్షణాభం సోదరుడు శ్రీ వెంకటేశ్వరరావు తమకు ఆర్థిక స్తోమతలేనందున ప్రత్యేకంగా లాయర్‌ను పెట్టుకోలేక పోయామని తెలిపారు.

ఈ విచారణ మరలా ఈనెల 19వ తేదీన నాగార్జునసాగర్‌లో జరుగుతుందని జస్టిస్ శ్రీ రాములు తెలిపారు.

సాగర్ గురుకుల కళాశాల విషమస్థితి

గురుకుల డిగ్రీ కళాశాల క్లిష్టపరిస్థితుల ఎదుర్కొంటోంది. అని స్థానిక నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ గోడును ప్రభుత్వానికి విజ్ఞప్తుల ద్వారా వంపినా పెడ చెవిని పెట్టటం జరుగుతుందని వాపోతున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఈ సాగర్‌లోనే ఈ గురుకుల డిగ్రీ కళాశాలను 1982లో ప్రారంభించాడు. కానీ 1986-87న కాలేజి తీసివేయడం జరిగింది. ఈ కళాశాలను సాధారణ గవర్నమెంటు కళాశాలగా మార్చడం ద్వారా దీని ఉనికికే ప్రమాదం ఏర్పడే సూచనలున్నాయి.

ప్రారంభదశలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ కళాశాలకు నేటికి అన్ని హంగులు సమకూరాయని భావిస్తున్న తరుణంలో దీనిభవితవ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సందిగ్ధంలో పడవేసింది. 1986-87 విద్యాసంవత్సరానికి ఈ కళాశాలలో గురుకుల విద్యావిధానాన్ని తొలగించే సాధారణ కళాశాల ఎందుకు మార్చిందో అంతు చిక్కని విషయం. నాగార్జునసాగర్ గురుకుల డిగ్రీ కళాశాలను తొలగించడం ద్వారా ఎంతోమంది తెలివిగల విద్యార్థులు నష్టపోతారు. ఈ గురుకుల కళాశాలను ఇప్పటికైనా పునరుద్ధరించాలని స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు విజ్ఞప్తి చేశారు

ఇంగ్లండ్ ధానల్‌ను ఈనిన తాజా బాలిక అరతి ప్రతీక

సూర్యకుమారిది హత్యా? ఆత్మహత్యా?

మాడుగుల, ఆగస్టు 12 : విశాఖజిల్లా మాడుగులలో నూతిలోపడి మరణించినట్లు చెప్పబడుతున్న శ్రీమతి మండల సూర్యకుమారి (24) మరణవార్త మాడుగుల ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈమె భర్త శివరామకృష్ణ(30) ఈమె నూతిలోపడి మరణించినట్లు పోలీసులకు తెలియచేయకుండా, శవాన్ని దహనం చేయటకు కార్యక్రమాలన్నీ పూర్తి చేసిన నిమ్మట, ఈ విషయం తెలుసుకొన్న మాడుగుల పోలీసులు, దహన కార్యక్రమంనకు కొద్ది నిముషాలు ముందుగా వెళ్ళి, శవాన్ని స్వాధీనం చేసుకొని, శవ పంచాయితీ జరిపిన నిమ్మట పోస్టుమార్టంనకై అనకాపల్లికి తరలించినట్లు తెలియవచ్చింది.

శ్రీమతి సూర్యకుమారికి సరిగా మతి స్థిమితం లేదు అని కూడా ఆ రిపోర్టులో తెలిపినట్లు తెల్పింది.

కాని సూర్యకుమారి మరణం ఆత్మహత్యగాదని, హత్యయే అని, గ్రామస్థులతోపాటు పలువురు అధికారులు భావిస్తున్నారు.

శవ పంచాయితీ జరిగినప్పుడు శవాన్ని చూచినవారు, సూర్యకుమారి విషప్రయోగంచేత దంపబడిందని, ఆమెను బలవంతంగా చంపివేసి, నూతిలో వేసివుంటారని అనుమానిస్తున్నారు. సూర్యకుమారికి శివరామకృష్ణకు వివాహం జరిగి సుమారు 4 సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ సంతానం లేకపోవటంగాని, తగినంత కట్నం లేకపోవటంగాని ఆమె చావుకు కారణాలయి వుంటాయని స్థానికులు భావిస్తున్నారు.

4వ రోజే అర్ధరాత్రి ప్రాంతంలో ఆమెను తంపి, దావిలో వేసివుంటారని చెప్పుకుంటున్నారు అభిప్రాయం.

సూర్యకుమారిని కనుగొన్న మత్స్యకారులు కూడా మనుషులు పడడానికి వీలుగా లేదని, నుయ్యిలో 3 వంతులు భాగం వేరొకరి ఆధీనంలో వుంది. 1 వంతు భాగమే శివరామకృష్ణ భాగంలోఉందని తెలుస్తుంది, రెండు భాగాలకు మధ్య ఇనుపరేకులతో అడ్డంగా కట్టబడింది.

ఈ కేసు గురించి తెలిసినవారు ఎవరయినావుంటే ముందుకువచ్చి సాక్ష్యం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.

తిరుమలనుంచి పంపివేసిన ప్రజల గోడు

తిరుమల, ఆగస్టు 12 : తిరుమలలో సుమారు 20 సం॥గా చిన్న చిన్న వ్యాపార జీవనంలో వుండిన కొన్ని వందల కుటుంబములను టి. టి. డి వారు తిరుమలనుండి తొలగించిన కార్యక్రమములో భాగంగా మొదట తిరుమల మాధవనగర్‌లోగల కుటుంబాలను తిరుపతి లీలామహల్ దగ్గర మద్దిమాను చెరువులో ప్లాట్స్ కేటాయించినప్పటి, తరువాత తిరుమల పెరిందేవితోట, చంద్రదాసుతోట వారికి తిరుపతికి సుమారు 5 కి.మీ దూరములోగల మంగళంవద్ద అడవి ప్రాంతములో ప్లాట్స్ కేటాయించి గుడిసెల నిర్మాణమునకు కొంత ధన సహాయము చేశారు.

పెరిందేవమ్మరోటవారికి కేటాయించిన ప్లాట్స్ అడవిలో రాళ్ళమయమయినదనీ, చిన్న చిన్న చెట్లతోను, పుట్టలతోనూ నిండి, విషజంతువులు ఎక్కువగా వున్నందున గత సం॥ శ్రీనివాసులు(25) అను వ్యక్తి పాముకాటుకు గురియై మరణించాడు. డి. చంద్ర (35) అనువ్యక్తి సకాలములో వైద్యసహాయము లేక ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ ప్రాంతమునందు మరెలాంటి జీవనాధారములేదు. ఆకలిబాధలకు తట్టుకోలేక ఇంటిలోగల దుంపె, తపేలా లాంటి వస్తువులను బాకట్టుపెట్టుకొని అప్పాకలిలో ఎందరో బ్రతుకుచున్నారు.

గతంలో టి. టి. డి. వారు తిరుమల నుండి తరలించేటప్పుడు ఎన్నో వాగ్దానాలతో అధిక ఆశలు కల్పించి మీకు ఇండ్లనిర్మాణమునకు డబ్బులు ఇస్తామని బ్రతుకు తెరువుకొరకు రు. 10వేలు ఋణం ఇస్తిస్తామని, ఇంజినీర్ ఉద్యోగం ఇస్తామని మిగిలినవారు మామూలుగా తిరుమలలో వ్యాపారము చేసుకొనవచ్చునని నమ్మించి తీసుకుపోవటం తరలించారు. మిరి ఈనాడు

తిరుమలలో వ్యాపారము చేసుకొనుటకు వీలులేకుండా చేశారు. కొద్దిమందికి మాత్రమే స్టాలు పోస్టులయినవి. అంతేగాని మంగళం తరలించి వెంటనే సం॥హత్తికావస్తున్నా ఇంతవరకు పక్కా యింట్లు నిర్మించుకొనుటకు వీలులేకుండా ఆస్థలము కోర్టుకు కేసునడుస్తున్నది.

స్టేట్ రిటైర్డ్ వారు ఎవరూ ఏమి చేయలేమని అధికారులు చెబుతున్నారు. ఈ విషయాలన్నీయూ కూలంకషంగా పరిశీలించక అమాయక ప్రజలను ఇలు దేవస్థానము వారు, ఆటోర్టువాట నాన ఇబ్బంది పెట్టి "రెంటికెడ్డ రేవడి"లాగా తయారు చేశారు. ఈపరిస్థితికి వారుకుడ దేవస్థాన యాజమాన్యములా? కంట్రాక్టు కేసులు కొన్ని సం॥రగడచ్చు. ఒక వేళ టి. టి. డి.కి అనుకూలం వారపోవచ్చు. అలాంటి పరిస్థితులో తాకుటుంబాలగతి ఏమిటి?

ఇప్పటికైనా ప్రభుత్వము జాలైనా లేదా టి. టి. డి. అధికారులైనా మానవతా దృక్పథంలో ఈ సమస్యను పరిశీలించి తక్షణంవారికి పక్కాయింట్లు నిర్మించి జీవనోపాధికి మార్గాలుచూపవలసి వస్తుంది. ఈ ప్రాంతములో రోజుకొకరు పంచవింశగండని వస్తుగిరి నగర్ వాసులసంఘం కార్యదర్శి శ్రీ వి. బాలరంగయ్య ఒకప్రకటనలో తెలియచేశారు.

పెద్ద శక్తిగా భారత్ రుజువు

ఇస్లామాబాద్, ఆగస్టు 10 :

శ్రీలంకను ఒక ఒప్పందానికి ఒప్పించడం ద్వారా భారతదేశం ఆసియాలో ఒక పెద్ద శక్తిగా నిరూపించుకున్నదని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షురాలు కుమారి బేనజీర్ భుట్టో అన్నారు.

ఈ ప్రాంతంలో ఒక పెద్ద శక్తిగా రూపొందడానికి భారతదేశానికి అవకాశం ఇచ్చినందుకు ఆమె పాకిస్తాన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. పాకిస్తాన్ స్వయంగా ఈ విషయంలో చొరవ చూపి వుండవలసిందని ఆమె అన్నారు. అయితే ఇంతవరకుమించి ఆమె వివరించలేదు.

"పాకిస్తాన్ అమెరికావద్ద ఒక వంక గర్వంగా సహాయం తీసుకుంటూము, మరో వంక వారికి అనుమానం కలిగేట్టు వ్యవహరిస్తాము" అనే అమెరికారో సంబంధాల గురించి ఆమె విమర్శించారు.

వైవాహిక జీవితం, ప్రజల పట్ల, దేశం పట్ల తన బాధ్యతలు నిర్వర్తించడానికి తగిన శక్తి ఇవ్వగలదని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు.

తన వివాహం తన కుటుంబానికి పెద్ద విషమని, తనతల్లి శ్రీమతి నుస్రత్ భుట్టో కూడా హాజరవుతారని కుమారి బేనజీర్ అన్నారు. కుమార్తె వివాహం అనంతరం పీపుల్స్‌పార్టీ వ్యవహారాలు శ్రీమతి నుస్రత్ చూస్తారని పాకిస్తాన్ పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి.

ఏచ్చికుదిరిన తదుపరాతి ఉరితీయండి

న్యూఢిల్లీ, ఆగస్టు 12 :

మరణశిక్షవిధించబడిన పరమహంస యాదవ్ అనే ఖైదీని పూర్తి మానసిక ఆరోగ్యం చేకూరిన తరువాతనే ఉరితీయాలని సుప్రీం కోర్టు న్యాయాధికారులను ఆదేశించింది.

1983లో బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్ తన కార్యాలయం నుండి బయటకు వస్తుండగా యాదవ్ బాంబు విసిరి చంపాడు. అతడికి పురిశిక్ష విధించాడు. అతడు ప్రస్తుతం పూర్తిగా పిచ్చిపట్టి వున్నాడని తండ్రి చౌదరియాదవ్ పిటిషన్ పెట్టాడు.

ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు శ్రీ రంగనాథమిశ్రా, శ్రీదత్ ఖైదీని పురిశిక్షకు ముందు అతడు మానసికంగా పూర్తి ఆరోగ్య వంతుడా, కాదా అని నిర్ధారించుకోవాలని, అతడు మానసిక అస్వస్థతతో వుంటే స్వస్థత చేకూరేదాకా శిక్ష అమలు సరవరాదని జైలు అధికారులను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ

11-5-471/1, రెడ్‌హిల్స్,
హైదరాబాదు - 500 004.

APSSDC

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ హైద్రెడు అముదాల : ఎన్. హెచ్. బి. 18

విత్తనములను ఉత్పత్తి చేయనంకల్పించినది.

సుమారు మూడువందల ఎకరములు విస్తీర్ణములో ఈ హైద్రెడు అముదాల ఉత్పత్తిచేయ తలపెట్టినది.

నీటి వసతులు ఉన్న సన్నకారు తదితర రైతు సోదరులు ఈ కార్యక్రమములో పాల్గొని లాభము పొందవలసినదిగా కోరుచున్నాము.

ఆసక్తిగల రైతులు మా ఈ క్రింద కార్యాలయం అధికారులనువెంటనే సంప్రదించండి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ
2-608-5/6, పెద్ద పోస్టాఫీసు ఎదుటగా, హన్మకొండ-506001.
2-3-70/5, దాగ్ అంబర్‌పేట, హైదరాబాదు-500013.

"నాణ్యమైన విత్తనోత్పత్తిలో భాగస్వాములు కండి సాటి రైతుకు సాయపడండి"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ
వేలంనోటీసు

నం. 100/C/87 తేది 29-7-1987.

పెద్దతరహా గొర్రెల క్షేత్రము మామిడిపల్లి
రంగారెడ్డిజిల్లా-500005

బహిరగగ పశువుల వేలము నోటీసు

తేది 24-8-1987 సాయంత్రము 2గం॥లకు పెద్దతరహా గొర్రెల క్షేత్రము కార్యాలయము, మామిడిపల్లి వద్ద ఈక్రింద పోందుపరచిన పశువులను బహిరంగముగా వేలములో విక్రయించబడును.

1) జెర్సిఫార్‌పార్‌కర్ సంకర జాతి ఆవులు	3
2) జెర్సి, మాల్వి, ఫారపార్‌కర్ సంకరజాతి ఆవులు	1
3) మాల్వి, ఫార్‌పార్‌కర్ ఆవులు	2
4) మాల్వి,ఫార్‌పార్‌కర్ కోడెలు	3
5) జెర్సి ఫార్‌పార్‌కర్ మాల్వి సంకరజాతి కోడె	1
6) జెర్సి, ఫార్‌పార్‌కర్ సంకరజాతి కోడె	1
7) జెర్సి, మాల్విఫార్‌పార్‌కర్ సంకరజాతి ఆవుదూడలు	6
8) జెర్సి, ఫార్‌పార్‌కర్ సంకరజాతి ఆవుదూడ	1
మొత్తం	18

వేలము షరతులు :-

1) వేలములో పాల్గొను ప్రతి ఒక్కరు వేలమునకు ముందు వందరూపాయలు (రూ.లు 100-00)ధరావత్తు చెల్లించవలయును.
2) వేలములో నెగ్గిన వారు వేలము ముగిసిన వెంటనే వేలము మొత్తం రూపాయలు- అదనముగా 5% శాతము అమ్మకపు పన్ను చెల్లించి పశువులను స్వాధీన పరచుకొనవలెను.
3) వేలములో గెలుపొందిన వారికి ధరావత్తు వేలము ముగిసిన వెంటనే చెల్లింపబడును.
4) వేలములో విక్రయించు పశువులకు ఆగస్టు 22 మరియు 23వ తేదీ తనిఖీ చేసుకొనవచ్చును.
5) పశువుల వివరములు వేలము సమయమున తెలియజేయబడును.
6) ఎట్టి కారణములు తెలుపకయే వేలము మొత్తమును లేదా కొన్ని పశువుల వేలమును ఆపు చేయుటకుగాను ప్రాజెక్టు అధికారికిసర్వహక్కులు ఉన్నవి.

సూచన :-

ఈ గొర్రెలపెంపక క్షేత్రము హైద్రాబాద్, కల్వకుర్తి రోడ్డున చార్మినార్ నుండి 13వ కిలోమీటరు రాతివద్ద కలదు.

డా॥టి.చంద్రశేఖర్
ప్రాజెక్టు అధికారి
పెద్దతరహా గొర్రెల క్షేత్రము మామిడిపల్లి.

తెలుగు సమాచారం 2882/Adl/C2/87

జిల్లాకో కార్మిక న్యాయస్థానం ప్రశ్నేలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : దేశంలోని ప్రతిజిల్లాలో కార్మికన్యాయ స్థానాలను (లేబర్ కోర్టులు) ప్రారంభించే అవకాశాన్ని ప్రభుత్వం మంగళవారంనాడు త్రోసివుచ్చింది.

దేశంలో ప్రస్తుతం 11 కేంద్ర ప్రభుత్వపారిశ్రామిక ట్రిబ్యునల్‌మరియు కార్మిక న్యాయస్థానాలు పనిచేస్తున్నాయని రాజ్యసభలో కార్మికమంత్రి శ్రీ సి. ఎ. సంగ్మా తెలియజేశారు.

ఇవిగాక అదనంగా 115 కార్మిక న్యాయస్థానాలు, 57 పారిశ్రామిక ట్రిబ్యునళ్ళు, ఆడపారిశ్రామిక ట్రిబ్యునల్స్ మరియు కార్మిక న్యాయస్థానాలు వివిధరాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను 1947 పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద పనిచేస్తున్నాయని మంత్రి వివరించారు.

చేనేతపై రిబేటు పరిశీలన

చేనేత వస్త్రాల అమ్మకాలపై వార్షిక రిబేటును కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని చేనేత అభివృద్ధి పథకాల పునర్వ్యవస్థీకరణపై ఏర్పాటైన ఉప సంఘంపరిశీలిస్తున్నదని చేనేతశాఖామంత్రి శ్రీ రాం విలాస్‌పాస్వాన్ మంగళవారం నాడు రాజ్యసభకు తెలియ జేశారు.

ఇప్పటివున్న 30 రోజుల రిబేటుకాలం దాటునని తాను అభిప్రాయ పడుతున్నట్లు పేర్కొన్నారు. స్థాయీ సంఘానికి ఉప సంఘం నివేదిక అందజేయు వలసి వుందని మంత్రి తెలియ జేశాడు.

కాలుష్యం అదుపుపై రాష్ట్రాలకు సలహా

కాలుష్యాన్ని అదుపు చేసేందుకు మోటారు వాహనాల చట్టాన్ని పటిష్టం వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సలహా యిచ్చింది.

పరిసరాలు, అడవుల శాఖ సహాయ శ్రీ జడ్. ఆర్. అన్సారీ ఒక లిఖిత సమాధానంలో రాజ్యసభలో తెలియజేశారు.

ఉగ్రవాదులకు 816 మంది బలి

1985 అక్టోబరు 1 నుంచి గత మే 11 వరకు పంజాబ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు 816 మంది బలిఅయ్యారని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ పి. చిదంబరం మంగళవారం నాడు రాజ్యసభలో తెలియజేశారు.

1987 జూన్ 3,4 తేదీలలో అమృతసర్‌లోని స్వర్ణదేవాలయంలో బిర్లాస్టాన్ తెండాలు ఎగురవేసిన సమాదాన తేదీ అందలేదని మరొకప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.

పంచదార ఉత్పత్తి

1986-87 సంవత్సరంలో జూలై 22 నాటికి 83.9 టన్నుల పంచదార ఉత్పత్తి అయిందని, గత ఏడాది ఇదే కాలంలో ఆ ఉత్పత్తి 69.1 టన్నులు వుండగా పోలిస్తే ఈఏడాది పంచదార ఉత్పత్తిలో 14.8 టన్నుల పెరుగుదల కనబడిందని ఆహార, పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ లోక్‌సభలో తెలియజేశారు.

ప్రభుత్వ సంస్థలవద్ద జులై 1 నాటికి 234 టన్నుల ఆహార పదార్థాలు నిల్వ వున్నాయనికూడా మంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాడికల్స్ అరెస్టు

ధర్మవరం, ఆగస్టు 12 :

ధర్మవరానికి సమీపంలోగల పోలేపల్లి గ్రామస్థుడైన ఈడిగ చంద్రశేఖర్ బస్సులో ప్రయాణిస్తుండగా కిడ్నాప్‌చేసిన రాడికల్స్‌ను ఇటీవల అరెస్టుచేసామని ధర్మవరం పోలీసులు తెలిపారు. చెర్లోపల్లి, పాపిరెడ్డిపల్లి, సుద్దకుంటపల్లికి చెందిన కొందరు రాడికల్స్ వర్గంవారు ఈడిగ చంద్రశేఖరును కిడ్నాప్‌చేసి 6రోజులు దాచిపెట్టి తరిగి పోలీసులకు భయపడి విడిచిపెట్టారని, వెంటనే ధర్మవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. గురుమూర్తి పోలీసు సిబ్బందితో వెళ్ళి 15మంది రాడికల్స్‌ను అరెస్టు చేశారని ధర్మవరం పోలీసులు తెలిపారు.

డిపాజిట్ చెల్లించినా వెలుగు లేదు

ధర్మవరం, ఆగస్టు 12 :

ధర్మవరం పట్టణంలో గల తారకరామానగర్ కాలనీకి కరెంట్ కోసం మునిసిపాలిటీవాడు ఏడాది క్రిందటే 48 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాడు. కానీ ఇంతవరకూ ఆ కాలనీ వాసులకు వెలుగులేదు, పైగా ఇంకా డబ్బు కట్టాలి అని అంటున్నారు. విద్యుత్ అధికారులు 304 మంది బలహీన వర్గాల వారికి 3 సంవత్సరాల క్రితమే ఇళ్ళు యిచ్చారు. కానీ కరెంటు లేనందున చీకటిలో ప్రమాదంచున్నారు, ఈ కాలనీకి కరెంటు కావాలంటే ఒక్కొక్క ఇంటికి ఏడాదికి 480 రూపాయలు, ఒక్కొక్క స్థంబానికి పందరూపాయలు ఇస్తేగాని విద్యుత్ వసతి కల్పించడం వీలవుతుందని, విద్యుత్‌శాఖ మునిసిపాలిటీలో సహకరిస్తే తప్ప ఇటువంటి విషయాల్లో ప్రగతిని సాధించడం జరగదని, కావున విద్యుత్‌శాఖ వారు సహకరించాలని మునిసిపల్ చేర్మన్ శ్రీ గడ్డం పార్థసారది కోరుచున్నారు.

భవనాల నిర్మాణానికి రు. 12 లక్షలు

ధర్మవరానికి సమీపానగల తాడిమర్రిలో ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణానికిగాను రు.12 లక్షలు కేటాయించినట్లు తాడిమర్రి మండలాధ్యక్షులు శ్రీ యం. రామలింగారెడ్డి తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రు.6లక్షలు మండం రెవిన్యూ కార్యాలయానికి, 4 లక్షలు, పబ్ల్ హెల్త్ కార్యాలయానికి రు.2 లక్షలు ఖర్చు చేస్తారని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రు. 159,50,00,000/- లకు
11.00% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 2002

ప్రకటించబడిన మొత్తం : రు. 159.50కోట్లు. దీనికంటె మించి వచ్చిన మొత్తంలో 10%ను వుంచుకునే హక్కుతో
కూపన్ రేటు : ప్రతి రు. 1000-00 ఋణపత్రమునకు రు. 1000-00
గడువు : 15 ఏండ్లు.
ఋణ దరఖాస్తు స్వీకరించే తేదీలు : 17-8-1987 వ తేదీ వ్యాపార వేళలు మరియు ప్రకటించబడిన మొత్తం వచ్చిన వెంటనే ఎటువంటి నోటీసు లేకుండా ముగింపబడును.

పై ఋణమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హామీలు కోరుచున్నది. పూర్తి వివరాలను ప్రభుత్వ లావాదేవీలను నిర్వహిస్తున్నట్టి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు యొక్క సమీప బ్రాంచీల నుండి మరియు జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు, జిల్లా ట్రెజరీలు మరియు సబ్-ట్రెజరీల నుండి పొందవచ్చును.

[సం.] సి. ఆర్. కమలనాథన్, ఐ.ఎ.ఎస్.,
సెక్రటరీ టు గవర్నమెంటు, ఫైనాన్స్ & ప్లానింగ్ డిపార్టుమెంటు.

తెలుగుసమాదాన్రం : R.O. No. 2858/Advt/APRO/87.

చిత్తూరు జిల్లాలో తీవ్ర క్షామం

చిత్తూరు, ఆగస్టు 12 : చిత్తూరు జిల్లాలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను తట్టుకుందుకు ప్రభుత్వం వెంటనే రూ 14 కోట్లు మంజూరు చేయాలని 6వ తేదీన జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఏర్పడిన క్షామ పరిస్థితులు గూర్చి చర్చించారు.

ఈ మొత్తంలో పశుగణాభివృద్ధికి రూ 50 లక్షలు వ్యవసాయ రంగానికి రూ 51 లక్షలు, భూసార పరిరక్షణకు రూ 40 లక్షలు, గ్రామీణ నీటిసరఫరా పథకానికి రూ 200 లక్షలు, దక్షిణనీటి పథకాలకు రూ 150 లక్షలు, పట్టణ మంచినీటి పథకాలకు రూ 117 లక్షలు చిన్నతరహా సాగు నీటిపథకాలకు రూ. 147 లక్షలు, సామాజిక అడవుల అభివృద్ధికి రూ. 25 లక్షలు కేటాయిస్తూ తీర్మానించారు.

గ్రామీణ క్రాంతి పథకం పనుల క్రింద రావలసినబకాయి రూ. 138.50 లక్షలను వెంటనే విడుదలచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

వ్యవసాయానికి ఎక్కువగావిద్యుత్‌ను ఈయాలని, 5800 పంపు సెట్ల నుంచి 10 వేల పంపు సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని తీర్మానించారు.

జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ జి. వి. శ్రీనాథ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఆటవీశాఖ మంత్రి శ్రీ ముద్దు కృష్ణమ నాయుడుకూడా సమావేశంలోపాల్గొన్నారు.

శ్రీ ముద్దు కృష్ణమనాయుడు తన ప్రసంగంలో, ఇటీవల పరిస్థితి గూర్చి ముఖ్యమంత్రికి తెలియజేసి తగిన సహాయం అందేలాగున కృషి చేస్తానన్నాడు.

ఇటీవల పరిస్థితులు తీవ్రం కాకుండా జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు గూర్చి కలెక్టర్ శ్రీ కె.ఆర్.పరమహంస వివరించారు. (క)

తిరువళ్లువర్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్
పల్లవన్‌శాలై, మద్రాసు-600 002.
(తమిళనాడు ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
టెండరు-కం-అక్షన్ నోటీసు

రన్నింగు కండిషనులో గల లేలాండ్ వైకింగ్ బస్సులు, స్క్రాపుట్ల పనికిరాని మరియు వినియోగించబడిన స్టోర్సు బదులు, స్క్రాప్స్ మరియు పనికిరాని స్టైర్లను క్రింద తెలిపిన ప్రదేశములలో వేలము వేయబడును.

క్రమ నెం.	వివరం	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేది, సమయం	టెండరు ఈ క్రింది వారికి పంపాలి	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది
1	2	3	4	5	6
1.	బస్సులు మరియు స్క్రాపుట్లు	ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు, తారామణి మద్రాసు-113	17-8-87 ఉదయం 10-30గం.	డిప్యూటీ మేనేజర్(మెటీరియల్స్) టిటిసి లిమిటెడ్, పల్లవన్‌శాలై, మద్రాస్-600 002	14-8-87 సా.4.00గం. లోపు
2.	స్క్రాప్ సామగ్రి	టి. టి. సి. లిమిటెడ్ నాగర్‌కోయిల్ డిపో	19.8.87 ఉ.10-30గం.	డ్రాంచి మేనేజర్ టిటిసి లిమిటెడ్ నాగర్‌కోయిల్ డిపో	18-8-87 సా.4.00గం లోపు
3.	బస్సులు	సెంట్రల్ వర్క్‌షాపు, టిటిసి లిమిటెడ్, కొత్తపట్టు తిరువన్నా-23	20-8-87

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవరయప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుటనికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

శ్రీ చవుదరి ఇబ్బందులు

గుజరాత్ విధాన్ సభలో కాంగ్రెసు-ఐకి 140 స్థానాలు ఉన్నాయి. మొత్తం స్థానాల సంఖ్య 182 కాబట్టి ఈ రాజకీయ పక్షానికి మంచి మెజారిటీ ఉన్నట్లు తెలుస్తూనే ఉన్నది కాని ముఖ్యమంత్రి శ్రీ అమర్‌సింహ చవుదరి పరిస్థితి ఏమీ బాగాలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కొంతదాకా అయన కష్టాలకి గుజరాత్‌లోని కాంగ్రెసు-ఐ వర్గాలలో కొనసాగే కలహాలే కారణం అయితే చాలా వరకు శ్రీ చవుదరి కాంగ్రెసు-ఐ "అధిష్ఠానవర్గం" వారు చేసే పెత్తనాల వలననే బాధ పడుతున్నట్టు చెప్పబడుతూ ఉంటుంది. ఇందులో ఆశ్చర్యపడవలసినది ఏమీ లేదు. శ్రీమతి ఇందిరా గాంధీ హయాములో ఎవరూ నిలకడగా ఉండలేకపోయేవారు. ఆమె ప్రతిపక్షాల వారినే కాకుండా తమ పార్టీకి చెందిన వారిని సయితం తరచు తొలగిస్తూ ఉండేవారు. ప్రస్తుతం ఆమె కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధీ తమ స్వంత ఇబ్బందులని పరిష్కరించటంలో మునిగి ఉన్నారు. అందుచేత శ్రీ చవుదరి వంటి వారికి తెరవిగా ఉండే అవకాశాలు ఉంటాయి కాని ఆయనకి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ మాధవ్‌సింగ్ సోలాంకి రెచ్చగొట్టిన కుల విభేదాలు శ్రీ చవుదరికి అపాయకరంగా తయారయినట్లు తెలుస్తోంది.

క్షత్రియులు, హరిజనులు, ఆదివాసులు, ముసల్మానుల వోటులు అధికంగా కాంగ్రెసు-ఐ పార్టీకే పడేరోజులు పోతున్నాయిట. పటేల్ కులంవారూ, మధ్యతరగతి వారూ ముఖ్యమంత్రి శ్రీ చవుదరికి ఊపిరి ఆడకుండా చేస్తున్నారని ప్రతీతి. దీనికితోడు కొత్తఢిల్లీ నుంచి వచ్చే ఆదేశాలు అయనని మరింత ఇరకాటంలో పెడుతున్నాయిట. ముఖ్యమంత్రి గిరిజన వర్గానికి చెందినవారు. ఇటువంటి వారికి "అగ్ర" వర్ణాలకి చెందిన వారికి ఉండే పలుకుబడి ఉండకపోవటం సహజం. ఇటీవలి కాలంలో చెలరేగిన మతకలహాల ఫలితంగా మహమ్మదీయులు కాంగ్రెసు-ఐకి దూరం అవటం మొదలు పెడితే కొన్ని కులాలకి చెందినవారు భారతీయ జనతా పార్టీ వయిపు మొగ్గు చూపిస్తున్నారుట. చివరికి శ్రీ చవుదరికి మిగిలే బాసట చాలా తక్కువగా కనపడుతోందిట. 1990లో ఎన్నికలు జరగవలసి ఉన్నది. అప్పటికయినా గుజరాత్ కాంగ్రెసు-ఐ వర్గాలు కొట్లాడుకోవటం ఆపుతాయా? అసలు అంతదాకా శ్రీచవుదరి నిలబడగలరా? గుజరాత్‌లో రూడా ఓడిపోతే కాంగ్రెసు-ఐ లేదా శ్రీ రాజీవ్‌గాంధీ గతి ఏమిటి?

ఎందుకీ తంతు

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడెల్లా రాష్ట్రాలు కేంద్రం సహాయం అర్థించటంలో విశేషమేమీ లేదు. కేంద్రం అందజేసే సహాయం మాత్రం రాష్ట్రాలు కోరిన దానిలో పదవ వంతు కంటే ఎక్కువ ఉండటంలేదు. ప్రతిసారి ఇలాగే జరుగుతున్నా ఎప్పటికప్పుడు రాష్ట్రాలు పెద్ద మొత్తాలు కోరుతూ ఉండటం, కేంద్రం మామూలు ప్రకారం కోత విధిస్తూ ఉండటం అంతా ఒక తంతుగా తయారైంది. ఆర్థిక వనరులు తక్కువే కాబట్టి తమకు అమ్మై సహాయ కార్యక్రమాలను నిర్వహించే స్తోమతు వాటికి ఉండనిమాట నిజమే అయినప్పటికీ, రాష్ట్రాలు సహాయం కోరేప్పుడు కేంద్రప్రభుత్వ వనరులకు సైతం ఒక పరిమితి ఉంటుందన్న సంగతి విస్మరిస్తున్నట్లు తోస్తుంది. ఇది కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల విషయంలోను ఎంత నిజమో కాంగ్రెసుపార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల లోనూ అంతే నిజం.

ఋతుపవనాలు విఫలం కావటంతో కేంద్రానికి మళ్ళీ విజ్ఞాపనలు రావటం మొదలైంది. అప్పుడే మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు మొత్తం రు. 440 కోట్లు సహాయం అర్థించాయి. తమిళనాడు కూడా వినతి పత్రం సమర్పించింది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా దుర్భిక్ష నివారణ చర్యలకు సహాయం కోరుతూ త్వరలోనే నివేదికలు పంపుకోవచ్చు. పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, అరుణాచలప్రదేశ్ వరద దెబ్బ వల్ల కలిగిన నష్టాన్ని తట్టుకునేందుకు కేంద్ర సహాయం అర్థిస్తాయి. ఈవిధంగా అనావృష్టి, అతివృష్టి పీడితరాష్ట్రాలు కోరే సహాయం మొత్తం రు. 4000 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయబడుతోంది. మామూలు ప్రకారం కేంద్రం లభింపజేసే సహాయం ఇందులో పదవవంతు అనగా సుమారు రు. 400 కోట్లు ఉంటుందని అనుకోవచ్చు. ఎనిమిదవ ఆర్థిక సంఘం సిఫార్సుల ననుసరించి దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు కేంద్రం సమకూర్చే సహాయం నిజానికి అప్పే గాని సహాయం గాదు. ప్రణాళిక పెట్టుబడిలో భాగంగా రాష్ట్రాలకు ఋణాలు మంజూరు అవుతాయి. వరదల విషయంలో అట్లాకాక కేంద్రం ఇచ్చే మొత్తాలు గ్రాంట్లుగా లభిస్తాయి. ఇది చిత్రంగా తోచకమానదు. ఏదిఏమైనా రాష్ట్రాలు ఏదో ప్రచారం కోసంకాక వాస్తవిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సహాయం కోరటం మంచిది.

ఆకాశాన్నంటే ధరలు...మీదపడికొనే జనులు—ఏమి ఈ భారతం! ఫొటో: మొదిని అప్పారావు

మిన్నాయితిన్నా సరాయి ధరలిచ్చి

(గత సంచిక తరువాయి)

దివంగత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చినపుడు 1980 ఏప్రిల్ 1న చేనేత అభివృద్ధి కార్యక్రమాలు, అభివాదులలో సమీక్షించి, ముఖ్యంగా చేనేత వారికి స్థిరమైనరేట్లకు నూలు సరఫరా చేయుటకు జాతీయస్థాయిలో "చేనేత పారిశ్రామిక కార్పొరేషన్"ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసినదని ప్రకటించింది. ప్రధానిగా వచ్చిన పక్షం రోజులలోనే చేసిన యీ ప్రకటనకు చేనేత కార్మికులు సంతోషించారు. కాని పరిణామ శూన్యం, యిక మన శ్రీ రాజీవ్ ప్రభుత్వం, కంప్యూటర్సు, ఎంట్రిని నిన్న యుగంలోనికి వెళ్ళిపోతున్నారు. దీనివలన వారికి నిరుద్యోగం పెరుగుతున్నదనేది తెలియడం లేదు. నూతన జవుళి విధానం ప్రవేశపెట్టి పురస్కరించుకుని రాయితీలు కల్పిస్తూ ప్రోత్సాహమిచ్చారు. 84 జూన్ 17న నూలు చౌకగా లభ్యమయ్యేందుకు రాష్ట్రాలలో నూలు డిపోలను ఏర్పాటు చేస్తామని, అందుకు ప్రతిపాదనలు పంపమని రాష్ట్రాలను కోరామని ప్రకటించారు. కాని ఎక్కడచేసిన గొంగళి అక్కడే వుంది. 1985 జూలై 1న చేనేత పారిశ్రామికులకు సరసమైన ధరలకు నూలు దొరుకుతుంది. రంగులు, రసాయనాలు అందజేసేందుకు దేశవ్యాప్తంగా "నూలు బ్యాంకులను" ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో 3 కోయంబత్తూరు, అర్కోనం, నాగపూరులలో ఏర్పాటు చేశామని చెప్పారు.

1985 జూన్26నహైదరాబాద్‌లో జరిగిన దక్షిణ భారత చౌకి మిల్లుల సదస్సులో శ్రీ రామారావుగారు మాట్లాడుతూ, చేనేత పరిశ్రమను పూర్తిగా అదుకొనుటకు, సబ్సిడీ ప్రాతిపదికగా చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా చేస్తామని చెప్పారు. యిలా చెప్పిన పెద్ద మనిషి ది 1-7-85 నుండి నూలు, పాలిస్టరులపై 4% అమ్మకం పన్ను చేశారు. దీని వలన 10 కోట్ల ఆదాయం వస్తున్నది. తన ఇష్టం రేకుండా కేంద్ర మే, నూలు సబ్సిడీ రేట్లకు యిస్తామంటే, నూలు డిపోలు ఏర్పాటు చేస్తామని చెపితే, తనకేమీ ఉపయోగంలేదని పట్టించుకోలేదు. యిలా విపరీతంగా నూలు రేట్లు పెరిగిపోతూ వుంటే నోరు మెదపలేదు.

యిలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమ మీద మొసలి కన్నీరు వదులుతూ, యిర్దరు కలసి, నూలు, రంగు, రసాయనములపై ఎక్సైజ్ డ్యూటీ, సేల్సు టాక్సులలో మొత్తం 41.5 శాతం పన్నులు వేస్తున్నవి. కేంద్రం ఏటా ఎగుమతి చేస్తున్న 5 లక్షల బేళ్ళ ప్రత్తికి లోపుగా నూలు కూడా ఎగుమతి చేయాలని నిర్ణయించిందని, 1985 డిశంబరు 19న జవుళి శాఖ మంత్రి శ్రీ దర్షిద్ ఆలం ఖాన్ చెప్పారు. ఆ నిర్ణయ ప్రకారమే, 1986 నుండి, ఎగుమతులు ప్రారంభిస్తూ, యీ 1987 ప్రారంభం నుండి ఆ ఎగుమతులు పెంపొందించింది. తత్ఫలితంగా, అప్పటి నుండి నూలు ధరలు పెరుగుతూ వచ్చినవి. యిప్పుడు ఆకాశమునకంటుచున్నవి. 40 నెంబరు నూలు దొరికే పరిస్థితి కానరావటంలేదు. 1979 ఏప్రియల్ నుండి ఆ సంవత్సరాంతం వరకు నూలు ధరలు పెరిగినవి అప్పుడు వీటిని అరికట్టాలని కేంద్రం, 1978 అక్టోబరు నాటి రేట్లకే నూలు మిల్లులు విక్రయించాలని ఆదేశించింది. కాని ఖాతరు చేసినవారు లేరు. ప్రభుత్వమూ చర్య తీసుకోలేదు. యింకా అ అక్టోబరునాటి రేట్లు కంటె అధికంగా పెరిగినవి. అసలు సూర్యాస్తులోనే నూలు దొరకుట దుర్లభమయింది. 1979 ఆగస్టు నాటికి 40 నెం. పేట్టె రు. 135లు, 60 నెం. రు. 200లు వరకు పెరిగింది, యిదే అపుడు, ఎన్నడూ చూడలేదని వాపోయాము. యిపుడు 40 నెం. రు. 270లు అంటే ఏమిటో, ఎంత దారుణమో యూహించండి. యింకా పెరుగుదలనే అంటున్నాడు.

తక్షణ సహాయాలు: 1) ప్రభుత్వం చేనేత సంఘాల కవసరమైన నూలును 1986 ఆగస్టులో యున్న రేట్లకు యిస్తుందా. 2) విదేశాలకు చేస్తున్న నూలు ఎగుమతులను వెంటనే ఆపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాలు మిల్లుల నుండి కాంట్రాక్టు పద్ధతిపై రాష్ట్రానికవసరమైన నూలును కొంటూ వాటిపై సబ్సిడీ యిచ్చి చేనేత పారిశ్రామికులకు అందజేయాలి. యిది ప్రభుత్వం త్రికరణ శుద్ధిగ చేసినపుడే చేనేత వారికి రక్షణ గట్టుతుంది. కానిచో కేంద్రప్రభుత్వ రాజగోపాలాచారి చెప్పినట్లు, చేనేత వారు తండ్రిలేని బిడ్డలుగనే ఉండిపోతారు. కాని ప్రజలు, ప్రభుత్వం, యీ చేనేత పరిశ్రమ ఎన్నో శతాబ్దాలు పరిశ్రమను పరిశీలిస్తే, కాలచక్రంలో, ఎరక్రోలాజులు, మహారాజులు, చక్రవర్తులు గడించినా, దీనికి ఎన్ని కష్టములు వస్తున్నా, చాలక బ్రతికియున్నదని, యిక దీనికి మరణం లేదనే సత్య సత్యాన్ని పూర్తిగా గ్రహించారు.

(అయిపోయింది)

రామనాథం జగన్మోహనరావు

నిత్యభారతం



ఇన్నాళ్ళూ సలహాలిచ్చేవారు
ఇప్పుడు మంత్రయ్యారు
ఫలితాలు రాబట్టే సారు!

ప్రణబ్‌ని పడగొట్టారట
బచన్‌ని ఊడగొట్టారట
రాజీవుడి ఆంతరంగికుడట
రాయబారాలలో అసాధ్యుడట!

అంతా నవ్వంగా ఉంటే
అనుకొనేదేముంది భయ్యా
అధికారం చిక్కినప్పుడే కదా
అసలు రంగు తెలిసే దయ్యా!

-శ్రీరమేశ

లేఖలు

కృతజ్ఞతలు

ఆర్యా, మొదటి వార్డులో సయ్యద్ పేటలో మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన కౌన్సిలర్ శ్రీ చంద్రయ్య జులై నెలాఖరున కొళాయి వేసినందుకు వీధిలోని ఒక ఓటుగా అంధ్రపత్రిక ద్వారా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. వాటరు టాంక్ విషయములో మరియు మురికి కాలువం విషయములోకూడా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను,

,ఆర్. అబ్దుల్ వాహిద్ 1/504 ధర్‌పేట, అదోని -518301

విప్లవాభినందనలు

ఆర్యా, సి.పి.ఐ. ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా తలపెట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా సి.పి.ఎం. లోను, ఇతర సెక్యులర్ పార్టీలలోను కలసి ప్రజలను సైతన్యపరచం చేయాలనుకోవడం హర్షించవలసిన విషయం. ఈ విషయమై సి.పి.ఐ. తీసుకున్న నిర్ణయం ఆ పార్టీ రాజకీయ అవగాహనను సూచిస్తోంది. భారత కమ్యూనిస్టు పార్టీ ఇతర వామపక్ష పార్టీలతో చర్చించవలసినందుకు ఆ పార్టీకి నా విప్లవాభినందనలు.

బి. సుబ్రహ్మణ్, 2-6-5. శివరావు పేట, భీమవరం - 534 202.

సంగీతవిద్వాంసుల కు....

ఆర్యా, నాదర్శ "సంగీత సాంప్రదాయ ప్రవర్తిని" అనుపు ప్రసిద్ధసంగీత గ్రంథము 3 భాగములు కలవు. దీని రచయిత ప్రా॥ శ్రీ. ముస్తఫ్పాషా దీక్షితులు గారు. సంగీత విద్వాంసులకు మాత్రమే ఈ గ్రంథము చక్కని ప్రాముఖ్యత తెలియును. ప్రస్తుతము అ గ్రంథమును సంగీత కుటుంబములకు చెందిన వారికెవరికైనా ఎంతలాభపేక్ష లేకుండా అందచేయగలవాడను. ఆసక్తిగలవారు సంప్రదించి తీసుకొనుగలరు.

కోచూరి వెంకట్రావు, నీలా గాయకులు లేంగి (వి. గో.)

విజ్ఞప్తి

ఆర్యా, గుంటూరు బస్ స్టేషన్‌లో విజయవాడ ప్లాట్‌ఫారం మీద 4-8-87వ తేదీ సాయంకాలం 3-30 ని॥లకు నా ఎర్రని ఎయిర్ బ్యాగ్ పొరపాటునో, లేక కావాలనో ఎవరో తీసుకొని పోయినారు. అందులో 2 ప్యాంట్లు, 3 షర్టులు, 25 మాలు రొక్కం ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా నా బి. ఎ. సర్టిఫికెట్స్ (ప్రొవిజనల్) ఎస్. ఎస్. సి, మాట్రిక్యులేషన్, మరియు అరు మాట్రిక్యులేషన్లు, ఎస్. ఎస్. ఎస్. సర్టిఫికెట్స్, టి. సి, సి, సి, టిసి, సి, వగైరా సర్టిఫికెట్స్ ఉన్నవి. ఇవి నా భవిష్యత్‌కు చాలా ముఖ్యమైనవి. కనుక ఇవి దొరికిన వారు మిగిలిన వాటిని ఉంచుకొన్నా, సర్టిఫికెట్స్ వగైరాలను ఒక కవరులో పెట్టి తపాలా బస్సులకు వి. పి.గా పంపించి చిరునామా పంపినచో ఎల్లవేళలా కృతజ్ఞుడుగా ఉండగలను.

వి. నరసింహమూర్తి, డా॥ కె. వి. కె. సంస్కృత కళాశాల, అరవర్ పేట 3/3, గుంటూరు-522 002

దీపాలు

ఆర్యా, సత్యనారాయణపురంలోని కొన్ని వీధులలోరోడ్లందు వీధిదీపాలు వెలుగుట లేదు. దీని వలన రోడ్డు ప్రమాదములు, చీకటిగా ఉండుట వలన దొంగతనములు ఎక్కువగా జరుగుట అవకాశం కలదు.

జి. లక్ష్మీపరావు, సైబ్రవీధి, సత్యనారాయణపురం, విజయవాడ.

కొత్తవి చూపాలి

ఆర్యా, టి.వి.లో చాలాపాత చిత్రాలు ప్రదర్శిస్తున్నారు. ప్రేక్షకులు చాలా విసుగు, చిరాకు కల్గిస్తోంది. ప్రతి శని వారం కొత్త చిత్రాలు ప్రదర్శిస్తే బాగా బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఎం. శాస్త్రి, ఎం.వి.ఆర్ జలవిహార్ మోదుపూడు - (గుంటూరు).

సంక్షోభంలో సంగ్మా

మేఘాలయకి ముఖ్యమంత్రిగా ఉంటున్న శ్రీ విలియమ్‌సన్ సంగ్మా ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు.

విదేశీయులచేతన ఎక్కువ కావడంతో స్థానికులు చేపడుతున్న నిరసన ఉద్యమాలు రోజురోజుకు బలాన్ని పుంజుకొంటున్నాయి. ఈ విషయంలో శ్రీ సంగ్మా ప్రభుత్వం ఏ విధమైన చర్యలూ తీసుకోవడంలేదని ఖాసీ స్టూడెంట్స్ యూనియన్ నాయకుడు శ్రీ బిల్ లింద విమర్శిస్తున్నాడు. దాగా చెనుకలకి ఉన్న చిన్న రాష్ట్రం మేఘాలయ అని అందులో 4 లక్షలమంది విదేశీయులు వచ్చి చేరితే స్థానికుల గతి ఏమిటని ప్రశ్నిస్తున్నాడు.

నిర్ణయాలతీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలు ఉద్యమాలు నడుపుతారని శ్రీ లింద చెబుతూ రమకోర్కెలు సాధించేవరకు విశ్రమించేది లేదని స్పష్టం చేస్తున్నాడు.

శ్రీ సంగ్మా కర్ఫ్యూలు విధించి పోలీసు బలగాన్ని ప్రయోగించి అసమసరంగా ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని కలిగిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి.బి. లింద ఆరోపిస్తున్నాడు. అవినీతికి మారుపేరు శ్రీ సంగ్మా అంటున్నాడు.

అయితే శ్రీ సంగ్మా మాత్రం తమ ప్రభుత్వం ఎన్నో చర్యలను తీసుకొంటోందని శ్రీ రాజీవ్‌గాంధీకి తమపట్ల ఎంతో విశ్వాసముందని చెబుతున్నాడు.

- వంశీకృష్ణ

జైవీసరియల్ ప్రేమమందిరం

పెదపూడి రాజ్యలక్ష్మిదేవి

[గత సంచిక తరువాయి]

10 "రాత్రి బందికి వెళ్ళిపోవాలి."

"ఇదేం వెళ్ళిపోవాలా...? మాలో ఒకరోజు వుండి వెళ్ళు." ఆత్రంగా అంది రజని.

"ఎక్స్యూజ్-మీ రజనీ...! వైంలేదు. చాలా పనులున్నాయి. తరచారికి నన్నాదిరేదు. తరచూ రెప్పుడైనా యిటు వచ్చినప్పుడు మీ ఆతిథ్యాన్ని తప్పకుండా స్వీకరిస్తాను."

"ఏమిటో రవీంద్రా... చాలాకాలం తరువాత కలుసుకున్నాం. ఒక్క రోజేనా మాలో సరదాగా గడుపుతావనుకుంటే వెంటనే వెళ్ళిపోవాలంటున్నావు." నిరుత్సాహంగా అంది రజని.

"ఏంచెయ్యను రజనీ... నాకూ వుండాలనే వుంది. కాని- అక్కడ ఎన్నో పనులు నాకోసం ఎదురుచూస్తున్నాయి. ఇంకో గంటన్నర మైముంది. నువ్వు చెప్పదలుచుకున్న కబుర్లన్నీ గబగబా చెప్పేసేయి... వింటాను. సరేనా...?" అంటూ నవ్వేసు రవీంద్ర.

అమాయకంగా వ్రస్పష్టంగానూ నవ్వు.

రజనికూడా జత కలిసింది.

రమేష్‌కి కూడా నవ్వుకి తప్పలేదు.

రవీంద్ర చేతనున్న వాచీ చూసుకొని "అన్నా... అప్పుడే ఎనిమిదై పోయిందే...!" అన్నాడు. "మరి నే వెళ్ళొస్తా. హోటల్లో భోజనంచేసి స్టేషనుకి వెళ్ళేటప్పటికి టైమవుతుంది."

"అయితే మన. ముగ్గురం హోటలుకి వెళదాం- నిన్నలా పంపించి మేమిలా వెళతాం." అంది రజని.

"మంచిదాయం- పదండి..." అన్నాడు రవీంద్ర నవ్వుతూ రమేష్‌తో.

"ఏమండీ... రవీంద్రకి మన ఎడ్రస్సు రాసివ్వండి. తరచూరాస్తినప్పుడు తప్పకుండా మా యింటికి రావాలి." అంది రజని లేస్తూ చూస్తూ.

"అవశ్యం..." అన్నాడు రవీంద్ర నవ్వుతూ.

"జేబులోంచి తెల్లకాగితం చెమ్ము పైకితీసి డ్యాబుపైటు వెలుగులో తన ఎడ్రసు రాసి యిచ్చాడు రమేష్.

"థ్యాంక్స్..." అన్నాడు రవీంద్ర- కాగితం అందుకుని మడిచి జేబులో పెట్టుకుంటూ. "తరచూరు వస్తినప్పుడు మీయింటికి వచ్చితంగా వస్తాను."

ముగ్గురూ చేతి బట్టలకండుకున్న లుగుపడు దుబుపుకుని నడవసాగారు.

[ఇంకావుంది]

తెలుగు సర్గ - 43

తత్పైవం ధాషిరం ప్రత్యా రాఘవః
సహోత్తరమర్
ఉవాచ సుమ్యావ స్వర్వాన్ రక్షమే
తస్మాదుంటుబాడు 21

ఇలా భద్రము చెప్పినది విని రాముడు భరింపలేని బాధకి చుట్టుపన్నట్టు అయిపోయారు. తనకి సన్నిహితులుగా ఉండేవన్నవారి సందర్భ అలాగేమాని అన్నారు.

నన్ను ఇలా అనుకుంటున్నారా? నా ప్రజలు! ఎలా అనగలిగారు?

సర్వేరు జీవసా సామా మనాత్మ
ప్రయ్యాయ
ప్రత్యాయా రాఘవుండేనం

ఉత్తరకాండ
యామినీల వద్దనాథ్యాను

నివసించిన సంగతి 22

అందరూ తలలు వంచి నేలవైపు ప్రారి నడుస్తుండటం. నేనే రాముణ్ణి చూశారు. నడుచుకోలేకున్న ఆ రాముణ్ణి అలాగాని ఎవరు మారారా! అలా అని ఉంటారు. సందేహం లేదు. అని ఉంటారు. అని మెల్లమెల్లగా అనేశారు భద్రుడి మాటలు సాక్ష్యంచెప్తూ ఇలా పరిచినట్టు.

ప్రజల్లారు వాక్యం వారుకోర్కా
సర్వేషాం సుమనోనిలం

మనస్సుయాయాన తజా పదుస్యాన్
శత్రుసూదనః 23

అందరూ మంత్రులుగా ఒకేమాట అనగా విన్నాను శత్రుంజయుడు రాముడు. సరేమీ అనలేదు. సరే యాత్రాదికి వెళ్ళండి-అని ఆ సమయాన్ని పంపించారు.

ఇది 43- సర్గ

(సశేషం)









అందరికీ న్యాయం

కాంట్రాక్ట్ లేబర్ చట్టం

కాంట్రాక్ట్ లేబర్ చట్టం 1970లో అమలులోకి వచ్చింది. ఈ చట్టం భారతదేశమంతా వర్తిస్తుంది. ఈ చట్టప్రకారం ఏ సంస్థలోనైనా 20 కాని అంతకన్నా ఎక్కువకాని కార్మికులున్నచో వారు గత 12 నెలల్లో ఏ ఒకరోజైనా పని చేసినచో వారు కాంట్రాక్టు లేబర్ అనబడుతుంది. వర్తిస్తుంది. అదే విధంగా 20 వారి అంతకన్నా ఎక్కువవారి కార్మికులను ఉద్యోగంలో ఉంచుకున్నవారు కాంట్రాక్టరును కూడా ఇది వర్తిస్తుంది. ఇరువర్గాలకు ఏప్పుడో ఒకప్పుడు విడో పని చేసినప్పుడు లేదా కార్మికులు పనిచేసే సంస్థ తాత్కాలికంగా తన్నివేయవలసినపుడు ఈ చట్టం వర్తించదు. ఐతే కార్మికులు చేసే పనిలో అప్పుడప్పుడు విరామం వచ్చినప్పటికి లేదా అటువంటి పని దురువుల బట్టి నడిచిన అటువంటి పనిని తాత్కాలికమైన పనిగా భావించాడు. ఈ చట్టపరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న పారిశ్రామిక సంస్థలకు లేదా రైల్వే కంటోన్మెంట్ బోర్డు, చమురు గనులు మూడు క్షేత్రాలు మొదలైన వాటికి సంబంధించిన సంస్థలకు బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కూడా ఈ చట్టం వర్తిస్తుంది.

ఈ చట్టం పరిధిలో కేంద్ర సలహా కాంట్రాక్ట్ లేబర్ బోర్డు ఏర్పాటు చెయ్యవచ్చును. ఆ సంస్థ కేంద్రప్రభుత్వానికి తత్సంబంధిత పరిపాలన సలహాలు ఇవ్వగలదు. ఈ కేంద్రపు బోర్డులో కేంద్ర ప్రభుత్వం నియమించే చైర్మన్ ప్రధాన లేబర్ కమీషనర్. ఏడుకు తగ్గని 11కు మించని సభ్యులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సలహా కాంట్రాక్ట్ లేబర్ బోర్డు కూడా ఏర్పాటు చెయ్యవచ్చు. ఈ కమిటీలో కూడా ఇదే విధమైన సభ్యత్వం ఉన్నా 9 మంది సభ్యులు తక్కువ కాకుండా ఉండాలి. కేంద్ర బోర్డు కాని రాష్ట్ర బోర్డు కాని నియమించిన కమిటీలు కూడా కాంట్రాక్ట్ లేబర్ సంక్షేమానికి ఏర్పాటు చెయ్యవచ్చు. ఈ చట్టం క్రింద కాంట్రాక్టర్లు పారిశ్రామిక సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనుచితంగా రిజిస్టరైన సంస్థలను రిజిస్ట్రేషన్ తర్వాత రద్దు చెయ్యవచ్చును. కొన్ని కొన్ని పారిశ్రామిక సంస్థల్లో పరిస్థితులు బట్టి కాంట్రాక్టు నిషేధించవచ్చును. ముఖ్యంగా పరిశ్రమలో సంబంధి పద్ధతి ముఖ్యమైన తాత్కాలికమా అన్న విషయం మీద అటువంటి నిషేధం ఆధారపడి ఉంటుంది. అదే విధంగా ఆ సంస్థలో పనిచేసే కార్మికులకు శాశ్వత స్థానమందా లేదా అనే విషయం పరిశీలించబడింది. ఈ చట్టపరిధిలో లైసెన్సింగ్ అధికారులుకూడా నియమించబడతారు. వారు పారిశ్రామిక సంస్థలకు లైసెన్సులు జారీచేస్తారు. అవసరాన్నిబట్టి ఈ లైసెన్సులు రద్దు చెయ్యవచ్చు. లేదా సవరణకూడా చెయ్యవచ్చు. ఈ చట్టం కాంటీన్లకు విశ్రాంతి సంస్థలకు కూడా అన్వయిస్తుంది. ఈ సంస్థల్లో కాంట్రాక్టు లేబరు ముఖ్యంగా త్రాగే నీరు మంచినీటి సౌకర్యం పాయఖానాలు, మూత్రశాలల సౌకర్యం, ప్రథమిక సౌకర్యాలు ఏర్పాటుచెయ్యాలి. అదేవిధంగా ప్రథమ చికిత్స సదుపాయాలు కూడా ఏర్పాటు కావాలి. కార్మికులకు ఇచ్చే జీతాలకు బాధ్యత కంట్రాక్టరుదే. ఒకవేళ కంట్రాక్టరుజీతాలు చెల్లించనిచో ఆ బాధ్యత ప్రధానయజమానిపైనపడుతుంది.

ఈ చట్టంక్రింద పర్యవేక్షణచేసే ఇన్స్పెక్టర్లను ఉద్యోగరీత్యా ఆటంక పరచినచో జైలుశిక్ష 3 నెలలు, లేదా రు. 500/- జుర్మానాకూడా విధించబడును. ఇన్స్పెక్టర్లు అడిగినపుడు రికార్డులన్ని తనిఖీకై చూపించాలి.

-పోతురూచి సాంబశివరావు

"న్యాయానికి సంకెళ్ళు"లో అర్జున్, రాధిక

పన్నులు చెల్లించని పారిశ్రామిక వేత్తలు

సూర్యాపేట, ఆగస్టు 12 : సూర్యాపేట మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి బాగ్గా లేదని, పారిశ్రామిక వాడలోని పారిశ్రామిక వేత్తలు పన్నులు చెల్లించలేదని మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ లావుళ్ల లక్ష్మీకాంతారావు తెలియ చేశారు.

సూర్యాపేట రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. వర్షం పడిన రోజున నడుచుటకు ప్రజలు కష్టపడుతున్నారు. ముఖ్యమైన నీడులో రోడ్లు గుంటలు పడి బురద నిలిచి వాహనాలు రాకపోకలు వల్ల బురద చల్లి ప్రక్కన నడిచే వారి బట్టలు పాడు చేస్తున్నాయి. ఇక నందు ఉన్నట్టి సంగతి చెప్పనక్కర్లేదు. వర్షం పడితే బురద తప్ప మరొకటి కనిపించదు. దానికితోడు వ్యాపరస్థులు తమ్ముళ్ళ కవాని పనులు చేసేందుకు తిరిగినవారు పనులు దాటిన పని ప్రారంభ చేయకుండా రోడ్డుపక్కగా పుట్టిరోడ్డు పడి ప్రజలు నడుచుట, ఇండ్లకుబోవుటకు ఇబ్బందిపడుతున్నారు. పన్నులు లేనందున క్రొత్తదారు ఈ విషయం తెలుసుకోలేక ఆగోడంలో తమ వాహనాలు (స్కూటర్లు, సైకిళ్ళు)తో వస్తారు. దుమరిపాడు, పనిపాడు అనేపులు పడి చెబ్బలు తగిలించుకున్నారు.

ఇక్కడ మున్సిపాలిటీవారి కుళాయిలు పాడయిపోయి త్రాగేనీరుకు ఇబ్బందిపడుతున్నారు.

మరికికాలువలు సకాలంలో తీయక పోవడంవల్ల వెడువాసనలో ప్రజలు కష్టపడుతున్నారు. గతంలో రోజు విడత రోజు మురికి కాలువలు శుభ్రపరిచేవారు, ఇప్పుడు కనీసం వారం, పదిరోజులకు ఒక పర్యాయం కూడా మురికి కాలువలను మున్సిపాలిటీవారు శుభ్రపరచడం లేదు.

స్పెషల్ ఆఫీసరు ఉన్న కాలములో జనం సమృద్ధిగావున్న రోడ్లలో దద్దాదుకాణాలను తొలగించారు. కాని ఎన్నికలు జరిగిన తర్వాత ఇప్పుడు క్రొత్తగా అలంకాయదారీకు, శంకర్ విలాస్ (మేయిన్‌రోడ్లు) ప్రాంతాలలో కొన్ని దద్దాదుకాణాలు వెలసినవి. ఈ విషయంపై అధికారులు పట్టించుకోవడం లేదని మున్సిపల్‌చైర్మన్ జవాబిచ్చారు. ఈ విధులలో జనం, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు జరుగవచ్చును. వీధిదీపాలు సరిగ్గా వేలుగక పోవడం ఏర్పాట్లని, పోస్టాఫీసు దగ్గర చెత్తకుప్పలు ప్రాంతాలలో కొన్ని దద్దాదుకాణాలు వెలసినవి. ఇక్కడ కొత్త పన్నుపాయి వలన ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు.

పండులు విపరీతంగా సంచరిస్తున్నా మున్సిపాలిటీ పట్టించుకోదు. ఈ విషయాలు ఎప్పటికప్పుడు తెలియచేసినా మున్సిపాలిటీవారు మౌనంవహిస్తున్నారు. ప్రజలు మున్సిపాలిటీ పనితీరుపట్ల తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారు.

కాంగ్రెసులో చేరిక

సూర్యాపేటలో 18వ వార్డులో ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొంపెల్లి లక్ష్మయ్య కాంగ్రెసుపార్టీలో చేరినట్లు సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ కట్టూరి గన్నారెడ్డి తెలియచేశారు.

ఋణాల మంజూరు

నిర్మల్, ఆగస్టు 12 : నిర్మల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారు 1986 జనవరి నుండి ఇప్పటివరకు దాదాపు 400 మందికి కొత్తగా రుణాలు రు. 27 లక్షల మేరకు అందించారని వీటిలోఅధికశాతం ఎస్.సి., బి.సి. సైనారిటీలవంటి బడుగువర్గాలకి యిచ్చారని, కేవలం 3 లక్షల రూపాయలు మాత్రమే బడావ్యాపారస్థులకు యిచ్చామని నిర్మల్ యస్.బి. హెడ్. మేనేజర్ శ్రీ ఎమ్. శివరామయ్య తెలిపారు.

అతిసార వ్యాధితో ఏడుగురి మృతి

ఆలూరు, ఆగస్టు 12 : కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోనికామినిహోలు, దొంతాపురం పంచాయతీ ప్రాథమిక పాఠశాల గ్రామాల్లో ఇటీవల అతిసారవ్యాధి వల్ల 7 మంది మృతి చెందారు. గ్రామంలో నీటి కాలుష్యం వల్ల అతిసార వ్యాధి సోకగా వారు మృతి చెందారని వైద్యులు తెలిపారు. ఒప్పగిరి హోలూరిల్లి అప్పగిరి మండల ఆరోగ్య కేంద్రాలలో రోజు అతిసార వ్యాధిగ్రస్తులకు చికిత్స చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్లు తెలిపారు.

వ్యాధి నిరోధానికి ముందు జాగ్రత్త చర్యగా బ్లీచింగ్, క్లోరినేషన్ కార్యక్రమం చేసుకు సమర్థవంతమైనదే చర్యలు తీసుకుంటున్నామని వారు చెప్పారు. గ్రామ సర్పంచులు నీటి కాలుష్య నివారణకు స్లీచింగ్ పౌడరు చల్లడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలనివారుచెప్పారు. మండలాల్లోని అన్ని గ్రామాల్లో దావుల్లో క్లోరినేషన్ చేయటం ద్వారా వ్యాధి నిరోధానికి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అతిసారవ్యాధిగ్రస్తులకు సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో ఆరోగ్య కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నందుకు తాలూకా హెల్త్ వైద్య సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్.తి. నారాయణరావు అభినందించారు. హెల్త్ వైద్యకు 20 నెలల నుంచి ఉపకార వేతనం అందటం తదనిమిత్తాలాటి కిట్టు పరిస్థితులలో వారిని వాపుకోవటంలో అధికారులు ఉంటారని జీతాలు చెల్లించటం మాత్రం తమ బాధ్యత మాత్రమే అని శ్రీ రావు అన్నారు. ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని ఆయన కోరారు. (క)

ఋణాల మంజూరు

నిర్మల్, ఆగస్టు 12 : నిర్మల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారు 1986 జనవరి నుండి ఇప్పటివరకు దాదాపు 400 మందికి కొత్తగా రుణాలు రు. 27 లక్షల మేరకు అందించారని వీటిలోఅధికశాతం ఎస్.సి., బి.సి. సైనారిటీలవంటి బడుగువర్గాలకి యిచ్చారని, కేవలం 3 లక్షల రూపాయలు మాత్రమే బడావ్యాపారస్థులకు యిచ్చామని నిర్మల్ యస్.బి. హెడ్. మేనేజర్ శ్రీ ఎమ్. శివరామయ్య తెలిపారు.

యస్.ఇ.పి.యు.పి. పథకం క్రింద 41 మంది అర్హులకు రేషన్‌కార్డులు కలిగిన వారికి రు. 2 లక్షలు సహాయం అందించారని, డి.ఇ.ఆర్. పథకంక్రింద 38 మందికి అతి తక్కువ వడ్డీపై 64 వేల రూపాయలు, సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంక్రింద 30మందికి 65వేల రూపాయలు, గ్రామోదయ స్వయం ఉపాధికల్పన పథకంక్రింద 29మందికి రు. 7లక్షల మేరకు సహాయం అందించామని ఆయన వివరించారు.

యస్.టి.ఇ.పి. అదిలాబాదువారి సహకారంతో 27 మంది కి జె.డి.వి.పల్లకు 54 వేల రూపాయలు ఇచ్చుతో రిజిలు అందచేశారని, 50 మంది మహిళలకు ఒక లక్ష మేరకు అప్పులు, 150 మంది వ్యవసాయదారులకు రు. 5 లక్షలమేరకు అర్థికసహాయం చేశారని, బ్యాంకు డిపాజిట్లు సేకరణలో గతంలో ఎన్నడూ లేనంతగా దాదాపు రు. 25 లక్షల వరకు సేకరించామని, ఏడాదికాలంలో నిర్ణయించుకొన్న ఋణాల వసూళ్ళు 60 శాతం వరకు పూర్తయ్యాయని మేనేజర్ శ్రీ శివరామయ్య తెలిపారు. (కం)

కుటుంబ నియంత్రణకు ప్రోత్సాహం

ఆదోని, ఆగస్టు 12 : కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకొన్నవారికే మిగులు భూమి, ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరుగుచున్నని, ఆ విధంగా ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు ఆదోని ఆర్డీవో శ్రీ వి. లక్ష్మీనారాయణ చెప్పారు. మండలాభివృద్ధి అధికారులు, ఎం.ఆర్.వోలు, డాక్టర్లు సమావేశానికి అధ్యక్షత వహించిన ఆదోని ఆర్డీవో శ్రీ వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కు.ని. శస్త్రచికిత్సల లక్ష్యాలను సాధించాలని, అందుబాటులోనున్న గ్రామాలను సర్వే చేసి, అర్హతగల వారి పేర్లతో జాబితా తయారు చేసి, డాక్టర్లకు సంపాలని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రజల్లో గల భయాందోళనలను తొలగించాలని ఆయన కోరారు. సెప్టెంబరు నుండి అక్టోబరు వరకు ఆలూరు, పత్తికొండ, యమ్మిగనూరు, ఆదోని, గోనెగండ్లలో కు.ని. శిబిరాలు నిర్వహించడం జరుగుచుంది అని తెలిపారు.

డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీ వై. ఆంథోనిరెడ్డి మాట్లాడుతూ, కు. ని. శస్త్ర చికిత్సలు చేయించుకొన్న వారి ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్లు తరచుగా వారిని చూచి సక్రమమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అధిక జనాభా గాని రక్షిత మంచినీటి పథకం గాని ఏర్పాటు చేయడం జరుగుచుంది. యువజన సంఘాలు మహిళా మండలాలు కు. ని. విషయంలో ఉత్సాహం చూపి లక్ష్యాలు సాధిస్తే ఒక కలర్ టి. వి. బహుమతి ఇవ్వడం జరుగుచుందన్నారు. (కం)

వర్షాలులేక రైతుల ఇబ్బంది

ఆలూరు, ఆగస్టు 12 : కరువుకు మారు పేరైన ఆలూరు మండలంలో వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని ఆలూరు మండలం అరికెర సర్పంచ్ శ్రీ గాది లింగప్ప, మెలగల్లి తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ మద్దూ వెంకటరామప్ప, కమ్మరచేడు సర్పంచ్ శ్రీ రామలింగప్ప, ముద్దన గేరి సర్పంచ్ శ్రీ తిమ్మారెడ్డి, కురువల్లి సర్పంచ్ శ్రీ పన్నూరప్ప తెలిపారు. 1977 నుంచి ఈ మండలంలో ఇదే పరిస్థితి కొనసాగుతోందని వారు చెప్పారు. గతనెలలో కురిసిన కొద్దిపాటి వర్షానికి ఆశపడి రైతులు పంటలు వేశారని అయితేఇప్పటి వరకు వర్షాలు కురువ నందున పంటలు చేలకి రాష్టమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పనులు లేక వ్యవసాయ కూలీలు రోజు పస్థులతో గడుపుతున్నారని వారు తెలిపారు. కరువు రాక్షసి నుంచి ప్రజలను కాపాడడానికి వెంటనే కరువు సహాయక పనులుచేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (కం)

వికలాంగులను వేధిస్తున్న బ్యాంకు మేనేజరు

జనగాం, ఆగస్టు 12 : కరువునాడపల్లి మండలంలోని కుమదచెల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన మల్లికార్జున, యాదాద్ ఆరి అనేవ్యక్తికి నెలో అయిదు నేలు దుణాలు మంజూరు అయినవి. ఇందులో 1650 రూ॥ సబ్సిడీని వికలాంగుల సంక్షేమశాఖ సదరహార్‌గా వెయ్యిరూపాయలు మార్జిన్‌మనీ వికలాంగుల సహకార సంఘం సమకూర్చింది. మిగిలిన డబ్బు జనగామ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఇవ్వవలసి ఉంది.

మార్జిన్ మనీ సబ్సిడీ ఆగస్టు1986లో అయినా కానీ ఇవ్వనందున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించాయి. సంవత్సరంనుండి బ్యాంకుమట్టు తిరిగితిరిగి విసిగి చేసారిన వారివిషయంలో దుణం వెంటనే ఇవ్వమని వికలాంగుల సంక్షేమశాఖ వరంగల్ సహాయ డైరెక్టర్ శ్రీ ఎ. రాజగోపాల్‌కూడ మేనేజర్‌ను కలుసుకొని మంజూరు అయిన దుణం చెల్లించాలని కోరారు.

వీరికి ఇప్పటివరకు బ్యాంకు ప్లేసేజరు దుణం ఇవ్వలేదని, మార్జిన్‌మనీపై వడ్డీ పెరిగిపోతున్నదని, వారిలో ఒకరికి కిరాణా దుకాణం పెట్టుకోవడానికి, మరొకరికి పాడి పశువులు కొనుగోలుకు దుణం మంజూరు అయిందని జనగామ వికలాంగుల సంక్షేమశాఖ సంఘం కార్యదర్శి శ్రీ డి. రమేష్ తెలిపారు. (కం)

మొక్కలు చోరీ

తేదీ 6-8-87 నాటి అర్ధరాత్రి పిల్లలమర్రి సర్వోదయ కేంద్ర పట్టా భూమిలో సామూహిక అటవీపెంపకం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సర్సరీ ఫారము నుండి అందజేసిన నాలుగు వందల పండ్ల మొక్కలను నాటిన బాటిని కొందరు దుండగులు పీకివేసి తీసుకుని వెళ్ళారు. దీనివల్ల ప్రభుత్వ పథకమునకు అవరోధము ఏర్పడుటయేగాక సర్వోదయ కేంద్రమునకు నష్టము వాటిల్లినది. (కం)

రక్షణలేని బ్యాంకుఅధికార్లు

రైల్వేకోడూరు, ఆగస్టు 12: కడప జిల్లా మండం కేంద్రమైన దువ్వూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజరు శ్రీ సుబ్బారావుదిపై తెలుగు దేశం పార్టీవారు దౌష్ట్యంచేసి నడిబజారులో కొట్టడాన్ని నిరసిస్తూ, జిల్లాలోవున్న వాణిజ్య బ్యాంకులన్నీ ప్రభుత్వ పరమయినటువంటి కార్యక్రమాలలో పాల్గొనవలసిన నిష్క్రియించడం దురదృష్టకరమని, కోడూరు మండం ప్రజాపరిషద్ అధ్యక్షులు శ్రీ బత్యాల చంగల్‌రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 31-7-87న జిల్లా కలెక్టరులో జరిగిన బ్యాంకు అధికారుల సమావేశమును "బాయికాట్" చేయుటంవల్ల సమస్య జటిలం అవుతుందేతప్ప పరిష్కారం కాకూడదని బ్యాంకు అధికారులు గుర్తించాలని ఆయన అన్నారు.

జిల్లా యంత్రాంగం, ముఖ్యంగా పోలీస్ డిపార్టుమెంటు సమయస్ఫూర్తితో వ్యవహరించి దోషులను తక్షణమే అరెస్టు చేసివుండిన దుడల సమస్య ఇంతవరకు వచ్చివుండేది కాదని ఆయన తెలిపారు. అదేవిధంగా దోషులను సకాలంలో అరెస్టు చేయకపోవటంలో సమస్య తీవ్ర స్థాయికి చేరింపు రాజకీయాలకు అతీతంగా పోలీసులు ప్రవర్తించాలని, దువ్వూరు సంఘటనలో తమకు న్యాయం జరగలేదని బ్యాంకు అధికారులు భావించిన దుడల దువ్వూరు మండం పరిధిలో ప్రభుత్వ పరమైన కార్యక్రమాలు చేపట్టబోమని నిర్ణయం తీసుకొన్నచో ప్రతి ఒక్కరు జీర్ణించే వారిని ఆయన అన్నారు.

అంతే కాకుండా ఇలాంటి సంఘటన దువ్వూరులోనే కాక రాష్ట్రం మొత్తం మీద జరుగుచున్నందున బ్యాంకు అధికార్లకు ప్రాణరక్షణ లేక పోతున్నదని, బ్యాంకులు ఆర్థిక పరమైన లావాదేవీలు జరుపు యన్నందున వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవించాల్సి వస్తుందని. అధికారులకు రక్షణ కల్పించుటకు ప్రత్యేకమైన శాసనం ద్వారా వారి స్థిర, చర ఆస్తులకు హాని కలుగకుండా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

బ్యాంకు అధికారులకు మనోధైర్యం కలిగించుటకుగాను వారికి లైసెన్సులో ఉంచిన రివాల్‌వర్‌ను మంజూరు చేయాలని, దువ్వూరులో జరిగిన సంఘటనపై తగిన శ్రద్ధ వహించి రాజకీయ నాయకులలో, బ్యాంక్ అధికార్లతో చర్చించి సమస్యను పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరుతూ, బ్యాంకు అధికారుల తమ నిష్క్రియాలు మార్చుకొని ప్రభుత్వంలో సహకరించి ప్రజలకు సహాయ పడవలసినదిగా శ్రీ బత్యాల చంగల్‌రాయుడు అధికారులను కోరుచున్నారు.

డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీ వై. ఆంథోనిరెడ్డి మాట్లాడుతూ, కు. ని. శస్త్ర చికిత్సలు చేయించుకొన్న వారి ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్లు తరచుగా వారిని చూచి సక్రమమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అధిక జనాభా వలన కలుగు కీడును నివారించుటకు కర్నూలు జిల్లా కలెక్టరు ఆదేశాల ప్రకారం, కు.ని. శస్త్ర చికిత్సలో వెనుకబడిన ఆదోని డివిజనులో లక్ష్యాలు సాధించాలని, ఈ రెండు నెలల కాలంలో 16 వేల శస్త్ర చికిత్సలు సాధించాలని ఆయన అన్నారు. అందుబాటులోనున్న కుటుంబ సంక్షేమంలో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు, హెల్త్‌వైజరుకు కోటా నిర్ణయించడం జరుగుచుందని, ప్రతి యొక్క ఫీడింగ్ సెంటరు (సర్వే నింగు కేంద్రంలో) డాక్టర్ బృందం పుంటుందని, వారిలోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన డాక్టర్లు కు.ని. శస్త్ర చికిత్సలు జరుపుతారని. చిన్న మండం కేంద్రాలలో దినానికి 16 శస్త్ర చికిత్సలు, పెద్దవరం, హోళగొంద లాంటి పెద్ద మండలాల్లో రోజు 20 కు.ని. శస్త్ర చికిత్సలు జరపాల్సి వుంటుందని, ప్రజల్లో గల అపోహలను, అనుమానాలను తొలగించుటకు ప్రయత్నం చేయాలని అన్నారు. సర్వే సింగు కేంద్రాలకు ఉచిత రవాణా సౌకర్యం అందచేయడం జరుగుతుందన్నారు.

జిల్లా సామూహిక విద్య- సమాచార అధికారి శ్రీ ప్రకాశరావు మాట్లాడుతూ, కుటుంబ సంక్షేమంలో శ్రద్ధ వహించిన పౌరాహిత వంటుడు, దుణ శస్త్ర చికిత్సలు చేయించు కొన్న వారికి బహుమతులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శస్త్ర చికిత్స చేయించు కొన్న వారికి శిబిరంలో ప్రతిదినం లాటరీ నిర్వహించడం జరుగుచుంది. మొదటి బహుమానంగా ట్రాన్సిస్టరు, రెండవ, మూడవ బహుమతులుగా స్టీలుస్టేట్లు ఇవ్వడం జరుగుచుంది. నెల రోజుల తర్వాత జరిగే లాటరీలో బహుమతిగా నిర్మించిన ఇల్లు లేదా 2.5 ఎకరాల భూమి ఇవ్వడం జరుగుచున్నారు. కు. ని. శస్త్ర చికిత్సలు అన్ని కేంద్రాలలో ముగిసిన తర్వాత జిల్లా స్థాయిలో జరిగే లాటరీలో బహుమతిగా రెడీమేడ్ ఇల్లు ఇవ్వడం జరుగుచున్నారు.

ఆదోని గోనెగండ్లయందు శస్త్రచికిత్స కేంద్రాలు 1 సెప్టెంబరు నుంచి 31 అక్టోబరు వరకు, పత్తికొండ, ఆలూరు, యమ్మిగనూరులో 1 అక్టోబరు నుండి నెలాఖరు వరకు జరుగునని తెలిపారు. కు. ని. శస్త్రచికిత్సలు ఎక్కువగా సాధించిన గ్రామానికి స్కూలు భవనం గాని రక్షిత మంచినీటి పథకం గాని ఏర్పాటు చేయడం జరుగుచుందని, యువజన సంఘాలు మహిళా మండలాలు కు. ని. విషయంలో ఉత్సాహం చూపి లక్ష్యాలు సాధిస్తే ఒక కలర్ టి. వి. బహుమతి ఇవ్వడం జరుగుచుందన్నారు. (కం)

నల్లగొండజిల్లా విద్యారంగ దుస్థితి

నల్లగొండ, ఆగస్టు 12: నల్లగొండ జిల్లాలోని విద్యా రంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన విజ్ఞాపనలో పలు సూచనలనుచేశారు. లెక్చరర్ల ఖాళీపోస్టులను భర్తీ చెయ్యాలని జిల్లా కేంద్రమైన నల్లగొండ ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాలలో 56 లెక్చరర్ పోస్టులుండగా 18 పోస్టులు ఖాళీగా వున్నాయని ఇదేవిధంగా పలు కళాశాలలో ఖాళీలు వున్నాయని భర్తీచేయుటకు తగినచర్యలు తీసుకోవాలని కోరారు.

జూనియర్ కళాశాలల్లో కూడా ప్రతి కాలేజీలో 3 నుండి 6 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయని పేర్కొన్నారు. అదనంగా నార్కట్‌పల్లి, గుర్రంపోడు మండల కేంద్రాలలో జూనియర్ కాలేజీలు ఏర్పాటుచెయ్యాలని కోరారు. తెలుగుదేశ ప్రభుత్వ విధానం ప్రకారం మండలానికొక జూనియర్ కళాశాల చొప్పున అవసరమని తెల్పారు. పట్టణ ప్రాంతాలలోని హైస్కూల్సు పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుందని సైన్సు, లెక్చరు టీచర్ల కొరత చాలావుందని. భవనాలు ఎప్పుడు కూలిపోతాయో ఎవరూ చెప్పలేకుండా వున్నారని తెల్పారు. ఈ విషయంపై నల్లగొండ జిల్లా రెవిన్యూ అధికారులతో విద్యార్థి పరిషత్ ప్రతినిధులు చర్చలు జరుపగా తగిన చర్యలు తీసుకొంటామని జిల్లా రెవిన్యూ అధికారి హామీ నిచ్చారని విద్యార్థి పరిషత్ ప్రతినిధులైన జిల్లా ఎ. బి. వి. పి. కార్యదర్శి శ్రీ డి. వెంకటరెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేటల కార్యదర్శులైన శ్రీయులు వి. వెంకటేశ్వరరావు, పాలం దాస్కర్, రాందాసనల్లి రవీందర్‌రావు ఒక ప్రకటనలో తెల్పారు.

విద్యార్థుల వసతి గృహాలలో వసతులు [illegible] నెలల సక్రమంగా పంపిణీ చెయ్యాలని కోరారు.

జిల్లాలో ఏకైక బాలికల జూనియర్ కాలేజీ ఏకైక మహిళా డిగ్రీ కళాశాల కలదని మిర్యాలగూడెం, భువనగిరి, సూర్యాపేటలో బాలికలకై కళాశాలలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. మహిళా డిగ్రీ కళాశాలలో సైన్సు విభాగం ప్రారంభించాలని కోరారు.

అత్యవసర సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. (కం)

మితిమీరిన పోలీసు జులుం

మిర్యాలగూడ ఆగస్టు 12 : మిర్యాలగూడ పట్టణంలో వి. జె. పి, కార్యకర్తలపై అత్యాచారాలు జరిపిన డి. యస్. పి. ని వెంటనే సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు బనాయించటంలో రాష్ట్ర పోలీసులు ఘనత వహించారని, ఈ ప్రయోగాన్ని వి. జె. పి. కార్యకర్తలపైనే చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈనెల 6వ స్థానిక యస్. యస్. సి. క్యాంపు అవరణలో వి. జె. పి. కార్యకర్తలపై పోలీసుల అత్యాచారాలకు నిరసనగా జరిగిన సభలో ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీ పాలనలో పోలీసులు అధికారాలు ఎక్కువయ్యాయని ఆయన ఆరోపించారు. అవినీతిపరులయిన జిల్లా పోలీసు అధికారులకు జిల్లా మంత్రి హోంశాఖ మంత్రి అండదండ లున్నాయని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ పరియు కాంగ్రెసు పార్టీకి తీర్థులుగా [illegible] ఆయన ఆరోపించారు. వి.జె.పి. కార్యకర్తలపై ఇలాగే అఘాయిత్యాలు-అత్యాచారాలు కొనసాగితే ఆందోళనకు దిగగలమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశంపార్టీ దొందూ దొందే అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీలో హంతకులకు, పోలీసు అధికారులకు, కొత్తేవారికి కాబినెట్ హోదా, హోం మంత్రి పదవి యిస్తున్నారని ఆయన విమర్శించారు. ఏదైనా పార్టీ పాలన అంతమొందించేందుకు పోలీసులు అఘాయిత్యాలు చాలునని ఆయనఅన్నారు

కేంద్రంలో అవినీతిని నిర్వంవిడిగా పెంపొందించిన రాజీవ్ ప్రభుత్వం ప్రతి పనిలో కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తూ అవినీతిని కప్పిపుచ్చుతుంటున్నారని ఆయన విమర్శించారు. పార్లమెంట్‌లో అత్యధిక మెజార్టీయున్నప్పటికీ అసమర్థుడు రాజీవ్‌గాంధీయనిఆయన విమర్శించారు.రాష్ట్రంలో కరువుప్రాంతాల్నిసందర్శించటానికి వీలుచిక్కని ప్రధాని రాజీవ్ గాంధీకి బహిరంగసభల్లో ప్రసంగించి, ప్రతిపక్షాలమీద దుమ్మెత్తి పోయటానికి వీలుందా అని విమర్శించారు.

సభకు పట్టణ వి. జె. పి. అధ్యక్షుడు శ్రీ డి. వెంకయ్య అధ్యక్షతవహించారు.

నరకం మరెక్కడాలేదని పోలీస్ స్టేషన్‌లోనే వుందని యితీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న సంఘటనలు నిరూపిస్తున్నాయని వి. జె. పి. రాష్ట్రసమన్వయకర్త శ్రీ బద్దంరెడ్డి అన్నారు. పోలీసు అధికారులనే పంపుచున్న నక్సలైట్లను పోలీసులు ఏమీ చేయలేకపోయన్నారని ఆయన విమర్శించారు.

సభలో జిల్లానాయకులు శ్రీ కడగంటి రాములు, శ్రీ సత్యనారాయణ, శ్రీ అనంతుల జనార్దన్, రాష్ట్ర యువ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
నొటిఫికేషన్ ఉపసంహరణ

కడప జిల్లా, కడప తాలూకా వల్లూరు మండలంలోని, వెంకటేశపురం గ్రామానికి చెందిన హరిజనులకు మరియు వెనుకబడిన తరగతుల వారికి ఇండ్ల స్థలముల ఏర్పాటు చేయుటకుగాను వల్లూరు మండలం, వెంకటేశపురం గ్రామంలోని భూసేకరణకు సంబంధించి కలక్టరు వారి R. Dis. 6017/84 తేది 2-3-84 ద్వారా అమోదించబడి, 1984 మార్చి 2వ తేదీదాటి కడపజిల్లా గజిట్‌యొక్క అసాధారణ ప్రత్యేక అనుబంధంలోని 1వ పేజీనందు ప్రచురింపబడిన భూసేకరణ చట్టంలో 4(1) సెక్షన్ క్రింద గల ముసాయిదా ప్రకటనను భూసేకరణ చట్టంలో 48(1) సెక్షన్ క్రింద ఉపసంహరించబడింది.

షెడ్యూలు

జిల్లా : కడప మండలం : వల్లూరు గ్రామం : వెంకటేశపురం
కడప ఎత్తిపేల్ తాలూకా

క్రమ సంఖ్య	సర్వే నం.	విస్తీర్ణం	వర్గీకరణ	పట్టాదారు/అనుభవదారు పేరు
1)	1/4బి	1.10ఎ	గవర్నమెంట్ పిడతల బడి	దుర్గానాబయ్య, తండ్రి వెంకట శేషయ్య
2)	1/5బి	0-44	,,	సి, వెంకట సుబ్బయ్య, తండ్రి వెంకట శేషయ్య
3)	2/1బి	0.74	,,	సి. దుర్గంబయ్య, తండ్రి వెంకట శేషయ్య
4)	2/2బి	1.53	,,	సి. వెంకట సుబ్బయ్య, తండ్రి వెంకట శేషయ్య
5)	2/3	0.64	,,	సి. దుర్గంబయ్య, తండ్రి వెంకట శేషయ్య
6)	2/4	0.10	,,	సి. వెంకట సుబ్బయ్య, తండ్రి వెంకట శేషయ్య

(సం) చందన ఖాన్
కలెక్టర్, కడప.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

సికింద్రాబాద్-జాడీపేట సెక్షన్‌మీద యీ క్రింది పనులుచేయుటకుగాను-21.9.87 నాడు మ. 1 గంటవరకు రేటుపద్ధతిలో సీలుచేసిన టెండర్లు యీ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	సుమారు విలువ రూ	దెల్లించవలసిన దరావాస్తు సొమ్ము రూ
	వైరేంబారి స్పెసిఫికేషన్ ప్రకారం 50 ఎం.ఎం. (2") గేజగల (ముఖ్యంగా గ్రానైట్, బాలస్ట్) చేతితో గాని, లేదా యంత్రాంగంద్వారా గాని పగుల గొట్టిన రాతికంకరను రాయల్టీ ఫీజులో చేరి (రేట్ & లిఫ్ట్ వగైరాతో చేరి) ఇంజనీరు ఇన్-చార్జి సూచించిన ప్రకారం పట్టాల పొడవున రైల్వే స్థలంపై సరఫరా చేసి పేర్చి పెట్టుట.	4,73000	11825

ఈ క్రింది స్టేషన్ల మధ్య.

(1)	భువనగిరి & వంగపల్లి స్టేషన్ల మధ్య. ట్రాక్‌నందు కంకరను తీసుకొని పోవుటతో చేరి, కి.మీ. 339/85 మరియు 252/30 (పరిమాణం-3640 ఎం3)	3,68,800	9220
(2)	సనత్‌నగర్ స్టేషన్ యార్డు వద్ద మరియు పార్‌లోర్స్ ద్వారా హాపర్ వ్యాగన్‌లో కంకరను లోడ్ చేయుట (పరిమాణం-2950 ఎం 3)		

గమనిక : 1) పైన చెప్పిన రెండు అర్హతలు తీసికరే ఒక విడి టెండరు గట్టి రాతికంకర మొత్తపు పరిమాణాన్ని 3 గంటల పనిలో వుంటి టెండర్లలోపాటు అందజేయవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును. క్వారీ పేరు మరియు పనిస్థలం వద్దనుండి సరఫరా చేయుటకు ప్రమాణం తెలియజేయవలెను.

(2) తక్కువ టెండరుదారుడు పైన చెప్పిన సీసాలోని పరిమాణాలు కాకుండా 100కేజీల 50ఎంఎం సైజు కంకర మరియు 12కేజీల 1.25 ఎంఎం కంకరను వత్తిడి మరియు లడగడం పరీక్షలకోసం అందజేయవలసి వుంటుంది.

(3) ఈ క్రింది విధంగా వత్తిడి మరియు అడుగుడు పరీక్షల స్పెసిఫికేషన్లకు తగినట్లుగా కంకర వుండాలి.

(ఎ)	IS:2386 (PT: IV 1963) ప్రకారం ఏరకమైతేగా వత్తిడి పరీక్ష (Abrasion test) బాడ్‌పిండర్స్ మిషన్ వుపయోగించి	పరీక్ష ఫలితం 35% మరియు దానికి తక్కువగా వుండాలి
(బి)	IS:2386 (PTIV) 1963 ప్రకారం ఏరకమైతేగా అడుగుడు Impact test)	పరీక్ష ఫలితం 25% మరియు దానికి తక్కువగా వుండాలి

టెండర్లు యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారంలోనే వుండాలి. టెండరు ఫారము వెల 1 కి రూ. 30/- (ముప్పది రూపాయలు మాత్రం) మరియు పి. డి. జి ఎస్ టి క్రింద రూ. 1-95 లను డివిజనల్ క్యాషియర్, పి. సికింద్రాబాద్, గుంటూరు, విజయవాడ, బల్లార్షా వారికి గాని, లేదా వ, మ. రైల్వేపై గల పిలేని స్టేషన్ మాస్టర్లకు గాని చెల్లించి పొందిన తరువాత పరిమాణాలు మైన అర్హతగల జతపర్చి స్వయంగా 18-9-87 నాడు 5.30 గం.లకు పొందజేయవలెను. ఈ కార్యాలయంలో 1.రూ. చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు. దరావాస్తు సొమ్మును 21-9-87 నాడు మ. 2 గం.లకు ముందుగా డిపాజిట్ చేయవలెను.

పైన చెప్పిన విధంగా అంగీకరించబడిన రూపంలో దరావాస్తు సొమ్ము జతపర్చని టెండరు తిరస్కరించబడును.

టెండర్లు 21-9-87 నాడు మ. 3గం.లకు యీ క్రింది సంతకందారుని కార్యాలయంలో తెరవబడును. టెండర్లు తెరిచే సమయంలో టెండరుదారుడు ఎవరైనా హాజరు కాగోరిన పక్షంలో హాజరు కావచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజర్ పర్చ్/డివి/
PUB/304/87-88 ద.మ. రైల్వే, సికింద్రాబాద్

పల్లెప్రజలకు కూడా పామాయిల్ ఇవ్వాలి

అలూరు, ఆగస్టు 12 : పరిమితమంటూ గ్రామ ప్రాంతాలలో రేషన్ కార్డులపై సరఫరా చేసే అయిల్ సరఫరా నిలిపి వేయడం నిపామోలిన్ ము న్ని పాలిటీలకే చెప్పడం ప్రభుత్వ అసమర్థతను రుజువు చేస్తోందని పలువురు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ గెలవడానికి కారణం కేవలం గ్రామీణ ఓట్లేనని, కాని ప్రభుత్వం నూనెను గ్రామీణులకు కాకుండా పట్టణ ప్రాంతాలకు అమ్మడం చూస్తే గ్రామీణులపై ప్రభుత్వానికున్న ప్రేమ ఎంతటిదో అర్థమవుతుందని గ్రామ ప్రజలు విమర్శించారు.

బడుగు వర్గాల సంక్షేమానికి కృషి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆకలిలో అలమటించే అనాథలకు కిలోబియ్యం రెండురూపాయలకే సరఫరా చేస్తోందని ప్రకటించుకునే తెలుగుదేశం ప్రభుత్వం, కూరగాయలు, ఇతర వస్తువుల ధర అకాశాన్నంటుతుంటే పట్టించుకునే దాధ్యత ప్రభుత్వానికి లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పామాయిల్ పట్టణ వాసులకు పరిమితం అంటూ పల్లెలకు నేరుగా పామోలిన్ సరఫరా నిలిపి వేయుట విచారకరమని పలు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు.

ఇదే అవకాశంగా తీసికొని బయట మార్కెట్టులో 28రూపాయలకు కిలో మంచినూనె అమ్ముతున్నారని,, యింత ధరతో గ్రామీణ ప్రజలు మంచినూనె కొనలేక కష్టపడుతున్నారని వారు విమర్శించారు. పామాలిన్ సరఫరా నిలిపి వేసిన ప్రభుత్వం పప్పు డీ బియ్యం పథకం కూడా రద్దు చేస్తుందో నన్న భయాన్ని పేదలకు పట్టించిందని వారు అన్నారు. పామాలిన్ సరఫరా నిలిపి వేసిన విదప డీలర్లు పప్పుడి బియ్యాన్ని తెచ్చి అమ్మకం చేయటం లేదని పలుగ్రామాల ప్రజలు అన్నారు. పామాలిన్ అమ్మి రేషన్‌షాపులకు 50ప్రకారం ఆదాయం వచ్చేదని డీలర్లు చెప్పేవారని, అయిల్ నిలుపుదల చేసిన పిదప బియ్యాన్ని కూడా తేవటం లేదని వారు అన్నారు. గ్రామ ప్రజల ఓట్లతో గద్దెకెక్కిన తెలుగుదేశం ప్రభుత్వానికి నిజానికి గ్రామస్థులపై అభిమానం ఉంటే తక్షణం అరువప్పకార్డుకు అరకిలో ప్రకారం, పసుపుపచ్చ కార్డుపై కిలో ప్రకారం పామాలిన్ సరఫరా చేయగలదన్న విశ్వాసం గ్రామస్థులు వ్యక్త పరిచారు. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కడప జిల్లా తొండూరు మండలము మదూరు గ్రామములో ఉన్న భూమిని ప్రజాహిత కార్యములకు అంటే బలహీన వర్గములకు చెందిన కుటుంబములకు, ఇండ్ల స్థలములు సమకూర్చు నిమిత్తం 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనలు, తదనుగుణ సవరణల మేరకు ఆ విషయం గురించి అందుకు సర్వంబంధించిన వారందరి ఎరుకని మిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. కడప జిల్లా కలెక్టర్ వారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించి తొండూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పని వారికి ఇందు మూలముగా అధికారమిస్తున్నారు.

అదే చట్టములోని 17వ భాగము, విభాగము 4 క్రింద సంక్రమించిన అధికారాలను ద్వారా కడప జిల్లా కలెక్టరు, వారు క్రింద షెడ్యూలులో చూపబడిన సాగుకు యోగ్యమైన/అయోగ్యమైన భూములు విషయంలో అత్యవసర పరిస్థితిని గమనించి, సదరు భూసేకరణ చట్టములోని 5వభాగము (ఎ) ఉప విభాగంలోని విచారణకు తొంగించినారు.

షెడ్యూలు

జిల్లా : కడప మండలం : తొండూరు గ్రామము : మదూరు

సర్వే నెంబరు మరియు భూమి వివరణ సంజ, వుంజి, యినామ	సాగుదారుడు లేక భూమి యజమాని పేరు	విస్తీర్ణము సుమారు ఎకరములు సెంట్లు
స.పు 284 భాగము	ముక్కోటి చిన్నయ్య	0-66
,, 285/1 ,,	ముక్కోటి చిన్నయ్య	1-14
	మొత్తం	1-80

(సం) చందన ఖాన్
జిల్లా కలెక్టరు

Andhra Pradesh State Electricity Board
టెండరు నోటీసు

నం. T-2/87-88

ఈ క్రింది పనులకు ట్రిప్లికేటులో సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి,

క్రమ సంఖ్య	టెండరు స్పెసిఫికేషన్ నెం.	పనిపేరు	పనివిలువ రూ.	ఇఎండి రూ.	పనిపూర్తికి గడువు
1	2	3	4	5	6
		1. సివిల్			
1)	SEORH-T-5/87-88	మెదక్‌జిల్లాలోని సదాశివపేట ఏఎస్‌సిపిఎల్ సెంటర్ వద్ద 8.0 ఎం. పొడవైన ఏఎస్‌సిపి స్థంభాలతయారు చేయుటకు లేబర్ సరఫరా	3.24 లక్షలు	8100	1 సంవత్సరము
		II కొనుగోళ్లు			
1)	SEORH-P-6/87-88	ఎం.ఎస్ బోల్టులు&నట్లు సైజు 65 × 16 ఎంఎం.			
2)	SEORH-P-7/87-88	-డిటో- సైజు 75 × 16 ఎంఎం			
3)	SEORH-P-8/87-88	-డిటో- సైజు 100 × 16 ఎంఎం			
4)	SEORH-P-9/87-88	ఎంఎస్ వాషర్లు సైజు 16 ఎంఎం			
5)	SEORH-P-10/87-88	ఎల్.టి డిస్ట్రిబ్యూషన్ బాక్సులు			
6)	SEORH-P-11/87-88	DPC వైడుసైజు 18 SWG			
7)	SEORH-P-12/87-88	-డిటో- 16.5 ,,			
8)	SEORH-P-13/87-88	-డిటో- 21 ,,			
9)	SEORH-P-14/87-88	SEC వైడుసైజు 18 ,,			
10)	SEORH-P-15/87-88	-డిటో- 19 ,,			
11)	SEORH-P-16/87-88	-డిటో- 21 SWG మరియు 23 SWG			
12)	SEORH-P-17/87-88	-డిటో- 10 SWG			
		III డిస్పోజల్స్			
1)	SEORH-P-18/87-88	పనికిరాని వాహనాలు			
2)	SEORH-P-19/87-88	కాళీ అయిల్ డ్రమ్ములు (పనికివచ్చేవి మరియు పనికిరానివి)			

ఏపిఎస్ఇబి బోర్డునందు రిజిస్టరైన మరియు అనుభవంగల కాంట్రాక్టర్లు పై పనులకు టెండరు పెట్టుటకు అర్హులు. ప్రతిటెండరు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద 1వ అయిటంనకు రు 52-50 మరియు యితర అయిటంలకు రు 31-50లకు (అమ్మకం పన్నుతోచేరి) అకౌంట్సు ఆఫీసర్, ఎక్సిక్యూటివ్ ఇంజనీర్, రూరల్ సర్కిల్, ఏపిఎస్ఇబి బోర్డు, హైదరాబాద్ వారి పేర్న హైదరాబాద్‌వద్ద తెల్లింపబడునట్లు తీసికొన్న డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించి, యీ కార్యాలయం నుండి 24-8-87 నుండి 14-9-87 వరకు ఆఫీసు వేళల్లో కాళీ టెండరు ఫారములు మరియు షెడ్యూళ్ళు అమ్మబడును.

ఇతర వద్దనులలో చెల్లింపు అంగీకరించబడదు. స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద చెల్లించబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులయందును తిరిగి ఇవ్వబడదు. పోస్టుద్వారా టెండరు స్పెసిఫికేషన్ పొందగోరే టెండరు దారులు ప్రతి స్పెసిఫికేషన్‌కు అదనంగా రు 5.00లను చెల్లించవలెను. టెండర్లుసూపరింటెండింగ్ ఇంజనీర్, రూరల్8-1-50 మింట్ కాంపౌండ్, హైదరాబాద్ వారిచే వారి కార్యాలయంలో 15-9-87 నాడు మ. 3.00 గంటలవరకు అందుకోబడును. టెండర్లు 16-9-87 నాడు ఉ॥ 11 గంటలకు టెండరు దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును, టెండర్లు అందుకొనే మరియు తెరవబడే లేది సెలవు దినంగా ప్రకటించబడిన పక్షంలో మరుసటి పనిరోజున అందుకోబడి, తెరవబడును. ఇతర వివరాలను యీ క్రింది సంతకం దారుని కార్యాలయం నుండి పొందవచ్చును.

(సం) పి. భాస్కరరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్,
అపరేషన్, రూరల్,
హైదరాబాద్.

తంతి : TELENGER
ఫోన్లు : 237211, 237212 & 237738

తెలుగు సమాచారం RO NO. EB/86-1614/Ad/APRO/87
Ro No. PRO/GS 5(1)/1129/87-1

ఆర్టానన్స్‌ఫాక్టరీ ప్రాజెక్టు

ఎద్దుమైలారం, మెదక్ జిల్లా
502206 [ఆం.ప్ర.]

టెండరు ఎంక్వైరీ నం. OF PMK / MM / 502197. సికిందరాబాద్, హైదరాబాద్, సనత్‌నగర్, శంకర్‌పల్లి వైర్లెస్ స్టేషన్ల నుండి హైదరాబాద్, మరియు సికిందరాబాద్ వద్దనున్న వ్యాపార సంస్థల నుండి, మౌలాలీ వద్దనున్న SAIL మరియు నాచారం వద్దనున్న TISCOలకు చెందిన స్టాబయార్డుల నుండి, లేదా హైదరాబాద్, సికిందరాబాద్ మరియు పటాన్‌చెరువుగైరానందునూ మరియు అచట్టు నున్న అయా రవాణా కంపెనీల నుండి అర్డ్నాన్స్‌ఫాక్టరీ ప్రాజెక్టుపైటు, ఎద్దుమైలారం, మెదక్‌జిల్లా (ఎ.పి.)నకు ప్యాకింగుకేసులలో స్టీలు పట్టువులు, మిషనరీ, అయా ఆకారాలలోనూ, సైజులలోనూగల విడివిడి ముడిసరుకులవంటి వివిధ రకాలైన స్క్రాప్ లు మరియు సామాగ్రిని రవాణా చేయవలసివుంది.

ఎగుమతి, దిగుమతి, రవాణా మరియు సామాగ్రిని పేర్చిపెట్టుట వంటి అనుబంధ పనులకుకాంట్రాక్టు ఖరారు చేసిన తేదీనుండి ఒక సంవత్సరం కాలం కాంట్రాక్టునందు చేరుటకు జనరల్ మానేజర్, అర్డ్నాన్స్ ఫాక్టరీ ప్రాజెక్టు, ఎద్దుమైలారంవారు యోచిస్తున్నారు.

దీనికి అనుగుణంగా యిటువంటి పనుల నిర్వహణకు అవసరమైన వసతులుగల ఆసక్తిగలవ్యక్తులనుండి భారత రాష్ట్రపతి తరపున జనరల్ మానేజర్‌అర్డ్నాన్స్ ఫ్యాక్టరీ ఎద్దుమైలారం వారిచే సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఆసక్తిగల టెండరు దారులు టెండరుఫారం కాపీలు, నియమనిబంధనలు, యితర వివరాలను టెండరు మెంట్లు ఖరీదుక్రింద జనరల్‌మానేజర్, అర్డ్నాన్స్ ఫాక్టరీ ప్రాజెక్టు ఎద్దుమైలారం, మెదక్‌జిల్లా-502205 వారి పేర్న తీసికొన్న డ్రాఫ్టు చేసిన డిమాండ్‌డ్రాఫ్ట్/ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా రూ. 25/-లను దరాతీయ రూపాయలో చెల్లించి జనరల్ మానేజరు, అర్డ్నాన్స్‌ఫాక్టరీప్రాజెక్టు ఎద్దుమైలారం నుండిపొందవచ్చును, ఈ డిమాండ్ డ్రాఫ్టును స్టేట్‌బాంక్ అఫ్ హైదరాబాద్, అర్డ్నాన్స్ ఫాక్టరీ ప్రాజెక్టు బ్రాంచి, ఎద్దుమైలారం, (బ్రాంచికోడ్ నం. 537) వద్ద నగదుగా మార్చుకొనే విధంగాతీసికోవాలి. ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ తర్వాత తీసికొన్న డిమాండ్‌డ్రాఫ్టులు/బిపిటిలు మాత్రమేఅంగీకరించబడును. టెండరు దాఖలుమెంట్లకై డిమాండు డ్రాఫ్ట్/ఇండియన్ పోస్టల్ ఆర్డరులో అభ్యర్థనలు అందుకొనే అఖరు తేది 10-9-87.

davp 685 (324) 87

భారత భారతి వారి "ఏక్తాకి ఆవాజ్" పాటను ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ విడుదలచేశారు. శ్రీ పి. వి. నరసింహారావు (కేంద్రమంత్రి) శ్రీ వీర్ బహదూర్‌సింగ్, శ్రీ కోన ప్రభాకరరావును కూడ ఈ చిత్రంలో చూడవచ్చు.

పాకిస్తాన్ వద్ద మా ఆటు సాగలేదు : అమెరికా

వాషింగ్టన్, ఆగస్టు 12 : అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ మైకేల్‌ఆర్మకోస్ట్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి సంబంధించిన కట్టుదిట్టాలను పాకిస్తాన్‌చే ఒప్పించడానికి చేసిన ప్రయత్నం విఫలమైందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ ఛార్లెస్ రెడ్‌మన్ స్పష్టీకరించారు.

భారతదేశానికి వర్తించని కట్టుదిట్టాలను తాము అంగీకరించ బోమని పాకిస్తాన్ మొండికేసిందని, పాకిస్తాన్‌తో, భారతదేశంతో, అమెరికాతో ఈ అంశంపై చర్చలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి సంబంధించి అమెరికా మొదటినుంచి ఇదు దేశాంతో చర్చిస్తునే వున్నదని శ్రీ రెడ్‌మన్ అన్నాడు.

విద్యుదుత్పత్తికి అణు ఇంధనాన్ని 5 శాతం శుద్ధిచేస్తే చాలు, ఇంతకు మించి శుద్ధి చేయబోమని పాకిస్తాన్ అమెరికా అధ్యక్షునికి లిఖితపూర్వకమైన హామీ ఇచ్చింది. అయితే అణు బాంబు తయారీకి కావలసినంత స్థాయికి అంటే 90-95 శాతానికి యురేనియంను పాకిస్తాన్ శుద్ధి చేస్తున్నట్టు గూఢచారవర్గాల నివేదికల ద్వారా తెలిసింది.

అణుఇంధనం శుద్ధి విషయంలో పాకిస్తాన్ తన మాటకు కట్టుబడివుందా లని అమెరికా కోరుతున్నట్లు పాకిస్తాన్‌కు స్పష్టం చేశామని శ్రీ రెడ్‌మన్ పి.టి.ఐ. విలేఖరితో అన్నారు. అంతకు మించి ఆయన వివరాలు తెలపలేదు.

అమెరికా నుంచి సైనిక సహాయం పొందుతున్నది భారత్ కాదు కదా, పాకిస్తాన్ మాత్రమే ఈ సహాయం పొందుతున్నప్పుడు, అణ్వస్త్రకార్యక్రమం చేపట్టే దేశాలకు సైనిక సహాయంఅందించరాదనేచట్టంఅదేశానికి వర్తింపచేయాలి కదా అన్న ప్రశ్నకు శ్రీ రెడ్‌మన్ సమాధానం చెప్పలేదు.

అమెరికా నుంచి అక్రమంగా అణ్వస్త్రాలు తయారీకిపనికివచ్చే పరికరాల స్మగ్లింగ్‌కు సంబంధించిన సంఘటనల విచారణతో పూర్తిగా సహకరిస్తామని, ఇలా స్మగ్లింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని పాకిస్తాన్ శ్రీ ఆర్మకోస్టకు హామీ ఇచ్చిందని కూడా ఆయన తెలిపాడు.

కంట్రాక్టర్ నిర్లక్ష్యం : కళ్లుపోయిన కూలి

నందికొట్కూరు, ఆగస్టు 12 : కంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణివలన కళ్లు పోగొట్టుకొన్న పేదకూలి ఉదంతం తెలిసింది. బంగ్లా మండలంలోని ఈడిచెర్ల వాస్తవ్యుడు నర్రా శేషన్న తన 20సంవత్సరాల కుమారుడు నాగన్నను, ఎస్.ఆర్.బి.సి పనులు నిర్వహిస్తున్న ఒక కంట్రాక్టరువద్ద పనిలో పెట్టాడు. మద్నూరు పొలిమేరలలో రాళ్లు ఫగులగొట్టే సందర్భంలో కంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల మందు పాతర ప్రేలి అతని రెండుకళ్లూ దెబ్బతిన్నాయి. కళ్లు పోయిన నాగన్న సంపాదనపై ఆధారపడిన అతని కుటుంబం దిక్కులేదని స్థితిలో ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలీసుకొని కంట్రాక్టరునుండి నష్టపరిహారం ఇప్పించి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని జూపాడు బంగ్లామండల అధ్యక్షుడు విజ్ఞప్తి చేశాడు. (కం)

బి. జె. పి. నూతన ఉద్యమం-'గద్దీఛోడో'!

ఇందోర్, ఆగస్టు 12 : దేశంలో అవినీతి తారతమ్యాలు కాంగ్రెస్(ఐ) ప్రభుత్వాన్ని తొలగించడానికి భారతీయ జనతా పార్టీ ఆదివారం నుండి "గద్దీఛోడో" ఉద్యమం ప్రారంభించనున్నదని బి.జె.పి. నాయకుడు శ్రీవాజ్‌పేయి తెలిపాడు.

ఇందోర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ 1942 ఆగస్టు 9వ కాంగ్రెస్ పార్టీ "క్విట్ ఇండియా" ఉద్యమం ప్రారంభించినట్లే తాము యిప్పుడు "గద్దీఛోడో" "క్విట్‌నీట్" మొదలు పెడుతున్నట్లు ఆయన చెప్పాడు.

సింగ్‌తో చేతులు కలపం : బి.జె.పి.

రాంచీ, ఆగస్టు 12 : మాజీ రక్షణ మంత్రి శ్రీ వి.పి. సింగ్‌లో భారతీయ జనతాపార్టీ చేతులు కలపబోదని పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సికిందర్‌బక్త్ చెప్పాడు. అధికారపార్టీని వైరం చేసుకునేందుకు శ్రీ సింగ్ సైకానే ఎలాంటిచర్యనైనా తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.

బి.జె.పి. మరే ప్రతిపక్ష పార్టీతో విలీనమై తన అస్తిత్వం చదులుకోదలదని, అయితే సిద్ధాంతాలు ప్రాతపదికగా ఇతర ప్రతిపక్ష పార్టీలతో సీట్ల సర్దుబాటుకు సిద్ధమేనని ఆయన అన్నాడు.

సి.పి.ఐ ఉద్యమం

లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు డిమాండ్ చేస్తూ సి.పి.ఐ ఆగస్టు 16వ తేదీనుంచి దేశ వ్యాప్తంగా వారం రోజులపాటు ప్రచార ఉద్యమం నిర్వహిస్తుంది.

సి.పి.ఐ జాతీయసమితి కార్యదర్శి శ్రీ హోమిదాజి మద్రాసులో విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి ప్రజల విశ్వాసం కోల్పోయారని, అవినీతి కుంభకోణాలు దేశాన్ని దిగ్భ్రాంత పరచాయని అన్నాడు. ఎవరో కొంతమందిని పార్టీనుంచి బహిష్కరించడమో, శ్రీ అమితాబ్‌బచ్చన్ వంటి వారు పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయడమో వల్ల ప్రయోజనం వుండదని కూడా ఆయన అన్నాడు.

శ్రీ రాజీవ్‌గాంధి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్యవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ ఉద్యమం సాగుతుందని శ్రీ హోమిదాజి చెప్పారు.

సాయిదూత ప్రారంభం

ధర్మవరం, ఆగస్టు 12 : అనంతపురంనుండి పుట్టపర్తికి వయా ధర్మవరం మీదుగా సాయిదూత అనేపేరుతో ఆర్.టి.సి. బస్సును మేనేజర్ శ్రీ నరసింహారెడ్డి ఇటీవల ప్రారంభించారు.

హర్యానా మంత్రి వర్గం విస్తరణ

చండీఘర్, ఆగస్టు 12 : హర్యానాలో శ్రీ దేవీలాల్ తన మంత్రి వర్గాన్ని విస్తరించాడు. ఇప్పుడున్న తొమ్మిదిమంది గాక మంత్రి వర్గంలోకి మరో నలుగురు కాబినెట్ మంత్రులు ముగ్గురు సహాయ మంత్రులను తీసుకున్నాడు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్, యం. హెచ్. బర్నీ రాజ్‌భవన్‌లో కొత్త మంత్రులు ఏడుగురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ దేవీలాల్ జూన్ 20న హర్యానా ముఖ్యమంత్రి అయ్యాడు.

పోలీస్ బాండ్ బదులు...

ప్రమాణస్వీకారోత్సవ సమయంలో జాతీయగీతం వినిపించే సమయానికి పోలీస్‌బాండ్‌వారు రాక ఇబ్బంది ఎదురైంది. ఇక చివరకు వీడీ లేక అక్కడచేరిన ఆఫీసర్లే జాతీయగీతం పాడి కార్యక్రమం నడిపించారు. చివరి నిముషంలో హడావుడిగా విడిపించిన చండీఘర్ 'పోలీస్ బాండ్' వచ్చింది.

11 శాతం ప్రభుత్వ బాండ్ల విడుదల

హైదరాబాద్, ఆగస్టు 12 : "11శాతం ప్రభుత్వం బాండ్లు 2002" సిరీస్‌లో దేశ వ్యాప్తంగా మొత్తం 20 రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 1534.75 కోట్ల మేరకు ఋణం జారీని ప్రకటిస్తున్నాయి. దీనిలో మన రాష్ట్రం వాటాదు.159.50 కోట్ల మేరకు ఉన్నది.

ఒక్కొక్కటి రూ. 100ల సమాన విలువకు జారీ చేయబడే ఈ బాండ్లకు చందాలను రిజర్వ్ బాంకు వారు పని వేళల్లో 17 ఆగస్టునుండి స్వీకరిస్తారు. 15సంవత్సరాల కాలావధి మితితో (అనగా 2002 నాటికి) ఉండే ఈ వినోదన బాండ్లపై మొదటి తరవ వడ్డీ చెల్లింపు నవంబరు 3, 1987 నాడు జరుగుతుంది. తరువాత ప్రతి అర్ధ సంవత్సరమున కొకసారి (అనగా మే 3 నవంబరు 3లలో) ఈ వడ్డీ చెల్లింపులు జరుగుతాయి. ఈ బాండ్లలో పెట్టే పెట్టుబడులు రూ. 7000ల గరిష్ట పరిమితితో సంపద పన్ను, ఆదాయపు పన్నులనుండి మినహాయింపు ఇవ్వబడినవి. 6శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ పెట్టుబడులు, 1987 క్రింద పెట్టిన సెక్యూరిటీలనుకూడా ఈ పథకం క్రింద మ్యూ విలువకే ఆమోదిస్తాడు.

దీనికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను, తదితర వివరాలను హైదరాబాదులోని రిజర్వ్ బాంక్ వారి శాఖనుండి పొందవచ్చు.

భువికి దిగిన చైనా ఉపగ్రహం

పీజింగ్, ఆగస్టు 12 : ఈ నెల 5వ తేదీన వాయవ్య చైనాలోని జిక్వాన్ కేంద్రం నుంచి ప్రయోగించిన చైనా ఉపగ్రహం సోమవారం నాడు వాయవ్య చైనాలోని సికాన్ రాష్ట్రంలో దిగింది.

ఒక ఫ్రెంచి కంపెనీ కోసం ఈ ఉపగ్రహంలో రెండు మైక్రోగ్రావిటీ పరికరాలను పంపడం ప్రాధాన్యతగల విషయం 1975 నం॥ తర్వాత చైనా ఎనిమిదిసార్లు విజయవంతంగా ఉపగ్రహాలు ప్రయోగించింది.

పోయినవి

నా పేర నీయాడు వివాహితయిన కోగంటి బలరామ్‌నాయుడు తేది 8-8-84న 5 వేల రూపాయలకు, తేది12.8-84న 10వేల రూపాయలకు మరియు తేది27-9-84న 6వేలరూపాయలకు వ్రాసిఇచ్చిన ప్రాంసరీ నోట్లు తేది 9-8-1987న విజయవాడ గవర్నర్ పేట,సూర్యారావుపేటప్రాంతంలో పోయినవి.దొరికినవారుదయచేసి గవర్నర్ పేట అంతపేరిన తగిన బహుమతి ఇవ్వబడును.
ఇట్లు, గుత్తా (వంకినేని) విజయలక్ష్మి,
w/o వాసుదేవమూర్తి,
29-2-22, రామమందిరం వీధి,
గవర్నర్ పేట, విజయవాడ-2.

వై.ఎస్. ప్రకటనపై గలభా, వాయిదా

అసభ్య పదం వాడలేదు, రికార్డు చూసి చెప్పండి ఇదే నా రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12 :

నిన్న సభలో స్పీకర్‌కు వ్యతిరేకంగా తాము ఎటువంటి అసభ్యమైన, పార్లమెంటరీ వ్యతిరేకమైన, పదజాలాన్ని వాడలేదని అంటూ కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి బుధవారంనాడు ఒక ప్రకటన చేయడానికి ప్రయత్నించినప్పుడు శాసన సభలో గంభా చెలరేగడంతో డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు సభను పదినిముషాలు వాయిదా వేశారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం డిప్యూటీ స్పీకర్ అనుమతితో శ్రీ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నిన్న సభలో జరిగిన విషయం గురించి కొన్ని పత్రికలు సరిగా వ్రాయలేదని, తాము అనని మాటలు అని ఆయన చెప్పడోషంగా అధికార పక్షం సభ్యులు అభ్యంతరం తెలుపుతూ అడ్డుతగిలారు.

తమకు అనుమతి ఇచ్చినందువల్ల సభలో ప్రశాంతత ఏర్పడేట్లు చూడాలని శ్రీరాజశేఖర్‌రెడ్డి డిప్యూటీ స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

నిన్నటి విషయం గురించి మళ్ళీ మాట్లాడడానికి శ్రీ రాజశేఖర్‌రెడ్డికి అనుమతించకూడదని అధికారపార్టీ సభ్యులు అభ్యంతరం చెప్పారు. అయితే సంఘటన గురించి తాము ఒక ప్రకటన చేస్తామని, అందుకు అనుమతించాలని శ్రీరాజశేఖరరెడ్డికోరగా, అనుమతించాలని స్పీకర్ చెప్పారని శ్రీ సూర్యనారాయణరాజు తెలిపారు.

తాము అనని మాటలు అన్నామని చెప్పే ప్రయత్నం సభలో జరిగిందని, ఈ విషయంలో స్పీకర్‌కు తాము ఒక లేఖ రాశామని, దానిని సభలో చదువుతామని శ్రీ రాజశేఖర్‌రెడ్డి చెప్పారు. ఆ తర్వాత శ్రీ రాజశేఖర్‌రెడ్డి లేఖ చదవడం ఆరంభించగా అధికార పక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శ్రీ టి. సీతారాం, శ్రీ కె. విద్యాధరరావు తీవ్రఅభ్యంతరం తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నం చేశారు.

నిన్న ఆ మాటలను రికార్డు నుంచి తొలగించిన తర్వాత మళ్లీ ఎందుకు మాట్లాడనిస్తున్నారని అధికార పార్టీ సభ్యుడు శ్రీదేవినేని రాజశేఖర్‌అన్నాడు. ఈ తరుణంలో సభను పదినిముషాలు వాయిదా వేస్తున్నామని ప్రకటించారు.

అన్నట్లు తేలితే సభ్యత్వానికి రాజీనామా

తిరిగి సమావేశమైన తర్వాత కూడా అధికారపక్షం వారు అభ్యంతరాలను తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నం చేశారు. అయితే వారి అభ్యంతరాలు సదుపప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుగుణంగా లేదని వాదించామని ఆయన తెలిపారు.

దురదృష్టవశాత్తు కొన్ని పత్రికల్లో రానిన దానినిబట్టి సభలో తాము అసభ్యమైన పదమువాడామనే అభిప్రాయం కలిగిందని, శాసనసభ వ్యవహారాల మంత్రి వాస్తవాలను పరిశీలించి అసభ్యమైన మాట చెప్పారని దానిని తానెప్పుడు అనలేదని ఆయన అందులో తెలిపారు.

అందుకు సంబంధించి, చేయవలసిన విచారణ, రికార్డులనుపరిశీలించాలని, అవసరమనుకుంటే స్పీకర్ తమకు ఇష్టం వచ్చిన ఒక నిపుణుడినికూడా నియమించి విచారణ జరపాలని ఆయన కోరారు. శాసనసభ వ్యవహారాల మంత్రి చెప్పినట్లుగా అసభ్యమైన పదమను నన్న తాము వాడినట్లు స్పీకర్ నిర్ధారణకివస్తే లేఖను తమ శాసన సభ్యత్వానికి రాజీనామాగా పరిగణించాలని లేకపోతే నిజమేమిటో స్పష్టం చేసేందుకుగాను తాము అసభ్యమైన పదమను వాడలేదని శాసనసభ సమావేశాలు ముగిసే లోపల సభలో ప్రకటించాలని ఆయన స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

అధికారపార్టీసభ్యుడు శ్రీబుచ్చయ్య చౌదరి పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెస్తూ నిన్న స్పీకర్ సభ్యుడిని సస్పెండ్ చేయడానికి తీర్మానం పెట్టమని అంటే మంత్రి పెట్టారని ఆ సమయంలో ఏపదాలు ప్రయోగించారోకాని స్పీకరు సంయమనంతో వ్యవహరించి విషయాన్ని ముగించారని అన్నాడు. అందువల్ల మళ్ళీ ఈ విషయం అనుమతించాడు అంటూ శ్రీ రాజశేఖర్‌రెడ్డి ప్రకటన రికార్డు కావడానికివీలులేదనిఆయన కోరాడు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12 :

రాష్ట్రంలో గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమానికి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో తగినంత ప్రాధాన్యం ఇవ్వకపోయినప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి రంగానికి హెచ్చు నిధులు కేటాయించకపోయినప్పటికీ విద్యుచ్ఛక్తి రంగం ద్వారా మరో 200కోట్ల రూపాయల అదనపు వనరులను సమీకరించడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా ఇటీవల విద్యుచ్ఛక్తి చార్జీలను గతంలో చార్జీలలో సంబంధం లేకుండా విపరీతంగా పెంచివేసింది.

గత నాలుగునెలల కాలంలో విద్యుత్ ఉత్పాదన గణనీయంగా పడిపోవడం ద్వారా రాష్ట్రం విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంది. తత్ఫలితంగా పరిశ్రమల ఉత్పత్తి సగానికి పగం పడిపోయింది.

రాష్ట్ర విద్యుత్‌మండలి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా విద్యుత్ చార్జీలను పెంచివేసింది.

విద్యుత్ వినియోగదార్లకు ఏ మేరకు పెంచుతున్నది స్లాబ్‌వర్తన ఏ విధంగా నిర్ణయించినది అనే వాటిపై నిర్దిష్టమైన ప్రకటన చేయకుండానే వినియోగదారుడిపై మరింతఆర్థికభారంపడేలేకలో ఈ నెల నుంచి అమలులోకి వచ్చే విధంగా విద్యుత్ చార్జీలను విద్యుత్ మండలి పెంచింది.

గతంలో మూడు ఫేజుల సర్వీసు కనెక్షన్ తీసుకుంటే నెలకు కనీస్తపు చార్జీ ఏడు రూపాయలుగా ఉండేది. అయితే దీనిని ఇప్పుడు 52 రూపాయలుగా నిర్ణయించాడు. విద్యుత్ వినియోగించకున్నా లేకపోయినా నెలకు 52 రూపాయలు చెల్లించవలసిందే.

ఇకపోతే పెంచిన రేట్లు ప్రకారం యూనిట్ ఒక్కింటికి 50 పైసలు చొప్పున మొదటి పంచ యూనిట్లకు ఈ రేటు ఉంటుంది. పంచ యూనిట్లు దాటితే ప్రతి యూనిట్‌కు 60 పైసలు చొప్పున చార్జీలు వసూలు చేస్తారు.

వినియోగదారుడు స్లాబ్ కార్డులు ప్రస్తుతం నిర్దేశించిన రేట్లకంటే 5 రూపాయలు అదనంగా నిర్ణయించాడు. 30 రూపాయల కార్డు ఉంటే 35 రూపాయలు చెల్లించాలి.

కాగా కొత్త విద్యుత్ కనెక్షన్‌లు తీసుకున్న వారికి స్లాబ్ కార్డులో నెలసరి విద్యుత్ చార్జీలు అతకాన్నంటే విధంగా నిర్ణయించాడు. కొత్తగా గృహోపయోగానికి మూడు ఫేజుల విద్యుత్ కనెక్షన్‌కు నెలకు 155 రూపాయల చొప్పున స్లాబ్ కార్డులు జారీ చేశారు. విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన నాలుగైదు నెలల అనంతరం ఈ కార్డులను ఒకేసారి జారీ చేస్తూ ఈ నాలుగైదు నెలల కాలానికి ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలని వరకు విడిస్తున్నాడు. నెలకు గృహోపయోగానికి మూడు ఫేజుల కనెక్షన్‌కు ఎందుకు ఇంత మొత్తం వసూలు చేస్తున్నాడు అన్న ప్రశ్నకు విద్యుత్ అధికారుల నుంచి సమాధానం రావటంలేదు. మీరు ముందు ఈమొత్తం చెల్లించండి పద్ధతాట్లు ఏమైనా వుంటే తరువాత పరిశీలిస్తాంఅని అధికారులనుంచి సమాధానం వస్తున్నది.

200కోట్ల కరెంట్‌షాక్!

వాణిజ్య వినియోగానికి యూనిట్‌కు 95 పైసల నుంచి 110 పైసలకు పెంచాడు. ఈ కేటగిరి క్రింద మూడు ఫేజుల కార్డుకు కనీస చార్జీ 70 రూపాయలు, సింగిల్ ఫేజుకు 25 రూపాయల చొప్పున స్లాబ్ నిర్ణయించాడు.

గతంలో ఒక సంవత్సరానికి ఇచ్చే స్లాబ్‌కార్డును ఇప్పుడు ఐదు సంవత్సరాలకు స్లాబ్ కార్డుగామార్చి కొత్తకార్డులను జారీచేస్తున్నాడు.

గతంలో ఇచ్చిన సంవత్సరం కార్డుపై వసూలు చేసిన స్లాబ్ రేట్లను సర్దుబాటు తరంగం ఎంతో కాలం వస్తేనే, ఈ సర్దుబాట్లు మూడేళ్ళు పట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి.

ఇక పోతే అద్దె ఇళ్ళలో ఉన్నవారు ఆ ఇల్లును మధ్యలోనే ఖాళీచేసి వెళ్ళిపోతే స్లాబ్ రేట్లు సర్దుబాటు విషయం మరచిపోవలసిందే. దీనిలో లాభనష్టాలు ఇంటి యజమానేభరించవలసిఉంటుంది.

ఐదు సంవత్సరాలకు ఇస్తున్న స్లాబ్ కార్డును వాస్తవ వినియోగ యూనిట్లకు ఎప్పుడు సర్దుబాటు చేస్తారనేది భగవంతుడికే తెలియాలి, ఈవిషయాన్ని అడిగితే అధికారులు మౌనం వహిస్తున్నారు.

ఇకపోతేగృహోపయోగానికి విద్యుత్ కనెక్షన్ కావాలంటే ముందుగా విద్యుచ్ఛక్తి సంస్థకు హెచ్చుమొత్తం చెల్లించవలసిందే. మూడు ఫేజుల కనెక్షనుకు వినియోగపు డిపాజిట్లుగా 100రూపాయలు, సర్వీసు కనెక్షన్లచార్జీలుగా 690 రూపాయలు చెల్లించాలి. అయితే స్థానిక పంచాయతీ ఎన్నికల సమయంలో ఈ మొత్తాన్ని100రూపాయలకు తగ్గించాడు వీళ్ళే ఇప్పుడు ఈమొత్తాన్ని వసూలు చేయడానికి నిర్ణయించినట్లుగా తెలిసింది.

తప్పుడుపనులు ఎందుకు? వర్తకులకు ఎన్.టి.ఆర్. ప్రశ్న

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను వాణిజ్య వర్గాలు భంగం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు హెచ్చరించాడు.

నగరంలో బుధవారంనాడు ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన దక్షిణ ప్రాంతీయ వాణిజ్య సమావేశాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ పై విధంగా హెచ్చరించాడు.

వాణిజ్య వర్గాలవాడు దొంగ రవాణా చేస్తున్న దాదాపు 60కోట్ల రూపాయల విలువగల సరకులను ఇటీవల కాలంలో పౌర సరఫరాల నిఘా విభాగం స్వాధీనం చేసుకున్నదని, వాటిలో ప్రజా సంక్షేమానికి నిర్దేశించిన 18 లారీల వంటనూనెకూడా ఉన్నదని ఎందుకు ఈ తప్పుడు పనులను చేయవలసివచ్చిందని ముఖ్యమంత్రి ఉద్వేగంగా అన్నాడు.

సొంతలాభం, స్వార్థం ఉన్నప్పటికి సామాజిక పరమార్థం కూడా ఉండాలని ఆయన అన్నాడు.

వాణిజ్యపన్నుల స్థానే అదనపు ఎక్సైజ్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని వాణిజ్య వర్గాల వారు చేసినసూచనను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికవనరులు వాణిజ్య పన్నులు, అబ్కారీ పన్నులు అని, ఈ ప్రధాన వనరులలోనే అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని, దీనిలో సమాజంలో కడు దీనులకు నిర్దేశించిన కిలోరెండు రూపాయల బియ్యం ప్రధానమని, ఈ పథకంవల్ల 3కోట్ల 50లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారని ముఖ్యమంత్రి అన్నాడు.

పేద వారిపై భారం పడకుండా ఉండేలాగున ప్రవేశ పన్నును ప్రవేశపెట్టామని, వాణిజ్య వర్గాలతో సమావేశం జరిపిన తరువాతనే వారి కోరిక మేరకు 4 శాతం నుంచి 2 శాతానికి తగ్గించామని, స్లాబ్ పద్ధతిని నిర్ణయించామని దీని వల్ల కేవలం నూటికి రెండు రూపాయలు మాత్రమే వాణిజ్య వర్గాలవాడు చెల్లించవలసి ఉంటుందని ఆయన అన్నాడు.

దేశ సౌభాగ్యానికి పునాదిపేయాలన్నా, రాష్ట్ర అభివృద్ధియాన్ని సాధించాలన్నా పేదవారికి ప్రయోజనంచేకూర్చేవంటి పథకాలుచేపట్టాలన్నపన్నులుతప్పనిసరని ముఖ్యమంత్రి అంటూ, దగా చేసినా, దోపిడీ చేసినా మనవారినే చేస్తున్నాం. ఉత్పత్తి దారుడికి వినియోగదారుడికి మధ్య వాణిజ్య వర్గాలవాడు మధ్యవర్తిత్వాన్ని జరుపుతున్నారని, ప్రజా సంక్షేమాన్ని కూడా ఈ వర్గాలు దృష్టిలో పెట్టుకోవాలని ఆయన కోరాడు.

వాణిజ్య వర్గాలవాడు సక్రమంగా వ్యవహరిస్తే నిఘా విభాగం అవసరం లేదని ఆయన అన్నాడు. వాణిజ్య అధికారుల నుంచి వేధింపు జరగదని ముఖ్యమంత్రి హామీ నిచ్చాడు.

కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, కర్ణాటక, పశ్చిమబెంగాల్ నుంచి వాణిజ్య ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

"న్యాయ కార్యదర్శి నియామకానికి నిబంధనలు మార్చారు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12 :

రాష్ట్ర న్యాయశాఖకు కార్యదర్శి నియామకంపై వచ్చిన వివాదంపై సభలో న్యాయశాఖమంత్రి శ్రీహెచ్.బి. నరిసేగౌడతో ప్రకటన చేయించాలని టి.జి.వి నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు బుధవారంనాడు శాసనసభలో కోరాడు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఈ విషయంలో తాము వర్తకు నోటీసు ఇచ్చామని ఆయన డిప్యూటీ స్పీకరు దృష్టికి తీసుకొని వచ్చాడు. క్రిమినల్ అభియోగాలు ఉండి హైకోర్టు సస్పెండ్ చేసిన వ్యక్తిని ప్రభుత్వం కార్యదర్శిగా నియమించిందని అందుకోసం నిబంధనలుకూడా మార్చిందని ఆయన చెప్పాడు. హైకోర్టును ధిక్కరించి ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదని చెప్పాడు.

మీరు నోటీసు ఇస్తే అది ఎజెండాలో వస్తుంది అని డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ. వి. సూర్యనారాయణరాజు చెప్పాడు. అయితే శాసనసభ సమావేశాల వ్యవధి ముగుస్తున్నందు వల్ల మంత్రితో ప్రకటన చేయించాలని శ్రీ విద్యాసాగర్‌రావు విజ్ఞప్తిచేశాడు.

న్యాయశాఖ మంత్రి శ్రీ నరిసేగౌడ నోటీసు తమకు అందలేదని చెప్పాడు. హైకోర్టుతో ఘర్షణపడే వ్యవహారమైనందువల్ల రేపయినా చేయించాలని శ్రీ రావు కోరగా మంత్రి అంగీకరించాడు.

నిజామాబాద్ బంద్

హైదరాబాద్, ఆగస్టు12:

నిజామాబాద్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి కార్యాచరణ సంఘం పిలుపు మేరకు నిజామాబాద్ పట్టణంలో మంగళవారం నాడు బంద్ నిర్వహించారు.

పట్టణంలోని కోడా కాలనీ వద్ద కాకుండా లలితమహాల్ వద్ద కల రైల్వే గేటుదగ్గర ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని యీ సంఘం డిమాండ్ చేస్తోంది. బంద్ సందర్భంగా దుకాణాలు, హోటళ్ళు, థియేటర్లు మూసి వేశారు. దుకాణాలను బలవంతంగా మూయించటానికి యత్నించిన 45 మందిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

ఉన్నది నాల్గోవంతు ; పూర్తిపెత్తనం కావాలంట

బొంబాయి, ఆగస్టు 12 :

బోఫోర్స్ దర్యాప్తుపై ప్రతిపక్షాల వైఖరి మొత్తం దర్యాప్తును తమకే అప్పగించమన్నట్లు వుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీఅన్నారు. పార్లమెంటులో తమ సభ్యులం నాల్గవవంతు అయితే మిగతా మూడు వంతులమంది కంటే తామే నిజమైన ప్రజా ప్రతినిధులమని వారి ఉద్దేశ్యం. ఈ వ్యవహారంపై మొదటినుంచి ప్రతిపక్షాల వైఖరి ఇలాగే వుంది. అని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

అవినీతిపై సాహసంతో, దీక్షతో పోరాడవలసిందే. అయితే ఉచితానుచితం ఎరిగి, దూరదృష్టితో వ్యవహరించాలి. యావత్తు రాజకీయ వ్యవస్థను భ్రష్టత్వం చేయడంద్వారా అవినీతిని నిర్మూలిస్తారా? ఈ రకమైన దగా వల్ల ఎవరికి లాభం? పేద ప్రజలకు ఏమీ వరగదే అని శ్రీరాజీవ్‌గాంధీ వారపత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియాను 40వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించాడు.

బోఫోర్స్ ఒప్పందంపై పార్లమెంటరీ దర్యాప్తు సంఘం ఏర్పాటు విషయంలో అసంఘంలో ప్రాతినిధ్యం గురించి, పరిశీలనాంశాల గురించి ప్రతిపక్షాలు లేవదీసిన ప్రతి అంశాన్నికి ప్రభుత్వం అంగీకరించిందని, అయితే ప్రతిపక్షాలు అసలు దర్యాప్తు పట్ల అనాసక్తిలేనట్లు కన్పిస్తున్నదని శ్రీ రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించాడు.

1980 సం॥ నుంచి జరిగిన అన్ని రక్షణ ఒప్పందాలపై దర్యాప్తు జరగాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేకత ఏమిటో నాకు తెలియదు, 1970లేదా 1960నుంచి దర్యాప్తు జరగాలని వాడు ఎందుకు కోరలేదో! ఇలాంటి డిమాండ్ వల్ల అసలు విషయం పక్కదారి పట్టి, బోఫోర్స్ దర్యాప్తు నీరు కారిపోతుందని కూడ ఆయన అన్నాడు.

"నాకు సంబంధించినంతవరకు దాచవలసిందీ, భయపడవలసిందీ ఏమీ లేదు. వ్యక్తిగతంగాగాని, సంఘపరంగాగాని సిగ్గుపడవలసిన పని నేను ఏమీ చేయలేదు." అని ప్రధాని స్పష్టం చేశారు.

బోఫోర్స్ ఒప్పందంలో కమీషన్లు పుచ్చుకున్నవారి పేర్లు కనుగొని, వారు ఎంతటి వారైన శిక్షించాలనే తన ప్రభుత్వం మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నదనిఅటువంటి నేరస్తులెవరో కనుగొనడం కంటే ఈ వ్యవహారంద్వారా రాజకీయ ప్రయోజనం సాధించడమే ప్రతిపక్షాల ఉద్దేశ్యంగా కన్పిస్తున్నదని శ్రీరాజీవ్ గాంధీ అన్నారు.

నిమ్మకూరు, నాచారం భూములపై విచారణ జరగాలి

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 12:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుకు చెందిననిమ్మకూరు, గండిపేట నాచారం భూములు అదిస్ట్రోని నివాస గృహం అర్బన్ లాండ్ సీలింగ్ చట్టానికి అనుగుణంగావున్నాయోలేవోననే విషయంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత దర్యాప్తు జరిపించాలని ఏ. సి. సి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు డిమాండ్ చేశాడు.

ఇదే విధంగా శ్రీ ఎన్టీఆర్ అల్లుళ్ళయిన శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ నరేంద్ర రాజన్‌పై వచ్చిన ఆరోపణం గూర్చి కూడ సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించాలని శ్రీ రావు బుధవారం నాడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో కోరాడు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల, ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ పట్ల ప్రజలు మొగ్గు చూపటం సహించలేక తెలుగు దేశం పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులపై బురద చల్లుతున్నారనీ, శ్రీ జలగం వెంగళరావు కుటుంబ సభ్యులకు చెందిన వెంకటేశ్వర కమర్షియల్ కార్పొరేషన్ విషయంలో టి.డి నాయకులు చేసిన ఆరోపణ అటువంటిదేనని. పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ హనుమంతరావు పేర్కొంటూ దీనికి సంబంధించి దర్యాప్తు జరిపేందుకు సభా సంఘాన్ని వేయటంవల్ల హద్దాన్ని పర్యవసించేశారు.

ఇటీవలి కాలంలో టి.డి. పార్టీపై వస్తున్న కుంభకోణాలపట్ల ప్రజలు విస్మయాన్నీ, అసహ్యాన్ని వ్యక్తం చేస్తున్నారనీ, దాంతో అందోళన చెందిన టి.డి. నాయకులు ప్రజల దృష్టిని మళ్ళించటానికే కాంగ్రెస్ పార్టీపై బురదచల్లుతున్నారని ఆయన తెలిపాడు.

దక్షిణాఫ్రికా సమ్మెకు ఒక గని కార్మికుడు బలి

జొహనెస్‌బర్గ్, ఆగస్టు 12 :

దక్షిణాఫ్రికాలో 230,000 గని పనివారు అతిపెద్దదయిన సమ్మె చేస్తున్నారు. సమ్మె రెండో రోజున నల్లజాతికి చెందిన బొగ్గుగని పనివాడు బలి అయ్యాడు.

నకిలీ ఎరువుల పట్టివేత

కదిరి, ఆగస్టు 12 :

అనంతపురం జిల్లా తలుపుల మండలం వద్ద నకిలీ ఎరువును అమ్ముతున్న 9 మందిని అరెస్టు చేసి లారీతో సహా కోర్టుకు హాజరపరిచినట్లు కదిరి సి. ఐ. శ్రీ నరాల వెంకట రెడ్డి తెల్పారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి కథనం మేరకు కదిరి కమ్మర పాండ్రపల్లెకు చెందిన శ్రీ నరిపిరెడ్డి, సిద్దుకురిపల్లె నివాసి డా. గంగన్న కదిరి రామప్ప, ప్రొద్దుటూరు నివాసులు శ్రీయుతులుఅశ్వత్థరెడ్డి సుబ్బారెడ్డి, ఫ్రస్టిడ్, నరసింహులు, గంగరాజు. పెద్దన్నఅనువాడు కడప జిల్లా కాజీపేట దగర గనులలో ఉండి రబ్బర్ట్రమ్ తల్లిడ సుద్దను రు 700/- లకు కొని ఎ.పి.డి 6659 లారీలో లోడ్ చేసి ఇందులోనికి ఒరటన్నర కేజి బి.హెచ్.సి 20, రెండు క్యాన్లు గెమాక్సిన్‌ను కాబీపేటలో ప్రొద్దుటూరు వద్ద కొని కదిరి గ్రామంలో టార్పాలిన్ సుద్ద లారీ నుండి దింపి పై కప్పిన గెమాక్సిన్ బి.హెచ్.సి. 20లను 83 మూటలను భర్తీ చేసి వాటిపై కేథారిన్ కంపెనీ సూపర్ పాస్ఫేట్ అని వ్రాసి ఒక్కొక్క మూట రు. 90లకు ఇంత మీద కొత్తపల్లి సిద్దుకురిపల్లె కదిరి గ్రామాల్లో అమ్ముతుండగా పై తెల్పిన 9మందిని అరెస్టు చేసి లారీని అక్కడ లమ్మిన 77 మూటలను స్వాధీన పరుచుకున్నట్లు కదిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి తెల్పారు. ఈ సంఘటన ఈనెల 4న జరిగింది. 5వతేదీ కోర్టుకు హాజరుపరిచాడు.

రైతులకు హెచ్చరిక

కదిరి జిల్లాలోని రైతులకు సర్కిల్ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో రైతులు అధికారం పొందిన డీలర్ల వద్దనే ఎరువులు రసాయనిక వస్తువులు కొనాలని తక్కువ రేటుకు వస్తుందని ఆశపడి ఎవరి వద్ద అంటే వారివద్ద కాని మోస పోరాదని శ్రీ రెడ్డి రైతులకు హెచ్చరిక చేశాడు.

జూదరులు అరెస్ట్

తలుపుల మండలంలోని గుండు వారిపల్లె వద్ద శ్రీ టి. నరసింహారెడ్డిలో కాటు 11 మందిని జూదం ఆడుతుండగా కదిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి అరెస్టుచేసి వారి వద్దనుండి రు. 8,400లును స్వాధీనపరుచుకొని కోర్టులో హాజరుపరచగా, ఒక్కొక్కరికి రు. 20లు జుల్మానా విధించినట్లు కదిరి సి.ఐ. తెల్పారు.

తుపాకులు స్వాధీనం

యాదుల పాండ్లపల్లె, ఎదురుదిన్నె, మూలపల్లె గ్రామంలో నాటుతుపాకులు ఎక్కువగా ఉన్నాయని, పోలీసులకు సమాచారం అందగానే కదిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి తమ వద్దనున్న రుపాకులు స్వాధీనం చేయాలని కోరగా 3వ తేదీన 7 నాటు తుపాకులు యాదుల పాండ్లపల్లె, పమిపంలో గ్రామస్థులు పెట్టెబేళ్ళగా స్వాధీనం పరుచుకొని, కేసురిజిస్టర్‌చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కదిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నరాల వెంకటరెడ్డి తెల్పాడు.

(కం)

సక్రమంగా లేని నిత్యావసర వస్తువుల పంపిణీ

ఆలూరు, ఆగస్టు 12 :

ఆలూరు నియోజకవర్గంలోని హాళగుంద ఆలూరు అప్పరి చిప్పగిరి హాలహర్వి మండలాల్లో గతనెల నిత్యావసరపరుకుల పంపిణీ సరిగా కావడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. చౌకడిపోడీలర్లు ప్రతినెలా 15 వ తేదీలోగా డ్రాప్తుచెల్లించివడుకులు లిఫ్ట్ చేయవలసిఉంది. కాగా ఈ గడువు తేదీ దాటినప్పటికి 25వ తేదీవరకు డ్రాప్ట్ చెల్లించి సరుకులు తీసుకుని వెళ్ళారు. అయితే జులై నెలలో అధికారులు 15 తేదీలోగా డ్రాప్ట్ చేయించినవారికి సరుకులు ఇచ్చేందుకు సంసిద్ధతను వ్యక్త పరిచారు. అధికారులు తీసుకున్న నిర్ణయంవల్ల హాళగుంద అప్పరి హాలహర్వి చిప్పగిరి మండల పరిధిలోని 42 గ్రామాలలో నిత్యావసర సరుకులు పంపిణీ కాలేదు. పంపిణీ కాకుండా నిల్వ ఉండిన సరుకులు దాదాపు 8 లారీలదాకా ఉంటుందని తెలిసింది.

మండల వ్యవస్థ ఏర్పడకముందు పామోలిన్ నూనె మేజరు పంచాయతీలకు మాత్రమే పంపిణీ చేశాడు. అయితే ఇతర గ్రామాలకు కూడా పామోలిన్ నూనె సరఫరా చేయాలని పలు రాజకీయ నాయకులు డిమాండ్ చేయడంతో అధికారులు గ్రామాలకు కూడా నూనె సరఫరా చేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీలకే నూనె సరఫరా చేస్తామని కలెక్టరు ప్రకటించడంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బహిరంగ మార్కెటులో మంచి నూనె ధర పెరిగినందు వల్ల గ్రామీణులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, అధికారులు గత నెలలో తీసుకున్న నిర్ణయాలవల్ల చెక్కెర పంపిణీ కాలేదు. చక్కెర హోల్‌సేల్ దాదుడు డీలర్‌షిప్ పదవుకోవటంతో చక్కెర సరఫరాను కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ మేనేజరు శ్రీ వెంకటస్వామి కి అప్పగించాడు. డీలర్లు సరుకులు లిఫ్ట్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నందువల్ల వారిపై చర్యలు తీసుకునేందుకు వారి వద్దనుంచి అధికారులు డ్రేడ్ డిపాజిట్ వసూలు చేస్తున్నారు. వారి డ్రేడ్ డిపాజిట్‌ను ప్రభుత్వం జప్తు చేసే అవకాశం ఉంది. పరైన సమయంలో సరుకులు లిఫ్ట్ చేయకుంటే జప్తు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపాడు. సకాలంలో లిఫ్టు చేయని డీలర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండు చేశారు. చౌకడిపోడీలర్లు లేని చోట కొత్తవారికి సరుకులు లిఫ్ట్ చేయడానికి అనుమతి యివ్వాలని, గ్రామాలలో డీలర్లులేనిచోట్ల నిరుద్యోగులైన యువకులకు లైసెన్స్‌తో నిమిత్తం లేకుండా చౌక డిపోలను అప్పగించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. డీలర్ల అవకతవకలకు పాల్పడకుండా గట్టి చర్యలు చేపట్టామని ఆలూరు, హాళగుంద మండలాధికారులు తెలిపారు.

(కం)

రష్యాఫిల్మోత్సవ్ దాసరికి ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 12 :

సోవియట్ రష్యాలో జరిగే భారతీయ ఫిల్మోత్సవానికి సుప్రసిద్ధ సినీ దర్శకులు, ఉదయం దినపత్రిక చీఫ్ ఎడిటర్ శ్రీ దాసరినారాయణరావు భారతదేశం తరపున వెళ్ళే ప్రతినిధివర్గంలో వున్నాడు.

మాస్కోలో జరుగుతున్న భారతీయ ఉత్సవాలలో భాగంగా చలన చిత్ర పరిశ్రమకు చెందిన ఉన్నత ప్రముఖులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ బృందంలో దాసరి, మృణాల్‌సేన్, శ్యాంబెనగల్, అరవిందన్ శశికపూర్, వర్మిలాటాగూర్, సచిన్ అజ్మీ తదితర సుప్రసిద్ధ సినీ ప్రముఖులు వున్నారు.

వీరంతా రష్యాలో 15 రోజులు పాటు వివిధ ప్రదేశాలను సందర్శించి అక్కడ సినీ రంగానికి చెందిన ప్రముఖ వ్యక్తులను కలుసుకొంటారు.

బోల్షాయ్‌థియేటర్‌లోను, లెనిన్ స్టేడియం. తాష్కెంట్, లెనిన్ గ్రౌండ్ కీవ్ మొదలైన చోట్ల జరిగే వివిధ కార్యక్రమాలలో వారు పాల్గొంటారని దాసరి తెలిపారు.

భారతదేశ చలన చిత్ర బృందం సోమవారం బొంబాయి నుంచి మాస్కోకు బయలుదేరుతుంది.

పికెటింగ్ ముగ్గురు ఎం.ఎల్.ఎ.ల అరెస్ట్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్,

కరిని స్నానం చేస్తున్న వారిలో సరీసృపం పేరు మాక్సీ. వయసు 15 సంవత్సరాలు పలుసు. జాతి సుకరం. మానవుడి పేరు గెర్నోట్ హోర్షెర్. ఇద్దరూ హన్నోవర్‌జర్మనీలో మూనిక్ నగరంలో ఉంటున్నారు.

నేపాల్ యువతికి పోలీసులుచూపిన వెలుగు బాట

తిరుపతి, ఆగస్టు 12 : ఇక్కడ పోలీసవారు సహృదయంతో చొరవ తీసుకొని సహాయ పడడంతో నేపాలీ అనే 20 ఏళ్ళ నేపాలీయువతి, తన భవిష్యత్తు అంధకార బంధురమై పోగలదని, భయపడుతున్న పరిస్థితిలో కళ్యాణ మయమైన కొత్తజీవితాన్ని ప్రారంభించడానికి దోహదం అయింది.

రెండు సంవత్సరాల క్రితం, రాష్ట్రంలోని ఒక వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన సోనీ తన ప్రేమికునితో బయలు దేరింది కాని, ఆమెకు దొంబాయిరెడ్‌లైట్ ప్రాంతంలోని ఒక వ్యభిచారగృహంలో విక్రయించబడే గతిపట్టింది. ఆ మోసకారి ప్రేమికుడు మళ్ళీ యీ నెల ఆరంభంలో బొంబాయిలో ప్రత్యక్షంఅయి, పెండ్లి అడతానంటూ, ఆ మె మ ఆగస్టు 5న మద్రాసుకు తీసుకొని వచ్చాడు.

కాని ఆమెకు మళ్ళీ అవమానం, వేద మిగిలాయి. ఆ ప్రేమికుడు ఆమెను తిరుపతిరైల్వేస్టేషన్‌లో వదిలి వేశాడు. ఆమెఒప్పుకోలు. రు. 150 నగదూ మూటగ్రహ్యంతం చేసుకొని పట్టుకో పోయాడు.

గురువారం సాయంత్రం రైల్వేస్టేషన్‌దగ్గర సత్రంలో ఆమె తలదాచుకొన్నది. సత్రం వెలువల ఏదో గొడవవుంటే ఒకపోలీసు ఇన్‌స్పెక్టర్, విషయం వాకబుచేసి ఆమెను, జనంమధ్యనుండి కాపాడాడు. ఆమెను తిరుపతి (తూర్పు) పోలీసుస్టేషన్‌లో మహిళా పోలీసుకానిస్టేబుల్స్ రక్షణలో రాత్రి వుంచారు.

ఆమెకుమంచి రోజు సమీపించినట్లు సూచనలుకనబడ్డాయి. నేపాలీ పమాణంలో పెద్దలలో, పోలీసువారు సంప్రతించారు.

ఇక్కడి, టీచర్ ట్రయినింగు సంస్థలోని నేపాలీ వాలంటీర్ తేజబహదూర్ (23) మరొక నేపాలీ యువకుడుకూడా ఆమెను పెళ్ళిచేసుకొంటానికి ముందుకు వచ్చాడు.సోనీ, తేజబహదూరును పెళ్ళడటానికి ఇష్టపడింది.

వివాహ మహోత్సవం శనివారం వారు నేపాలీ పెద్దల సమక్షంలో జరిపారు.వివాహానికి స్థానంపోలీసుస్టేషన్" కళకళలాడేట్లు అలంకృతంఅయింది.

దేశం రాకతో విద్యావ్యవస్థ క్షీణదశ ప్రారంభం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12 :

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థక్షీణించటం మొదలయిందని నిరంతరంగా, నిర్లక్ష్యంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని భారతీయ జనతా యువ మోర్చా విమర్శించింది.

గత 8,9 తేదీలలో సంగారెడ్డిలో జగ్గారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యువమోర్చా పైవిధంగా విమర్శిస్తూ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతెన్నులపై తీర్మానాలు కూడ చేసింది. యువమోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి. కిషన్‌రెడ్డి మంగళవారంనాడు పత్రికా ప్రతినిధులకు తీర్మానాలను గూర్చి వివరించాడు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలల, నెట్టళ్ల, హాస్టళ్ల సంఖ్యను ప్రభుత్వం పెంచకపోవటంవల్ల విద్యార్థుల అభిరుచికి తగినట్లు సీట్లు లభించటం లేదని పేర్కొంటూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలల, నెట్టళ్ల, హాస్టళ్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేసింది.

వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల కోసం స్థాపించిన హాస్టళ్ళలో కాలేజీలు మొదలైన 15 రోజుల్లోనే సీట్లు ఇవ్వాలనీ, అందుకు తగిన నిధులను వెంటనే విడుదల చే యాలనీ యువమోర్చా డిమాండ్ చేసింది.

భారత్‌తో మత్స్య పరిశ్రమలో రష్యా ఆసక్తి

విశాఖపట్నం, ఆగస్టు 12 : ఉభయ దేశాలకు పరస్పర లాభాన్ని సమకూర్చే మత్స్యరంగఅభివృద్ధికి సోవియట్ భారత దేశానికి సహాయపడటకు సిద్ధంగా ఉందని, సోవియట్ యూనియన్ సహకార మత్స్య శాఖ మంత్రి శ్రీ ఎన్.ఇ. లైసెంకో అన్నాడు.

కాస్మీయ పరిశోధన, భారతదేశంలో మత్స్య పారిశ్రామిక రంగ అభివృద్ధికి సాంకేతిక సౌకర్యాల పరకం రూపొందించడంతో సహా ఏసహాయమైనా కలుగచేయుటకు సోవియట్ యూనియన్‌సిద్ధంగా ఉందని ఆయన అన్నాడు.

ఆదివారం ఇక్కడకు వచ్చిన శ్రీ లైసెంకో విశాఖపట్నంలోని చేపల హార్బర్‌ను, హిందూస్థాన్ షిప్‌యార్డును సందర్శించి ఉభయసంస్థలకు చెందిన చైర్మన్లతోచర్చలు జరిపాడు.

మత్స్య పారిశ్రామిక రంగంలో ఉన్నతస్థాయి ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ లైసెంకో భారత మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులతో ఆదివారం రాత్రి మాట్లాడుతూ మత్స్య పారిశ్రామికరంగంలో భారత దేశంతో రష్యాకు ఉమ్మడివ్యాపారం చేయాలనే ఆకాంక్ష ఉందన్నాడు.

ప్రమాదం తప్పిన మంత్రి రామచంద్రయ్య

కడప, ఆగస్టు 11 :

రాష్ట్రమంత్రి శ్రీ సి. రామచంద్రయ్య 9వ తేదీన చిత్తూరుకు కారులో బయలుదేరివెళ్తుండగా నగిరి సమీపంలోని మోటకట్లపల్లి రోడ్డు ప్రమాదం సంభవించింది. దైవవశాత్తు ఆయన ప్రమాదంనుంచి బయటపడిన డ్రయివరుకు గాయాలు తగిలాయి. గాయాలు తగిలిన డ్రయివరును రాయచోటి ఆస్పత్రిలో చేర్చారు. సాంబెపల్లి పోలీసులు లారీ డ్రయివరును అరెస్టు చేశారు.

మంత్రి శ్రీ రామచంద్రయ్య చిత్తూరుకి వెళ్ళారు.

వివాహిత స్త్రీ హంతకునికి జీవిత శిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : ఒక వివాహిత స్త్రీ తనతో సంభోగానికి నిరాకరించిన కారణంగా ఆమెను హత్య చేసిన ఒక దుష్ట యువకునికి అదనపర్ సెషన్సు జడ్జి శ్రీ వి. ఎస్. అగర్వాల్, యావజ్జీవకారాగారశిక్ష విధించాడు.

మధ్య ఢిల్లీలోని పటేల్ నగర్‌కు చెందిన ఆ యువకునికి రు.200 జరిమానాకూడా విధిస్తూ అది చెల్లించబడని పక్షంలో మరో 6నెలల తీవ్ర కారాగారశిక్ష అదనపర్ సెషన్సు జడ్జి శ్రీ అగర్వాల్ తీర్మానించాడు.

ఫేటారామ్ (28) అనే యీ నిందితుడు 1983 అక్టోబరు 18న శ్రీమతి తీజోస్సు కత్తితో పొడిచి చంపివేశాడు, ఆమె అక్కపైనకూడా ఇటువంటి దురాలోచనతో ప్రయత్నాలు చేశాడు.

ఈ కేసు మరణ శిక్ష విధించే అత్యంత తీవ్ర స్థాయిలోనిది కాదని, 25 పుటలతో కూడిన ఆ తీర్పులో శ్రీ అగర్వాల్ పేర్కొన్నాడు.

అంధులకు ఆశారేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : పశ్చిమ జర్మనీ హోంబర్గ్‌లోని క్లాస్టహోల్ సాంకేతిక కళాశాల రూపొందించిన కాంపేర్ డిటెక్షన్ వ్యవస్థ అంధులకొక ఆశారేఖగా అభివర్ణించబడింది.

ఈ వ్యవస్థ ప్రస్తుతం హోంబర్గ్ విశ్వవిద్యాలయంలోని అంధులపై ప్రయోగింపబడుతోంది. ఒకటి రెండేళ్ళలో అది బజారుకు విడుదల కావచ్చునని పత్రికా వార్తలు సూచిస్తున్నాయి.

జేబు దీపం వలె ఉండే ఆ పరికరంలో కాంతిని గుర్తించే వస్తువు ఉంటుంది. అది పరిసరాలను గుర్తించి ఉపయోగించేవారి చేతికి విద్యుత్ స్పందనాలు పంపుతుంది. దీనివల్ల ఆ అంధులు పరిసరాలను మరింత దాగా గుర్తించగలుగుతారు అని క్లాస్టహోల్‌లోని విద్యుత్ కమ్యూనికేషనుల విజ్ఞాన సంస్థకు చెందిన ప్రొ. బర్ మ్యూహెన్‌ఫెల్డ్ అన్నాడు.

ఈ పరికరం వల్ల కష్టలేని లోటు తీరదుకాని పరిసరాలను మరింతగా గుర్తించడంలో దోహదం చేస్తుంది అని ఆయన అన్నాడు.

అసెంబ్లీలో గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

ఎం.పి. మంత్రి, ఎం.పి. అయిన శ్రీ వెంగళరావుకు సంబంధించినదని యివాళ ప్రశ్న రె.దే ఎం.పి. శ్రీ సలపీరాంకు సంబంధించినదని రె. దే. ఎం. పి. అయితే విషయం కన్పిస్తుందా అని అడిగారు రెవిన్యూ మంత్రి తాను చేసిన వ్యాఖ్యకు క్షమాపణ చెప్పాలని అయన వ్యాఖ్య సభయావస్తుకు వత్తిస్తుందని శ్రీ నరేంద్ర అన్నాడు.

నిన్నటి ప్రశ్నకు, దీనికి పోలిక ఏమిటని రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

సీనియర్ మంత్రి అసందర్భంగా అసభ్యపు మాటలు మాట్లాడారని మంత్రి విచారంవెలిబుచ్చాలని ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎం. దాగారెడ్డి అన్నాడు. తదనంతరం రె.దే. కాంగ్రెస్ సభ్యులు పరస్పరం కేకలు వేసుకున్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి తాను పార్లమెంటరీపదాన్నే ఉపయోగించానీ అంటూ, శ్రీ సమరసింహారెడ్డిపై తిరిగి పరుష వ్యాఖ్య చేశాడు.

రెవిన్యూ మంత్రి ఉద్రేకం వల్ల సదాలాపం వృథా అవుతోందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ దాగారెడ్డి అన్నాడు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ నరసింహారెడ్డి రెవిన్యూ మంత్రి మళ్ళీ చేసిన వ్యాఖ్యపునఃసమాధానంగా అత్యంతపరుష భాషలో వ్యాఖ్య చేశాడు.

తెలుగుదేశం, కాంగ్రెస్ సభ్యులు కొంతసేపు పరస్పరం కేకలు వేసుకున్నారు. సభలో ప్రశాంత పరిస్థితి నెలకొల్పడానికి ఉప సభాపతి శ్రీ సూర్యనారాయణరాజు తన స్థానం నుండి లేచి విజ్ఞప్తి చేయవలసివచ్చింది.

అనంతరం ఉప సభాపతి ప్రధాన ప్రశ్నకు సంబంధించి ఉప ప్రశ్న వేయవలసిందిగా సి.పి.ఐ. సభ్యుడు శ్రీ మహ్మద్‌రజబ్‌అలీని పిలిచాడు.

శ్రీరజబ్‌అలీ సభా సంప్రదాయం నియమించవలసిన అవసరాన్ని తిరిగి వివరించి, సభలో సంస్కారం తప్పి మాట్లాడడంవల్ల సభాగౌరవమే దెబ్బతింటుందని ఆందోళన వెలిబుచ్చాడు.

సభలో ఏమి జరుగుతోందోనని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని శ్రీ రజబ్ అలీ అన్నాడు.

రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సభా సంప్రదాన్ని నియమించడానికి అంగీకరించాడు. సంస్కారం గురించి తమకు చాలబోధ అవసరంలేదని అయన అన్నాడు. దుర్భాషలాడితే తాము ఉద్రేపన్నామని అయన అన్నాడు. నిన్నటి ప్రశ్న పట్టణ ఆస్తి మినహాయింపునకు సంబంధించినదని, యివాళ్టి ప్రశ్నతాగోల్‌కు సంబంధించినదని అన్నాడు. ఈ వ్యవహారాన్ని సభా సంఘం బహిరంగంగా విచారణ చేస్తుందని శ్రీ తులసీరాం కాంగ్రెస్ ఎం.పి.గా వున్నప్పుడే ఇది జరిగిందని రెవిన్యూమంత్రి అన్నాడు. ఎన్.టి.ఆర్ ప్రభుత్వం పిరికిపంద ప్రభుత్వం కాదని అయన అన్నాడు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (సి.పి.ఎం.) మాట్లాడుతూ శాసనసభ నడుస్తున్న తీరు గురించి పత్రికల్లో వచ్చిన కార్టూన్ల వల్ల తం వంచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని అన్నాడు. సభలో అనవసర మాటలు మాట్లాడటం తగదని శ్రీరాఘవరెడ్డి విజ్ఞప్తి చేశాడు. దానికో సభ మరో అంశం తీసుకున్నది.

అంతకు ముందు శ్రీ రాజేశ్వరరావు ప్రభృతులు స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి శ్రీశ్రీనివాసులురెడ్డి సమాధానం యిస్తూ, రంగారెడ్డి జిల్లా సంపాదాబాద్ మండలం పత్తెన్‌పల్లి గ్రామపరిధిలోని ఖాళీ యా భూములు సయిదోషాబుద్దీన్ హుస్సేన్ పట్టా భూములనీ 232.02 ఎకరాలలో 42 ఎకరాలను రక్షిత కౌలుదార్లకు పంచారనీ, మిగిలిన భూమిని శ్రీ తులసీరామ్ ప్రభృతులకు పట్టాదారు అయ్యాడనీ చెప్పారు.

ఈభూమి తమకు కేటాయించాలని భూమిలేని హరిజనులు కొన్ని సంవత్సరాలుగా కోరుతున్నారనీ, ఈ భూమిపై వివిధ కోర్టులలో సివిల్‌దావాలు, అప్పీళ్లు రిట్ దరఖాస్తులు ఉన్నాయని మంత్రి అన్నారు.

బుధవారం దక్షిణప్రాంతీయ వాణిజ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీఎన్టీరారావు ఎఫ్.ఐ.సి.సి.ఐ అధ్యక్షుడు శ్రీహజారీప్, రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు కూడా ఈచిత్రంలో ఉన్నారు.

కాల్పుల విరమణకు ఇరాన్ తిరస్కృతి

న్యూయార్క్, ఆగస్టు 12 :

ఇరాక్-ఇరాన్ యుద్ధంలో కాల్పుల విరమణకు అంతర్జాతీయ సమితి భద్రతా సంఘం ఇచ్చిన పిలుపును ఇరాన్ ఖాతరుచేసే సూచన కన్పించడం లేదు.

ఇరుపక్షాలు తక్షణం కాల్పులు విరమించాలని జూలై 20న భద్రతా సంఘం ఒకతీర్మానం ద్వారా డిమాండ్ చేసింది. దానికి ఇరాన్ మంగళవారం రాత్రి సవివరమైనసమాధానం ఇచ్చింది. గల్ఫ్ యుద్ధం అంతమొందించడంలో సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జావీర్ పెరెజ్ డిక్యెల్లర్ ప్రయత్నాలతో సహకరిస్తామని ఇరాన్ తన సమాధానంలో హామీ ఇచ్చింది. అయితే కాల్పుల విరమణకు ఇచ్చిన పిలుపును అంగీకరించేది లేనిదీ వెల్లడించలేదు.

ఎడేళ్ళుగా నడుస్తున్న గల్ఫ్ యుద్ధములో కాల్పుల విరమణ ఎలా అమలు చేయాలనే అంశం పరిశీలనకు భద్రతా సంఘం తిరిగి సమావేశమైన కొద్ది గంటల్లోనే ఇరాన్ విదేశాంగ మంత్రి శ్రీ అలీ అక్బర్ వేలాయతి నుంచి ఈ సమాధానం అందింది. అప్పటికే సమావేశం ముగిసింది.

తర్వాత సమితి ప్రధాన కార్యదర్శి ఈ సమాధానం గురించి ప్రస్తావిస్తూ, ఇరాన్ కల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించలేదని అన్నాడు. అయితే బరాబందీగా తీర్మానాన్ని తిరస్కరిస్తే తనపై ఆయుధ సరఫరా అంక్షలు అమెరికా పట్టుబట్టే అవకాశం వున్నందున ఇరాన్ ఇలా సమాధానమిచ్చిందని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఇరాన్ ఒప్పుకుంటే కాల్పుల విరమణకు నిర్దేశమేనని ఇరాక్ ఇంతకు ముందే ప్రకటించింది. ఒప్పుకొని దేశంపై ఆయుధ సరఫరా ఆంక్ష విధించాలని అమెరికా చేసిన ప్రతిపాదన ఇరాన్‌ను మనసులో పెట్టుకుని చేసిందేనని భావించవచ్చు. భద్రత సంఘంలోని మిగిలిన నాలుగు శాశ్వత సభ్య దేశాల అంగీకారం కోసం అమెరికా ఇప్పుడు ప్రయత్నిస్తున్నది.

హరిజనుల నిరాహార దీక్ష

కడప ఆగస్టు 12 :

రాష్ట్ర షెడ్యూల్డ్ కేస్ట్స్ యునైటెడ్ ఫ్రంట్ పిలుపు మేరకు కడప జిల్లా విభాగానికి చెందిన 400 మంది హరిజనులు జిల్లా కాపు అధ్యక్షుడు శ్రీ బి. రెడ్డన్న అధ్యక్షతలో కలెక్టరు కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేశారు. ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. తిరుమలయ్య, కార్యదర్శి శ్రీ చంద్ర, హరిజన నాయకులు పి. సుబ్బరాయుడు, ఆర్. గోపాల్, పి. గంగన్న, ఆర్. కొండయ్య, కె. బాలయ్య, ఎస్. నరసింహుడు, కొండమ్మ మహిళలతో సహా 400 మంది పాల్గొన్న నిరాహార దీక్ష జరిగాన్ని శ్రీ ఎం. సంజన్న ప్రారంభించాడు. నీటకొండలో హరిజనులపై దౌర్జన్యం చేసిన వారిపై పక్షపాతం చూపకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని గవర్నరుకు పంపాలని కోరుతూ, కలెక్టరుకు సమర్పించాడు. (కం)

లీన్ బెర్గర్ హెచ్చరిక

గల్ఫ్‌లోని అమెరికా సైనిక దళాలు తమకుగాని, తాము రక్షణ కల్పిస్తున్న టాంకర్లకుగాని ప్రమాదం కల్గించే ఏ లక్ష్యంపై నయినా దాడి చేయగలనని అమెరికా రక్షణ మంత్రి శ్రీ లీన్ బెర్గర్ వాషింగ్టన్‌లో జారీ చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించాడు.

నేడే చూడండి



వెంకటేశ నారాయణగూడ
అంజలి సికింద్రాబాద్
అమరావతి లకిడికాపూల్
2-15 6-00 9-00
కోణార్క్ శోభన
దిల్‌సుక్‌నగర్ దాలనగర్
ఆరాధన జాన్సన్
3-00 6-45 9-45
కాకతీయ35mm వరంగల్
భవానీ భజీపేట సర్దక్కి
(ఉ. ఆటలు) ఖమ్మం
అన్నపూర్ణ సాయిబాబా
ఖమ్మం(ఉ.ఆటలు) కర్నూలు

విజయవంతమైన 13 వ సంయుక్తవారం

రేపు, 3 ఆటలు

గమనిక : ఈ చిత్రంలోని పాటను ఈరోజు రాత్రి హైదరాబాదు దూరదర్శన్ వారి చిత్రహారి కార్యక్రమంలో చూసి ఆనందించండి



శాంతి ఏ/సి హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
2-15 6-00 9-00
సంధ్య 70mm ఏ/సి హైదరాబాద్ రోజు ఉ.11 గం॥
రామయ్య చిత్రమందిర్ వరంగల్ సునీల్ వరంగల్ (ఉదయం ఆటలు)
నటరాజ్ నిజామాబాద్ శ్రీనివాస ఏ/సి (ఖమ్మం)
బాలకృష్ణ ఏ/సి కరీంనగర్ నటరాజ్ నల్గొండ శ్రీరామ కొత్తగూడెం
అడ్వాన్స్ బుకింగ్ : శాంతిథియేటర్‌లో ఉ. 11గం నుండి మ. 1గం. వరకు & సా.4గం.నుండి5గం.వరకు. గలదు. — సురేష్ మూవీస్

అపూర్వం! అపురూపం!!

అభిమానులకుఆనందానందం!!

★ భారతదేశపు అగ్రనటి బ్యూటీ క్వీన్ శ్రీదేవి పుట్టినరోజు నిర్ణయం?

నవ చలన చిత్రవారపత్రిక
సినిమా రంజని
19-8-87 సంచిక!! విశేష సంచిక!!
(మార్కెట్‌లోకివచ్చేసింది!!)

★ ఊర్వశి సుహాసిని జన్మదినాన ప్రకటిస్తున్న అనూహ్యమయిన వార్త?

–యింకా ఏ సినిమా పత్రికకూ దొరకని వారాంతం వార్తలు! శృతిలయలు శతదినోత్సవ విశేషాలు!!

★ యాక్షన్ కింగ్ అర్జున్ జన్మదిన కానుకగా చేయబోతున్న మంచిపని?

తెలుగు చలన చిత్రసీమలో కడచిన వారంలో జరిగిన షూటింగ్‌లముచ్చట్లు!! ఎన్నో వున్నాయ్! (మామూలు శీర్షికలన్నీ మామూలే)

–యివన్నీ మీ అభిమాన నవ చలన చిత్ర వార పత్రిక "సినిమారంజని" ద్వారానే అమలుచేయడానికి ముగ్గురు అగ్రతారల కృత నిశ్చయం!!
వారి నిర్ణయాలు, మనోభావాలు చదవండి! అరుదయిన విశిష్ట వర్ణ చిత్రాలను తిలకించండి!!
యివన్నీకూడా "సినిమారంజని"కే ప్రత్యేకం!!

కనులకు విందు! మనసుకు పసందు!!
సినిమారంజనివుంటే మీ ముందు!!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రికసంస్థనుంచి మరో ఆణిముత్యం!!

నేడు టి.వి.లో

ఉ. 6-30 వందేమాతరం
స్వాతంత్ర్యదినోత్సవ 40వ వార్షికోత్సవాల సందర్భంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశం ప్రత్యక్ష ప్రసారం
7-35 హిందీలో వార్తలు
7-45 ఉల్టాపుల్టా, సంగీతం, నాట్యం
8-05 ఇంగ్లీషు వార్తలు
9-00 డెలిస్కూల్
మ. 12.45,4-00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
సా. 6-30 భాగ్యదర్శిని
6-55 మహిళల కార్యక్రమం
7-10 దేశభక్తి గేయాలు
7-20 కుటుంబ సంక్షేమం
7-30 వార్తలు
7-40 తప్పు-ఒప్పు-సీరియల్
8-10 చిత్రహారి

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9-00 అమ్రిత–సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 ట్వెస్ట్-టైస్ క్విజ్
10-20 క్రీడారంగం
11.15 పార్లమెంటు వార్తలు
11-25 ముఖ్య వార్తలు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867